



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త






epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ : fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 242 పేజీలు : 10+4 వెల : 8.00






శనివారం అహ్మదాబాద్‌లో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# కెసిఆర్ హ్యాట్రిక్ తథ్యం

≫ నిర్మించనున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గట్టయ్య సెంటర్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల మంత్రి కేటీఆర్ మంజూరు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.100కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై రూ.1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ పార్క్‌ను మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్‌లు ప్రారంభించారు. రూ.10కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.2.49 కోట్లతో నిర్మించనున్న అమృత్ 2.0 అండర్ గ్రౌండ్ (యూజీడీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్ ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.71 లక్షలతో నిర్మించిన స్పోర్ట్స్ పార్క్ (టర్ఫ్ కోర్టు)ను ప్రారంభించారు. భారీ వర్షం కారణంగా కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దయింది. ఖమ్మం పర్యటన అనంతరం కేటీఆర్ భద్రాచలం వెళ్లాల్సి ఉండగా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా హెలీక్యాప్టర్ ఉపయోగించే అవకాశం లేకపోవడంతో అనివార్యంగా భద్రాద్రి పర్యటన రద్దయింది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ సమయంకన్నా ముందుగానే కేటీఆర్ ఖమ్మం నుండి సత్తుపల్లికి వెళ్లారు. కాగా కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్‌ను అడ్డుకుంటామని పలు పార్టీలు ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఎంఎల్ న్యూడెమొక్రసీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్య నాయకులను గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో పోలీసుల అత్యుత్సాహం సామాన్య ప్రజానీకానికి కూడా ఇబ్బందులను తెచ్చిపెట్టింది. వైరా నియోజకవర్గం గుబ్బగుర్తిలో పామాయిల్ ఫ్యాక్టరీకి కేటీఆర్ శంకుస్థాపన చేయగా ఉదయం నుండే ఆ ప్రాంత రైతులను వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతో సర్వత్రా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# ఇదీ 'సచ్‌వాలయం'!

≫ ఇండియా సర్వీస్ అధికారులు ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి అధికారులు ప్రశంసించారు. సంక్షేమం,అభివృద్ధి రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో నిలవడం తెలంగాణ ప్రజానీకానికి గర్వకారణం అని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత తొమ్మిదేళ్లలో సాధించిన రాష్ట్ర ప్రగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ కె.అశోక్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై వీడియో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్ అధికారులు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్యకార్యదర్శులు,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు
# కుటుంబ పార్టీలే
### -ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్30:** బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలే అంటూ ప్రధాని నరేంద్రమోడీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్‌పై తెలంగాణ ప్రజలకు కూడా నమ్మకం లేదు. అసమర్థ బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని ట్విట్టర్‌లో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం తెలంగాణలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న ప్రధానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వాగతం పలకనున్నారు. మహబూబ్‌నగర్‌లో ప్రధాని మోడీ ఆదివారంనాడు రూ.13,500 కోట్లకు పైగా రహదారులు,కనెక్టివిటీ,ఎనర్జీ,రైల్వేలతో సహా విభిన్న రంగాలకు చెందిన అభివృద్ధి పనులను ప్రారంభించి.శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌లో తన పర్యటన గురించి మోడీ ట్వీట్ చేశారు.‘ అక్టోబర్ 1వ తేదిన నేను మహబూబ్‌నగర్‌లో బిజెపి ర్యాలీలో ప్రసంగిస్తాను. అసమర్థ బిఆర్ఎస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారు. ప్రజలు కాంగ్రెస్‌పై కూడా అవిశ్వాసంతో ఉన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం లేని వంశపారంపర్య పార్టీలు’ అని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో అక్టోబర్ 1వ తేదిన నేను రూ.13,500కోట్లకు పైగారహదారులు,కనెక్టివిటీ,ఎనర్జీ,రైల్వేలతో సహా విభిన్న రంగాలకు చెందిన అభివృద్ధి పనులను ప్రారంభించి,శంకుస్థాపన చేసేందుకు ఎదురు చూస్తున్నాను. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ట్విట్టర్ తెలిపారు.

# పాలమూరుకు ప్రధాని

≫ ఏఎస్పిలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు విధుల్లో ఉండనున్నారు. ఈమేరకు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈమేరకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఇతర నేతలు సభా ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ నుంచి జాతీయ నాయకులు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో పాటు రాష్ట్ర నాయకులు శాంతకుమార్, ఎగ్గని, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారితో నాయకులు జయశ్రీ తదితర నేతలు సభాస్థలిని సందర్శించి పర్యవేక్షించారు.

# కృష్ణయాదవ్, చిత్తరంజన్ బిజెపిలో చేరిక

≫ కుటుంబం ఫాంహౌజ్‌కు పరిమితం కావడం ఖాయమన్నారు. శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో మాజీ మంత్రులు కృష్ణయాదవ్, చిత్తరంజన్‌దాస్, సిర్పూర్ జెడ్‌పిటిసి రేఖ సత్యనారాయణ, బండల రాంచంద్రారెడ్డితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలేయ ఈటల రాజేందర్, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, తల్లోజీ ఆచారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై, కెసిఆర్ కుటుంబంపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో బిజెపికి సానుకూల వాతావరణం ఉందన్నారు. అనేక సర్వేలలో బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఓటమి పాలవ్వడం ఖాయమని చెప్తున్నారన్నారు. ఫాంహౌజ్‌లో రాజకీయం చేసే వ్యక్తి కెసిఆర్ అన్నారు. దేశంలో మౌలిక వసతుల కల్పించేందుకు, అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం పనిచేసే వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడి అన్నారు.
నీతివంతమైన పాలిస్తున్న మోడి, తెలంగాణాకు వస్తుంటే, వేలకోట్లు దోపిడి చేసిన కెసిఆర్ కుటుంబం ప్రధానిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, భూమి పూజ చేసేందుకు ప్రధాని మోడి తెలంగాణ వస్తుంటే ఆ కార్యక్రమంల్లో పాల్గొనకుండా కుట్రలు చేసే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ తెలంగాణాకు అవసరం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో వేలకోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కెసిఆర్ కుటుంబం వేల కోట్ల అవినీతి రూపాయల దోపిడి చేశారని, అందుకే అడుగడుగునా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. కెసిఆర్ హఠావో, తెలంగాణ బచావో ఇది తెలంగాణ ప్రజల నినాదం, అవినీతి, అహంకారానికి, నియంతృత్వపోకడలకు, విపక్షాల నిర్బంధాలకు, అరాచక పాలనకు,న ప్రజస్వామ్య అణచివేతకు, అసమర్థ విధానాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు.
కెసిఆర్ పాలనలో అవినీతి తప్ప, అభివృద్ధి కాలేదన్నారు. కెసిఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారింది తప్ప, బంగారు తెలంగాణ కాలేదన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బిఆర్ఎస్‌కు పార్టీకి ఓటు వేసినట్లే అన్నారు. కాంగ్రెస్‌కు ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెడుతోందన్నారు. వాళ్లు 60గ్యారెంటీలు ఇచ్చినా తెలంగాణ సమాజం నమ్మదదన్నారు. దేశాన్ని 60 సంవత్సరాలు పాలించి దోపిడి చేసి గ్రామీణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది, కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణాను ఏరకంగా దోచుకోవాలనేది కాంగ్రెస్ పార్టీ ఆలోచన అన్నారు. అక్టోబరు 1న మహబూబ్‌నగర్‌కు, 3వ తేదిన ఇందూరు వస్తున్నారని, రూ.20వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను తెలంగాణ ప్రజలకు అంకితం చేయనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2వ తేదిన గాంధీ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అనే కారన్యరకమాలు చేపడుతున్నారన్నారు. అక్టోబరు 1వ తేదిన ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు దేశంలోని ప్రతి జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రతి కాలనీ, బస్తీలలోని ప్రజలంతా స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. పాలమూరు ప్రజాగర్జన, ఇందూరు ప్రజాగర్జనను విజయవంతం చేయలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

# నిండుకుండలా ఎస్సారెస్పీ

≫ నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎస్కేప్ గేట్ల ద్వారా 5500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టు నీటి మట్టం 1091 అడుగుల మేరకు నిలువ ఉంచేలా మూడు విధాలుగా నీటిని వదిలి వేస్తున్నారు. జలాశయం పూర్తి నీటినిల్వ 90.313 వుంది. మరోవైపు నిజామ్‌సాగర్ నుంచి కూడా నీటిని మంజీరా నదిలోకి వదిలిపెడుతున్నారు. నిజామ్‌సాగర్ రెండు గేట్లు ఎత్తి పదివేల క్యూసెక్కుల నీటిని వదిలివేస్తున్నారు. ఎగువ నుంచి నిజామ్‌సాగర్‌కు ఆరువేల క్యూసెక్కుల నీరు నిజామ్‌సాగర్‌ప్రాజెక్టులోకి వస్తున్నది. ప్రాజెక్టు నీటి మట్టం 1405 అడుగులు కాగ 1404.96 అడుగల్లో నీరు వుంది. ప్రాజెక్టులో 17.802 టిఎంసిల నీటిని గరిష్ఠంగా నిల్వ చేయడానికి అవకావం వుంది అయితే 17.774 టిఎంసిల నీరుఅందులో నిల్వ ఉంది. గోదావరిలో నీటి వరద పెరుగుతుంటే కడెం ప్రాజెక్టు అధికారులు అనిశ్చితికి గురవుతున్నారు.కడెం ఉపనది గోదావరి నది కలిసే చోటున కడెం ప్రాజెక్టు నిర్మించారు. కడెం ప్రాజెక్టు 15వ నెంబర్ గేటు కౌంటర్ వెయిట్ సెప్టెంబర్ 22న విరిగి పోయింది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 18 గేట్లు వుంటాయి. గతంలో 2వగేటు కౌంటర్ వేయిట్ విరిగింది. ఈ రెండు గేట్లు నిర్వహించలేని పరిస్థితి వుంది. పెద్ద ఎత్తున ప్రవాహం వస్తుండటంతో కడెం ప్రాజెక్టు పరధిలో ప్రజలు అనిశ్చితిలోవున్నారు. గోదావరి ఇన్‌ఫ్లో వస్తుండటంతో కడెం జలాశయంలో నీటి నిల్వలు తగ్గిపోవని ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని ప్రాజెక్టు అధికారులు రైతులకు భరోసా ఇస్తున్నారు. గోదావరి ,మంజీరా,హరిద్రా నదులు కలిసే కందకుర్తి త్రివేణిసంగమం వద్ద పెద్ద ఎత్తున నీటి వరద కొనసాగుతోన్నది. బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతుండటంతో తెలంగాణ జిల్లాలో జోరుగా వర్షాలు కురిసే అవకాశం వుండటంతో ఎస్సారెస్పీతో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వరకు రిజర్వాయర్ నిండుకుండాల మారింది. శ్రీపాద ఎల్లంపల్లిలో 20.18 టిఎంసిల గరిష్ఠనిల్వకు గాను 19.93 టిఎంసిల నీటి నిల్వవుంది.కడెంలో 7.6టిఎంసిలకు గాను 7.38 టిఎంసిల నీరు వుంది. లోయర్ మానేరు డ్యాంలో 24.07 టిఎంసిలు గరిష్ఠంగా నిల్వ చేసే సామర్థ్యం కాగా 22.50 టిఎంసిలు వున్నారు. మిడ్‌మానేరులో 27.75 గరిష్ఠ టిఎంసిలకు గాను 24.97 టిఎంసిలు నీరు వుంది.



శనివారం న్యూఢిల్లీలోని ప్రగతిమైదాన్ భారత్ మండపంలో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# వరద నీటిలోపడి మహిళా కానిస్టేబుల్ మృతి

≫ బయలుదేరు సమయంలో అకస్మాత్తుగా భద్రాచలంలో భారీ వర్షం సుమారు 45 నిమిషాల పాటు కురిసింది. దీంతో మంత్రి భద్రాచలం పర్యటన రద్దు చేసుకుని నేరుగా సత్తుపల్లి చేరుకున్నారు. అయితే ఈ పర్యటన కోసం బందోబస్తు కొరకు కొత్తగూడెం 1 టౌన్ పోలీసు స్టేషన్ నుండి వచ్చిన శ్రీదేవి అనే మహిళ కానిస్టేబుల్ విధులలో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి సమీపంలో ఉన్న అన్నదాన సత్రం వద్ద వరద నీటిలో నడుస్తూ వస్తుండగా డ్రైనేజీని గుర్తించకపోవడంతో అందులో పడి మురికి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. సంఘటన తెలుసుకుని జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆధ్వర్యంలో పోలీసు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అయినా శ్రీదేవి ఆచూకి లభించకపోవడంతో వర్షపు నీరు గోదావరి నదిలో కలిసే స్లూయిస్‌ల వద్ద గాలింపులు చేపట్టగా శ్రీదేవి విగత జీవిగా నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఎన్‌టీఆర్ఎఫ్ బృందాల సహాయంతో స్లూయిస్‌ల నుండి బయటకు తీసి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీదేవి చనిపోయినట్లు డాక్టర్‌లు తెలియజేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అయితే శ్రీదేవి భర్త కూడా పోలీసు శాఖలోనే కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇట్టి విషాధ సంఘటన తెలుసుకున్న మంత్రి పర్యటనకు వచ్చిన జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంపీ కవిత, నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు శ్రీదేవి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఇట్టి సంఘటనపై ప్రజా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలనే ఒక నిండు ప్రాణం బలైందని విమర్శిస్తున్నారు.

# నాపై రాళ్లు వేస్తే.. వాటితో భవంతి కడతా..

≫ గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. మహిళా బిల్లుపై మహిళా రాష్ట్రపతి సంతకం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రధాని మోడీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల్లో పురుషాధిక్యత ఎక్కువ... ఇప్పుడు మహిళలు కూడా తమదైన ముద్ర వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.
తాను గవర్నర్‌గా వచ్చినప్పుడు తెలంగాణ కేబినెట్‌లో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని... నేను గవర్నర్‌గా వచ్చిన తర్వాత ఇద్దరు మహిళలు మంత్రులు అయ్యారని పేర్కొన్నారు. అది నాకు చాలా ఆనందాన్ని కలిగజేసిందని, మహిళలు ఏదైనా చేయగలరు అని దానికి ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పేర్కొన్నారు. మీకు నచ్చిన పనిని మీరు చేసుకుంటూ వెళ్లండి, ఏదీ మిమ్మల్ని ఆపలేదన్నారు. రాజకీయాల్లో అవకాశాలు కోసం మహిళలు చాలా కష్టపడాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ నేతగా నాపై పువ్వులు చల్లేవారు ఉన్నారు. రాళ్లు విసిరేవారున్నారు. రాళ్లు విసిరితే... నేను ఆ రాళ్లతో భవంతి నిర్మించుకుంటా, ఏది ఏమైనా నన్ను ఏదీ ఆపలేదన్నారు. ఓ నేతగా విమర్శలు ఎలా స్వీకరిస్తామన్న దానిపైనే రాజకీయ భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పారు. ఎన్ని అవమానాలు ఎదురైనా పట్టించుకోకుండా ప్రజల కోసం పని చేస్తానని ఆమె స్పష్టం చేశారు. తాను అందరికీ నచ్చాలని రూల్ లేదని, అవమానాలు పట్టించుకోనని చెప్పారు. నాపై పువ్వులు వేసినా... రాళ్లు వేసినా ఆహ్వానిస్తానని, మంచి పనులు చేయడానికి అధికారం ఉండాలని,ప్రజల కోసం పనిచేస్తానని తెలిపారు. ప్రోటోకాల్ పాటించినా... పాటించకపోయినా తన పని తాను చేసుకుపోతానని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం
భాద్రపద బ॥ విదియ ఉ.9.42,
అశ్వని రా.7.27. వ.మ.3.44-5.13,
2)తె.4.38-6.10, దు.సా.4.20-5.08
శుభసమయం - లేదు,
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆర్థిక సమస్యల నుండి విముక్తి చెందుతారు.

**మిథునం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు ప్రోత్సాహకంగా వుంటాయి.పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** విద్యా, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారించుకొంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం :** ప్రముఖుల కలయిక. రాజకీయ కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లోకేష్‌కు సిఐడి నోటీసులు జారీ

≫ నోటీసులు ఇస్తామనిఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన నిభంధనలను పాటిస్తామని కోర్టుకు వివరించారు. 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున ముందస్తు బెయిల్ విచారణను ముగిసిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.అయితే ఈ కేసులో నారా లోకేష్ సీఆర్‌పీసీ 41 కచ్చితంగా తీసుకోవాలని ఆయనను హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో లోకేష్ నోటీసులు తీసుకుని విచారణలో సీఐడీకి సహకరించాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీలో ఉన్న నారా లోకేష్‌కు 41ఏనోటీసులు ఇచ్చేందుకు సీఐడీ అధికారులు ఢిల్లీ వచ్చారు.ఆయన ఆచూకీ తెలియకపోవడంతో ముందు వాట్సాప్ ద్వారా నోటీసులు ఇచ్చారు.అందుకు లోకేష్ స్పందించారు. అనంతరం స్వయంగా లోకేష్‌కు నోటీసుల అందించారు.

# మహేందర్‌రెడ్డి అరెస్టు

≫ బంగారం, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా లాకర్ కూడా డబ్బులు, ఆస్తుల పత్రాలు ఉన్నట్లు గమనించారు. లాకర్‌లో ఏమి ఉందో తెలియాల్సి ఉంది. కంప్యూటర్లను పూర్తి స్థాయిలో పరిశీలించారు. మర్రిగూడ తహశీల్దార్ కారా ్యలయంలో, మహేందర్‌రెడ్డికి సంబంధించిన బంధువుల నివాసంలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. తనిఖీలో ఉదయం 10 గంటల నుండి రాత్రి వరకు కొనసాగాయి. కాగా ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు మహేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. మహేందర్‌రెడ్డి గతంలో కందుకూరులో ఎమ్మార్వోగా పని చేసి మర్రిగూడకు బదిలీ అయ్యారు. మహేందర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు సొంత గ్రామం, ఆయన మొదట్లో కడ్తాల్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఆయననే ఏసీబీ అధికారులు అదపులోకి తీసుకునే ముందు వైద్య పరీక్షల నిమిత్తం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తర్వాత ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 137610
2nd Prize Rs.7000/- 54321
3rd Prize Rs.3500/-
01034 25437 25540 33571 45006
51358 51846 52858 60566 81265
4th Prize Rs.200/-
0197 0965 1183 2558 3837 4385 5769
5834 6304 6961
5th Prize Rs.100/-
1086 1387 1572 1984 2844 5078 5770
8813 9183 9442
6th Prize Rs.50/-
0353 1866 3240 4652 6552 8002 9029
0385 1973 3476 4887 6591 8024 9108
0576 2082 3661 5022 6656 8044 9313
0597 2555 3725 5090 6932 8117 9397
0675 2609 3858 5121 6936 8207 9445
0763 2661 3940 5203 7008 8263 9520
0866 2665 4039 5230 7149 8392 9528
0901 2814 4226 5353 7191 8452 9529
0971 2815 4260 5590 7249 8495 9687
1027 2833 4270 5629 7419 8506 9772
1042 2913 4322 5922 7595 8584
1128 3012 4346 6056 7659 8621
1268 3032 4411 6395 7697 8697
1538 3064 4528 6418 7714 8787
1561 3122 4608 6461 7760 8980

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 695909
2nd Prize Rs.7000/- 59441
3rd Prize Rs.3500/-
26160 28458 29990 33802 36471
44359 57885 69039 75939 86007
4th Prize Rs.200/-
0080 0293 0693 5042 6535 6704 6863
7161 7670 8704
5th Prize Rs.100/-
0361 0398 1377 2001 2062 2801 3638
6699 6962 7056
6th Prize Rs.50/-
0166 1322 2479 3760 5586 7014 8525
0251 1432 2549 3903 5587 7165 8679
0336 1529 2608 3907 5674 7427 8706
0455 1541 2766 3909 5687 7655 8733
0464 1699 2812 3917 5693 7951 8771
0476 1865 2849 4205 5908 8002 8880
0572 1870 2889 4371 5993 8157 8952
0601 1920 3015 4443 6378 8179 8986
0609 1975 3077 4447 6407 8222 9838
0718 1994 3143 4547 6565 8245 9951
0931 2024 3150 4690 6595 8278
0959 2136 3209 5067 6607 8302
0966 2263 3236 5184 6663 8327
1214 2409 3270 5365 6735 8475
1253 2475 3319 5460 6832 8488

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 722375
2nd Prize Rs.7000/- 55954
3rd Prize Rs.3500/-
24282 34721 45017 55650 60184
72671 77080 85501 89137 96611
4th Prize Rs.200/-
0447 0955 3699 4456 4817 5291 6380
6649 7032 9303
5th Prize Rs.100/-
1827 3973 4755 7527 7999 8206 8381
9260 9284 9723
6th Prize Rs.50/-
0012 1570 3089 4303 5450 7380 9085
0137 1819 3097 4364 5554 7443 9132
0154 1897 3150 4371 5607 7445 9164
0189 1909 3323 4418 5740 7654 9178
0216 1934 3363 4431 5856 7720 9324
0243 2112 3385 4446 5895 7985 9409
0312 2168 3446 4665 6008 8093 9627
0583 2234 3483 4713 6091 8434 9747
0724 2286 3574 4759 6246 8459 9794
0747 2467 3744 4802 6422 8505 9829
1015 2473 3760 4924 6603 8590
1016 2487 3870 5026 6782 8592
1270 2502 4124 5079 6908 8725
1408 2664 4131 5251 7181 8758
1567 2717 4164 5279 7270 8955

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 882746
2nd Prize Rs.7000/- 01277
3rd Prize Rs.3500/-
03098 07386 19507 26558 41006
46984 49859 58169 74679 76271
4th Prize Rs.200/-
0171 0409 4558 4758 6535 6663 7933
8673 9726 9921
5th Prize Rs.100/-
1268 1375 3767 4454 4806 4811 5091
6531 6551 6840
6th Prize Rs.50/-
0157 2539 3433 4752 6009 7547 8764
0229 2556 3446 4910 6222 7628 8769
0343 2608 3548 5045 6329 7780 9256
0356 2642 3653 5111 6389 7886 9305
0982 2737 3773 5155 6391 7952 9309
1050 2750 3999 5259 6575 8004 9673
1313 3102 4025 5355 6586 8030 9727
1370 3114 4045 5415 6908 8069 9818
1383 3134 4141 5538 7051 8237 9863
1388 3213 4341 5624 7102 8260 9895
1721 3221 4523 5654 7220 8329
1733 3265 4537 5684 7282 8395
1997 3314 4539 5806 7314 8589
2201 3394 4547 5823 7422 8697
2346 3404 4640 5930 7428 8710

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 634109
2nd Prize Rs.7000/- 81209
3rd Prize Rs.3500/-
11657 25063 31451 40722 43881
49712 59264 71903 72125 84606
4th Prize Rs.200/-
0378 1100 2442 2997 3923 4303 4465
4593 5654 6055
5th Prize Rs.100/-
0188 1645 2441 2861 3025 3335 5455
7346 8176 8817
6th Prize Rs.50/-
0355 1993 3684 5161 6611 7536 9225
0420 2028 3750 5195 6646 7752 9272
0742 2139 3847 5448 6654 7772 9275
0743 2359 4056 5516 6686 7952 9393
0994 2428 4102 5680 6759 8106 9426
1079 2439 4105 5688 6962 8291 9545
1266 2460 4212 5705 7057 8365 9687
1343 2797 4485 5832 7194 8413 9702
1377 2874 4533 5935 7290 8451 9814
1432 3000 4675 6254 7353 8559 9937
1570 3090 4766 6268 7406 8740
1793 3104 4828 6284 7409 8795
1805 3152 4947 6411 7410 9070
1962 3512 5084 6510 7486 9081
1977 3513 5114 6552 7526 9140

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 558147
2nd Prize Rs.7000/- 35710
3rd Prize Rs.3500/-
04712 15520 22374 38810 41118
65348 65737 72410 92632 92758
4th Prize Rs.200/-
0834 1538 3016 4151 4218 4782 4937
6429 6935 7895
5th Prize Rs.100/-
0943 1851 3142 3809 4821 7218 7300
8702 9779 9921
6th Prize Rs.50/-
0023 1062 2135 3779 5766 7424 8962
0119 1123 2163 3867 5803 7448 8990
0179 1282 2285 3913 5838 7597 9011
0302 1305 2336 4201 5945 7619 9093
0318 1345 2405 4261 6242 7921 9125
0328 1372 2901 4641 6248 7997 9346
0353 1458 3223 4653 6253 8077 9566
0675 1581 3260 4824 6313 8122 9646
0689 1620 3394 4833 6373 8340 9728
0796 1640 3403 4845 6379 8392 9791
0797 1683 3441 4994 6547 8459
0864 1686 3537 5407 6558 8552
0931 1761 3618 5471 6559 8789
0995 1911 3675 5474 7070 8792
1044 2111 3704 5482 7123 8809

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 419500
2nd Prize Rs.7000/- 17050
3rd Prize Rs.3500/-
01906 04290 17988 33004 33555
42288 56544 68480 88672 94675
4th Prize Rs.200/-
0774 0942 1046 2577 3007 5621 6618
7236 7356 7713
5th Prize Rs.100/-
0636 1588 3176 3268 4180 4345 5007
6351 9081 9423
6th Prize Rs.50/-
0139 1367 3649 4853 7091 8079 9373
0211 1564 3689 5211 7181 8157 9406
0274 1858 3746 5245 7212 8178 9502
0395 1863 3760 5327 7293 8188 9526
0495 1929 3903 5449 7389 8291 9546
0514 2213 3996 5511 7474 8576 9674
0633 2308 4063 5632 7591 8601 9859
0689 2372 4147 5671 7595 8751 9880
0797 2463 4184 5867 7691 8902 9947
1010 2551 4239 5922 7786 8944 9951
1019 2750 4414 6151 7796 9052
1094 2802 4467 6178 7975 9080
1201 2971 4586 6181 8030 9093
1211 3049 4611 6466 8059 9244
1280 3310 4682 6945 8061 9300

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 893579
2nd Prize Rs.7000/- 70853
3rd Prize Rs.3500/-
16381 31646 37454 49949 63769
68752 73061 77806 87158 92799
4th Prize Rs.200/-
1502 2647 2652 3595 3819 3969 5493
6847 7800 9314
5th Prize Rs.100/-
0435 0698 2079 3681 3928 4070 4763
6916 9216 9575
6th Prize Rs.50/-
0127 1671 3152 4756 6300 8134 9166
0225 1709 3263 4768 6396 8139 9174
0340 1924 3265 4879 6458 8156 9200
0433 1976 3277 4988 6599 8213 9497
0444 2024 3370 5153 6612 8249 9508
0467 2289 3420 5162 6795 8286 9522
0638 2319 3440 5168 6827 8331 9640
0652 2398 3483 5177 6888 8384 9835
0737 2420 3533 5284 6919 8472 9838
0877 2439 3797 5340 7003 8474 9880
1188 2450 3833 5366 7218 8489
1408 2583 3949 5514 7417 8530
1500 2721 4185 5678 7626 8593
1569 2843 4577 6024 7640 8687
1667 3142 4735 6183 7845 8845

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 846315
2nd Prize Rs.7000/- 39254
3rd Prize Rs.3500/-
03496 04663 17456 31278 31566
40373 57635 57957 86912 92843
4th Prize Rs.200/-
0556 0609 0740 2788 5429 5663 6729
8521 9507 9639
5th Prize Rs.100/-
2088 3220 4753 4779 5065 6704 7152
7641 8510 8545
6th Prize Rs.50/-
0027 1803 3061 5234 6728 7436 8721
0147 1863 3101 5410 6757 7485 8781
0248 1953 3119 5635 6785 7504 8826
0363 2259 3160 5873 6795 7505 9023
0431 2313 3171 5999 6891 7506 9141
0583 2402 3179 6228 6900 7623 9168
0670 2420 3215 6287 6971 7702 9477
1157 2542 3706 6352 7069 7767 9508
1290 2666 3808 6385 7071 7899 9793
1344 2783 3925 6405 7074 8077 9959
1450 2786 4265 6512 7160 8217
1483 2812 4392 6549 7236 8307
1532 2922 4772 6590 7403 8631
1678 2925 4823 6616 7423 8664
1680 3033 4981 6686 7426 8698

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 178432
2nd Prize Rs.7000/- 62842
3rd Prize Rs.3500/-
01989 04819 29960 34802 50913
55311 95089 95907 96575 97998
4th Prize Rs.200/-
0778 2083 2190 3444 4903 4921 6478
7107 7238 7589
5th Prize Rs.100/-
0121 0698 0755 1767 3533 5156 5706
6347 6554 9454
6th Prize Rs.50/-
0012 0818 2636 4051 5873 6939 8674
0054 0938 2865 4171 5941 7074 8686
0066 0958 3027 4245 6009 7167 8801
0098 0980 3075 4324 6030 7443 8900
0108 1023 3128 4339 6129 7532 9015
0134 1104 3286 4545 6196 7918 9379
0216 1219 3319 4694 6238 7995 9462
0285 1224 3381 4697 6369 8005 9573
0313 1400 3520 5216 6445 8250 9639
0557 1430 3731 5242 6498 8326 9679
0618 1432 3849 5322 6544 8486
0683 1489 3852 5337 6546 8492
0717 1616 3930 5365 6683 8527
0724 1933 4033 5704 6694 8550
0753 1992 4047 5859 6861 8656

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 494515
2nd Prize Rs.7000/- 83924
3rd Prize Rs.3500/-
15541 24918 26191 37454 48202
48829 59335 61587 72309 83519
4th Prize Rs.200/-
2423 2627 3046 4593 5948 6328 6941
7243 7417 8512
5th Prize Rs.100/-
0993 1237 3684 5975 6702 7400 7734
7739 8169 9865
6th Prize Rs.50/-
0084 1725 3065 4383 5543 7345 9199
0099 1802 3301 4418 5562 7392 9396
0228 1908 3389 4431 5705 7524 9510
0537 1912 3423 4480 5783 7692 9514
0608 1960 3499 4603 5924 7736 9545
0851 2086 3511 4609 6359 7851 9602
0920 2103 3529 4626 6461 7956 9687
1077 2354 3648 4629 6546 8344 9724
1158 2556 3672 4855 6647 8404 9737
1171 2663 3687 4944 6715 8560 9938
1204 2772 3818 5108 6799 8566
1478 2773 3829 5246 6918 8743
1637 2996 3849 5293 7058 8771
1653 3057 3909 5309 7262 9026
1661 3061 4221 5361 7321 9098

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 725183
2nd Prize Rs.7000/- 58850
3rd Prize Rs.3500/-
14403 25464 36293 36435 47346
47913 69941 71175 82802 93478
4th Prize Rs.200/-
1652 2344 2644 3036 4807 6476 6555
7994 8273 9642
5th Prize Rs.100/-
0307 0375 0389 5765 6704 8790 8823
9161 9304 9617
6th Prize Rs.50/-
0142 1936 3658 5108 6307 7989 9429
0459 2102 3759 5314 6498 8083 9531
0508 2167 3782 5467 6757 8197 9537
0628 2203 3838 5590 6977 8309 9539
0688 2252 3915 5608 6988 8512 9582
0773 2276 3955 5656 7357 8722 9738
0777 2322 3970 5694 7377 8759 9839
0819 2426 4099 5711 7382 9017 9894
0928 2580 4147 5787 7573 9041 9935
1183 2845 4355 5793 7660 9131 9940
1277 3156 4821 5858 7668 9189
1365 3273 4886 5952 7902 9209
1397 3334 4972 5999 7934 9211
1829 3533 5003 6198 7937 9288
1840 3582 5094 6278 7942 9319

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 242 పేజీలు : 10+4 వెల : 8.00

రెండువేల కరెన్సీ నోట్ల మార్పిడి గడువు పెంపు
ఎంఎస్ స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు
5లో

## నేడు పాలమూరుకు ప్రధాని మోడీ



### భూత్పూర్‌లోని అమిస్తాపూర్ వద్ద బహిరంగ సభ

**రూ.13,545 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**కృష్ణా- జక్లేర్ రైల్వే లైను జాతికి అంకితం.. భారీ బందోబస్తు ఏర్పాట్లు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పాలమూరులో పర్యటించనున్నారు. ఈమేరకు మహబూబ్ నగర్ జిల్లాలోని రూ.13,545 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రోడ్డు,రైలు, పెట్రోలియం, ఉన్న విద్యకు సంబంధించిన వివి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. మునీరాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల్లో భాగమైన కృష్ణా- జక్లేర్ రైల్వే లైన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. రూ.2601 కోట్ల విలువైన కర్ణాటక -చర్లపల్లి హెచ్‌పీసీఎల్ ఎల్‌పీజీ పైప్‌లైన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. రూ.2,457కోట్లతో నిర్మించిన సూర్యాపేట -ఖమ్మం ఫోర్‌లైన్ ప్రారంభించనున్నారు. వీటితో పాటు సెంట్రల్ యూనివర్సిటిలోని పలుఅభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ఈమేరకు భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు పార్టీ నేతలు చర్యలు తీసుకున్నారు.

**మోడీ పర్యటన షెడ్యూల్ ..**

అక్టోబర్ 1న మధ్యాహ్నం 1:30గంటలకు ప్రత్యేక విమానంలో మోడీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలీక్యాప్టర్‌లో బయలు దేరి 2:05గంటలకు పాలమూరు చేరుకుంటారు. 2: 50గంటల వరకు పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. మధ్యాహ్నం 3గంటలకు బీజేపీ నిర్వహిస్తున్న సమరభేరీ సభలో ప్రసంగించనున్నారు. సాయంత్రం 4:45గంటలకు హెలీక్యాప్టర్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ బయలుదేరుతారు.

భూత్పూర్ పట్టణ శివారులోని ఐటిఐ గ్రౌండ్స్‌లో ప్రధాని నరేంద్రమోడీ పాలమూరు ప్రజాగర్జనకు పోలీస్ యంత్రాంగం భారీబందోబస్తు చర్యలు ఏర్పాటు చేసింది. 7మంది ఎస్పీలు, 8మంది అడిషనల్ ఎస్పీలు, 18మంది డీఎస్పీలు, 55మంది సీఐలు, 170మంది ఎస్సైలు, 1640 మంది

≫2

## నాపై రాళ్లు వేస్తే.. వాటితో భవంతి కడతా..

### గాయంతో వచ్చే రక్తంతో చరిత్ర రాసుకుంటా..



### నేను వచ్చాకే ఇద్దరు మహిళలు మంత్రులు అయ్యారు

### గవర్నర్ తమిళిసై సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్30:** కెసిఆర్ ప్రభుత్వం, గవర్నర్ తమిళిసై మధ్య నిత్యవాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల కేబినెట్ ప్రతిపాదించిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను గవర్నర్ తిరస్కరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గవర్నర్ వ్యవహారశైలిని తప్పుపడుతూ కెటిఆర్‌తో సహా పలువురు మంత్రులు,సీనియర్ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. గవర్నర్ తమిళిసై ఓ రాజకీయ నేతలా ప్రవర్తిస్తున్నారంటూ... బిఆర్‌ఎస్ మంత్రులు చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ పరోక్షంగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు రాజకీయాలంటే ఇష్టమని... ఆ ఇష్టంతోనే తాను వైద్య వృత్తిని వదిలేసి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. నా తండ్రి రాజకీయ నాయకుడు అయినా.. నేనుసాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించానని తెలిపారు. రాజకీయాల్లో ఒడుదొడుకులు ఎదుర్కొంటేనే ప్రజల విశ్వసిస్తారని వ్యాఖ్యానించారు. ఒక రాజకీయ నేతగా.. ఇప్పటికే తనపై పువ్వులు వేసే వారున్నారని.. అలాగే రాళ్లువేసే వారూ ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే తనపై పిన్స్ వేస్తే.. ఆ పిన్స్ గుచ్చుకుని వచ్చేరక్తంతో తన చరిత్ర బుక్ రాసుకుంటానని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించిన నేపథ్యంలో శనివారంనాడు రాజ్‌భవన్ గవర్నర్ కృతజ్ఞతా సభనుఏర్పాటు చేశారు.పార్లమెంట్‌లో మహిళా బిల్లుపై రాష్ట్రపతి ఆమోదంపై తెలంగాణ

≫2



శనివారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని కిందికి వదులుతున్న దృశ్యం

## నిండుకుండలా ఎస్సారెస్పీ

### నాలుగు గేట్లు ఎత్తివేత

### కడెం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

**హైదరాబాద్, సెప్టెంబర్30,ప్రభాతవార్త:** శ్రీరామ సాగర్ ప్రాజెక్టు నిండు కుండలా మారింది.ఎస్సారెస్పీ క్యాచ్‌మెంట్ ఏరియాలో జోరుగా కురుస్తున్న వర్షంతో ప్రాజెక్టులోకి 33,798 క్యూసెక్కుల నీటి ప్రవాహంవచ్చి చేరుతున్నది. దీనితో నాలుగు గేట్లను ఎస్సారెస్పీ అధికారులు ఎత్తి 12480 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.మరోవైపు కాకతీయకాలువ ద్వారా 2500క్యూసెక్కుల నీటిని జగిత్యాలజిల్లా ఆయకట్టుకు మరియుఎల్ఎండి జలాశయంకు

≫2



శనివారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన మాజీ మంత్రులు కృష్ణయాదవ్, చిత్త రంజన్. చిత్రంలో ఈటల తదితరులు

## కృష్ణయాదవ్, చిత్తరంజన్ బిజెపిలో చేరిక

### 90 రోజుల తరువాత కెసిఆర్‌ను పర్మినెంట్‌గా ఫాంహౌజ్‌కే పంపుతాం

### 6 కాదు 60 గ్యారెంటీలు ఇచ్చినా కాంగ్రెస్ గెలవదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వస్తుంటే ఈ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు తీరిక లేని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు అవసరమరా అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. చైతన్య వంతులైన ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీ, కల్వకుటుంబ సభ్యులు చేస్తున్న నాటకాలను గమనిస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, 90 రోజులు తరువాత కల్వకుంట్ల

≫2

## అమెరికాలో మళ్లీ షట్‌డౌన్!

### ద్రవ్యవినిమయ బిల్లుకు రిపబ్లికన్ల తిరస్కృతి

**వాషింగ్టన్,సెప్టెంబరు 30:** అమెరికా చట్టసభల్లో కీలకమైన కాంగ్రెస్‌ప్రతినిధుల సభలో రిపబ్లికన్లు ద్రవ్యవినిమయ బిల్లును తిరస్కరించడంతో అమెరికా ప్రభుత్వం మళ్లీ షట్‌డౌన్‌కు వెళ్లేప్రమాదం తలెత్తింది. ప్రతినిధుల సభలో రిపబ్లికన్లు మెజార్టీతో ఉండటంతో ద్రవ్యవినిమయ బిల్లును వీరు తిరస్కరించారు.జోబైడెన్ ప్రభుత్వం తప్పనిసరిగాబడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించడంతోపాటు ఉక్రెయిన్ యుద్ధా నికి సాయంలో కూడా కోత విధించాల్సి వచ్చింది. డెమొక్రాట్లు ఆధిపత్యం ఎక్కువ ఉన్న సెనేట్‌లో ప్రభుత్వానికి ఇబ్బంది లేని విధంగా వ్యవహరించారు. రిపబ్లికన్లు తమ డిమాండ్ నెరవేరేంతవరకూ బిల్లుకు ఆమోదం తెలిపేదిలేదని భీష్మించారు. దీనితో ఆర్థిక షట్‌డౌన్‌కు తెరలేచి పర్యాటకరంగం, జాతీయ పార్కులు, వివాహ లైసెన్సులపై ప్రభావం పడుతున్నట్లు అంచనా. అమెరికా బడ్జెట్ వాస్తవానికి అక్టోబరు ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. ఈతేదీనుంచే అమెరికాలో షట్‌డౌన్ తప్పనిసరి అవుతున్నది.

# కెసిఆర్ హ్యాట్రిక్ తథ్యం

### మాకు రాముడైనా, కృష్ణుడైనా ఎన్‌టిఆరే..

### కర్ణాటక డబ్బుతో ఓట్లు కొనాలనుకొంటున్న కాంగ్రెస్

### ఖమ్మం జిల్లాలో రూ.1470 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి కెటిఆర్

### వర్షం కారణంగా భద్రాద్రి పర్యటన వాయిదా



ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం / సత్తుపల్లి:** రాముడైనా, కృష్ణుడైనా ఎలా ఉంటాడో తెలియదు. మాకు రాముడైనా, కృష్ణుడైనా నటసార్వభౌమ నందమూరి తారక రామారావేనని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలుగు జాతి కీర్తిని నాడు ఎన్‌టిఆర్ దేశానికి చాటితే, తెలంగాణ అస్తిత్వం, పౌరుషాన్ని కేసీఆర్ దేశానికి రుచి చూపించారని అన్నారు. రాజకీయంగా ఎన్‌టిఆర్ సాధించలేకపోయిన హ్యాట్రిక్‌ను సిఎం కేసీఆర్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లతో కలిసి రూ.1470 కోట్ల అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాలుగు చోట్ల జరిగిన సభల్లో కాంగ్రెస్ టార్గెట్‌గా కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఖమ్మంలో జరిగిన ఎన్‌టిఆర్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్‌టిఆర్‌ను ఆకాశానికి ఎత్తుతూ ప్రసంగించిన కేటీఆర్ ఆ పేరులోనే ఏదో మహత్తు ఉందని అన్నారు. అదే పేరు తనకు పెట్టడాన్ని గర్విస్తున్నానని అన్నారు. మిగిలిన సభల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ 420 పార్టీ అని దుయ్యబట్టారు. వారెంటీ లేని పార్టీ గ్యారెంటీ కార్డులంటూ ప్రజలను మరోమారు మోసగించడానికి సిద్ధమవుతుందని ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా అధికారంలో ఉండి ప్రజలను అరి గోస పెట్టిన ఆ పార్టీ ఇప్పుడు మళ్లీ విద్యుత్ కోతలు, ఎరువుల కోసం బారులు, సాగునీరు, తాగునీరు లేక అలమటించిన పల్లెలు ఇంకా కళ్ళ ముందు మెదులుతూనే ఉన్నాయన్నారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీ వచ్చని తెలంగాణను ఆగం చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములముదామో... ఆగమవుదామో ప్రజలే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

సీతారామ ప్రాజెక్టు రూపకర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని, 90 శాతం పనులు పూర్తయ్యి జిల్లాలో 7 లక్షల 50 వేల ఎకరాలకు ఈ ప్రాజక్టు ద్వారా ఎక్కువ సత్తుపల్లిలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ అన్నారు. అలాంటి ఈ ప్రాజెక్టును తాము పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు గోదావరి జలాలతో కాళ్లు కడుగుతాను అనే పనికి మాలిన వ్యాఖ్యలు చేయడాన్ని మంత్రి కేటీఆర్ పరోక్షంగా మాజి మంత్రి తుమ్మలను విమర్శించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళితుడికి రూ. 10 లక్షల చొప్పున దళిత కుటుంబానికి ఈ పథకం అమలు చేయనున్నట్లు సంబంధిత అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, లబ్ది దారుల ఎంపికకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. కర్నాటక మరియు ఢిల్లీ నుండి నిధులు తీసుకొచ్చి కాంగ్రెస్ వాళ్ల నిధులతో మిమ్ములను కొనాలని చూస్తున్నారని మీరు అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాపై వరాల వర్షం కురిపించింది. గతంలో పూర్తయిన పథకాల ప్రారంభోత్సవాలతో పాటు మరో వెయ్యి కోట్లతో నూతన అభివృద్ధి పథకాల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టింది. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ ఖమ్మంలో రూ.1370 కోట్ల పనులకు, సత్తుపల్లిలో రూ.120 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఖమ్మం వీడీవోస్ కాలనీ నందు రూ.8.54 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. కాల్వొడ్డు వద్ద రూ.690.52 కోట్లతో మున్నేరు ఆర్‌సీసీ రక్షణ గోడల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మున్నేరు వద్ద రూ.180 కోట్లతో

≫2



తహసీల్దార్ మహేందర్‌రెడ్డి

## మర్రిగూడ తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అరెస్టు

### ఎసిబి సోదాల్లో బయల్పడిన రూ. 4.75 కోట్ల ఆస్తులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ / మర్రిగూడ, సెప్టెంబర్30:** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల తహశీల్దార్(ఎంఆర్ఓ) మహేందర్‌రెడ్డి అక్రమాస్తులు రూ.4.75 కోట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం నుంచి వనస్థలిపురం హస్తినాపురంలోని శిరిడీ సాయినగర్‌లో ఉన్న ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేసి రూ.2.07 కోట్లనగదుతో పాటు కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న స్థిర,చరాస్తులను గుర్తించారు.య ఆయన ఇంట్లో పెట్టెలో దాచిఉంచిన సుమారు రూ.2కోట్ల నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లలోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అనంతరం మహేందర్‌రెడ్డిని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి మాజీద్ అలీ నేతృత్వంలో మహేందర్‌రెడ్డి నివాసానికి వెళ్లి సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 2 కోట్ల 70 లక్షల నగదు(కట్టల కొద్ది నోట్ల కట్టలు) ఒక ట్రంకు పెట్టెలో ఉన్నట్లు గమనించారు. ఒక కేజీ

≫2



కానిస్టేబుల్ శ్రీదేవి (ఫైల్)

## వరద నీటిలోపడి మహిళా కానిస్టేబుల్ మృతి

### బందోబస్తులో అపశ్రుతి

### మంత్రి కెటిఆర్ భద్రాచలం పర్యటన రద్దు

**భద్రాచలం, ప్రభాతవార్త:** ఐటీశాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు భద్రాచలం పర్యటనలో భాగంగా బందోబస్తు కోసం వచ్చిన మహిళా కానిస్టేబుల్ శ్రీదేవి (40) ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగమైన భద్రాచలంనందు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం భద్రాద్రికొత్తగూడెం జిల్లా వివిధ పోలీసు స్టేషన్‌లనుండి సిబ్బందిని భద్రాచలంలో విధులు కేటాయించారు. అయితే శనివారం కేటీఆర్ ఖమ్మం పర్యటన ముగించుకుని భద్రాచలం పర్యటనకు

≫2

## ఇదీ 'సచ్‌వాలయం'!

### దేశానికే ఆదర్శంగా రాష్ట్ర పరిపాలనా సౌధ నిర్మాణమని ప్రశంస

### కొత్త సెక్రటేరియట్‌ను సందర్శించిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు



శనివారం కొత్త సచివాలయాన్ని సందర్శించిన రైటర్డ్ ఐఎఎస్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్30:** రాష్ట్రంలో వివిధ హోదాలో పనిచేసి సేవలందించిన రిటైర్డ్ ఐఏఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం సాయంత్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తేనేటి విందును ఇచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 1970 నుంచి ఇటీవలి కాలం వరకు వివిధ హోదాలో పని చేసిన రిటైర్ అయిన ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు పెద్ద సంఖ్యలో తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎకె కుట్టి, సుజాతరావు, విపి జవహరి,పిసి పరేఖ్,కెవిరావు, రాజీవ్‌శర్మ, ఎస్‌కె జోషి,జైభరత్‌రెడ్డి, రస్తోగి,మిన్ని మాథ్యూస్, ఎకె గోయల్, దినకర్‌బాబు, జి.సుధీర్, టిఎస్ అప్పారావు, జి.నాగిరెడ్డి,రేమండ్ పీటర్‌లు ఉన్నారు. ముందుగా సచివాలయం ఎదుట గ్రూప్ ఫోటో దిగిన అనంతరం రిటైర్డ్అధికారులు కొత్తగానిర్మించిన దేవాలయం, మస్జీద్, చర్చిలను సందర్శించారు. అనంతరం సెక్రటేరియట్‌లోని 6వ అంతస్తుతో పాటు వివిధ ఫ్లోర్‌లను తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ దార్శనికులు ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అతి తక్కువ సమయంలో అద్భుతంగా' న భూతో నభవిష్యతి' అనే విధంగా సచివాలయ నిర్మాణానికి చేసిన విధానం,ఇందులోని ప్రత్యేకతలను సిఎస్ వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను, యాదాద్రి ఆలయ ప్రసాదాలను రిటైర్డ్ అధికారులకు అందజేశారు. అద్భుత నూతన సచివాలయ నిర్మాణాన్ని, రాష్ట్రంలో జరుగుతున్న అప్రతిహత అభివృద్ధిని రిటైర్డ్ ఆల్

≫2

## ఐఆర్ఆర్ కేసు: లోకేష్‌కు సిఐడి నోటీసులు జారీ

### 4న హాజరు కావాలని ఆదేశం



**విజయవాడ, సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏపీ మాజీ మంత్రి నారా లోకేష్‌కు సీఐడీ 41సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసింది. ఢిల్లీలో శనివారం ఆయనకు నోటీసులు స్వయంగా అందజేసింది. అక్టోబరు 4న ఉదయం 10గంటలకు సీఐడీ కార్యాలయంలో విచారణకు హజరు కావాలని విచారణకు హజరు కావాలని కోరారు.లోకేష్ కోసం నిన్న ఢిల్లీ చేరుకున్న సీఐడీ అధికారులకు ఆయన జాడ తెలియలేదు.దీంతో వారు లోకేష్‌కు వాట్సాప్ ద్వారా 41 సీఆర్పీసీ కింద నోటీసులు పంపించారు.అనంతర పరిణామాల్లో ఆయన టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించి. లోకేష్‌కు స్వయంగా నోటీసులను ఇచ్చారు.అమరావతి ఇన్నర్ రోడ్డు కేసులో లోకేష్ సీఐడీని ఏ14గా చేరుస్తూ సీఐడీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పరిణామాల్లో లోకేష్ హైకోర్టును ఆశ్రయించారు.ఆయన పిటిషన్‌పైవిచారణ చేపట్టిన న్యాయస్థానానికి అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంటు స్కామ్ వ్యవహారంలో నమోదైన కేసులో ఏ14గా నారా లోకేష్ పేరును సీఐడీ చేర్చినట్లు,ఇది అన్యాయమని లోకేష్ తరపు న్యాయవాది వాదించారు.నారా లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ దాఖలు చేయడం ఆశ్చర్యకరమని సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో 41ఏ సీఆర్‌పీసీ

≫2

ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణసమయంలో నిబంధనలను పాటించలేదని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్ర యించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్డి గ్రూప్-1పరీక్షను రద్దు చేయాలనితిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్‌జడ్జిఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణ లో కమిషన్‌ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్‌టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్‌షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమా రు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీచేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధన లను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని, కొన్ని ప్రాంతాల్లో సాంకేతికకారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంతమంది హాజరయ్యారో అంతమందికిమాత్రమే ఓఎంఆర్‌షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీకూడా అదనంగా వచ్చే అవ కాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయ వాదులు కోర్టుకుతెలిపారు. కమిషన్ నోటిఫికే షన్‌ను పేర్కొన్ననిబంధనలను కూడా పాటించ కుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందనికాబట్టి పరీక్షనురద్దుచేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది.

# గ్రూప్-1 అంటేనే భయపడుతున్న నిరుద్యోగులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష అంటేనే నిరుద్యోగులు భయపడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల కోసం ఎదురు చూస్తుండగా.. ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమై పరీక్షను రాయడం.. తరువాత అది రద్దు కావడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొందరైతే ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని పరీక్షలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఒకసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడంతో.. మరోసారి రాయడానికి ఇబ్బందిపడుతూనే పరీక్షను రాశారు. అది కూడా మళ్లీ రద్దయింది. ఇపుడు రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-1 పరీక్షను రాయాలంటనే భయపడుతున్నారు. తిరిగి ఆ పరీక్ష ఉంటుందా? లేకపోతే తిరిగి రద్దవుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. 503 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.30 లక్షల మంది గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 2.86 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం వారి ఫలితాలను సైతం ప్రకటించారు. పరీక్షకు హాజరైన వారిలో గ్రూప్-1 మెయిన్స్‌కు 25,050 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ కేసు నమోదు చేసింది. అనంతరం దీనిపై లోతుగా విచారణ చేపట్టారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఎఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వహణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది.



దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. ప్రస్తుతం కేసు కొనసాగుతోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ నప్రశ్నాపత్రం లీకేజీ కావడంతో ఈ ఏడాది మార్చి 15న గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. తరువాత జూన్ 11న తిరిగి రెండోసారి గ్రూప్-1 పరీను నిర్వహించారు. రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ సమయంలో నిబంధనలను పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్డి గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని తిరిగి నిర్వహించాలని ఆదేశించారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. పరీక్ష నిర్వహణలో కమిషన్ ప్రకటించిన నిబంధనలను కూడా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. హాల్ టికెట్ల నంబర్లు కూడా లేకుండానే ఓఎంఆర్ షీట్లను ఇచ్చారని అటువంటి వారు సుమారు 250 మందికిపైగా ఉన్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పరీక్షకు హాజరైన వారి బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కమిషన్ తాను జారీ చేసిన నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను పాటించకుండా పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్‌ను సేకరించామని.. కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక కారణాలతోనే తీసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షకు ఎంత మంది హాజరయ్యారో అంత మందికి మాత్రమే ఓఎంఆర్ షీట్స్ ఇస్తామని అంతకంటే ఒక్కటీ కూడా అదనంగా వచ్చే అవకాశం ఉండదని టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కమిషన్ నోటిఫికేషన్‌ను పేర్కొన్న నిబంధనలను కూడా పాటించకుండా గ్రూప్-1 పరీక్షను నిర్వహించిందని కాబట్టి పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ●

# విడి 'ఆకులు'!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

కమలదళం నుంచి 'రెండాకులు' ఎందుకు విడిపోయాయి? తమిళనాటనే కాక, జాతీయస్థాయిలో కూడా చాలా ఆసక్తికలిగిస్తున్న ప్రశ్నఇది. రాష్ట్రంలో రెండాకులు (అన్నాడిఎంకె) ఎండిపోతున్నాయనేది వాస్తవం. ఎమ్జిఆర్, జయలలితల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించే సమర్థ నాయకత్వం ఆ పార్టీలో కొరవడిందనడంలో సందేహం లేదు. ఏవిధంగా చూసినా డిఎంకె పార్టీ పరిస్థితి మళ్లీ ఉచ్ఛస్థితికి చేరింది. కరుణానిధి మరణానంతరం ఆ పార్టీ పని కూడా అయిపోతుందని చాలామంది భావించారు కానీ, స్టాలిన్ నాయకత్వంలో మళ్లీ పార్టీ పటిష్టంగా సాగుతూనే ఉంది. డిఎంకెలోనూ అంతఃకలహాలు తారస్థాయిలోనే ఉన్నాయి. కరుణానిధికి స్టాలిన్ ఓ కుమారుడే కాని ఒక్క కుమారుడు కాదు. ఎన్ని కుటుంబ కలహాలున్నా, పార్టీపై వాటి ప్రభావం పడకుండా 'ద్రవిడ కార్డు' బాగా ఉపయోగించుకొంటూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు స్టాలిన్. కానీ అన్నాడిఎంకెలో పరిస్థితి వేరు. జయలలిత మరణానంతరం గత ఏడేళ్లలో ఆపార్టీ మరింత దిగజారే పరిస్థితి ఏర్పడింది గాని, మెరుగుపడే సూచనలు కనిపించలేదు. ఎన్నో ఒడిదుడుకులకు గురవుతున్న సమయంలో జాతీయ ఫ్రంట్ అయిన ఎన్డీయె నుంచి బయటకు వస్తున్నట్లుగా గత సోమవారం (25 సెప్టెంబర్) అన్నాడిఎంకె ప్రకటించడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆపార్టీలోఇద్దరు ముఖ్య నాయకులైన మాజీ సిఎంలు పళనిసామి, పన్నీర్ సెల్వంల మధ్య సయోధ్య లేనందువల్లే ఈ 'కుదుపు' వచ్చిందని కొందరు భావిస్తుంటే, బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె కావాలనే అన్నాడిఎంకెను వదిలించుకొందని మరికొందరు భావిస్తున్నారు. ఆ కారణంగానే బిజెపి తమిళనాడుశాఖ అధ్యక్షుడుగా ఉన్న అణ్ణామలై తరచుగా పళనిసామితో కయ్యానికి కాలు దువ్వుతున్నాడనీ, బిజెపి అధిష్టానమే అతడిచేత ఆ పనిచేయిస్తున్నదనీ భావిస్తున్నారు. అన్నాడిఎంకెతో ఉంటే ఆ పార్టీ తిరోగమనమే తమకూ వర్తిస్తుందని భావించడం వల్లే బిజెపి ఇటువంటి వ్యూహం పన్ని ఉండవచ్చనీ, ఒకబలమైన రాజకీయ శక్తిగా ఎదిగే వ్యూహంలో భాగంగానే బిజెపి ఆపార్టీకి దూరం కావాలనుకున్నదనీ అనుకొంటున్నారు. రెండు నెలలక్రితం జులైలోఎన్డీయే మిత్రపక్షాలతో సమావేశమైనప్పుడు ఆ భేటీలో అన్నాడిఎంకె కూడా పాల్గొనడమేగాక, ప్రధాని మోడీపక్కనే పళనిసామి కూడా కూర్చున్నారు. ఆ దృశ్యం చూసిన వారికి, ఎన్డీయెలో అన్నాడిఎంకెకు ఉన్న ప్రాధాన్యమేమిటో తెలికగానే అర్థమైంది. బిజెపి అధిష్టానం అన్నాడిఎంకె పార్టీకి అగ్ర ప్రాధాన్యమివ్వడం వల్లనే పళనిసామి అలా ప్రధాని పక్కన కూర్చోగలిగారనే మెసేజ్ దానిని బట్టివచ్చింది. కానీ అంతలోనే ఏమయిందో ఏమో! ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లుగా అన్నాడిఎంకె ప్రకటించింది. భావసారూప్య పక్షాలతో తాము కొత్త కూటమిని ఏర్పాటు చేసి లోక్‌సభ ఎన్నికలకు వెళ్తామనీ, ఇక ఎన్డీయెతో తమకు పొత్తులేదనీ అన్నాడిఎంకె జనరల్ సెక్రటరీ కెపి మునుసామి ప్రకటించగానే పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చిసంబరాలు చేసుకొన్నారట. అంటే బిజెపితో అన్నాడిఎంకె సంబంధాలు అంతటి నిష్టస్థాయికి పడిపోయాయని అర్థమవుతుంది. అన్నాడిఎంకెలో శశికళ రగిల్చినచిచ్చు కూడా సామాన్యమైనదికాదు. ఆమెపై వచ్చిన అవినీతిఆరోపణలు, కొంతకాలం జైలుపాలవడం అన్నాడిఎంకెలో చాలా పరిణామాలకు దారితీసింది. తరువాత ఆమె బిజెపికి దగ్గరకావడంతో అప్పట్లోనే చాలామంది అనుమానించారు. ఏదో జర గబోతోందని, అప్పటినుంచే అంటే తొమ్మిది, పదినెలలుగాబిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అణ్ణామలై ద్రవిడోద్యమ పితామహుడు అణ్ణాదురై, జయలలితను తీవ్రంగా విమర్శించడం మొదలుపెట్టాడనీ, అప్పటి నుంచి అణ్ణామలై, పళనిసామి మధ్యదూరం మొదలైందనీ, చివరికి అదే అన్నాడిఎంకె-ఎన్డీయే మధ్య విడాకులకు దారితీసిందనీ చెప్పవచ్చు. అన్నామలైని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి మరొకరిని నియమించాలని పళనిసామి బాహాటంగానే డిమాండ్ చేశారు. దానిని బిజెపి నేతలువెంటనే తిరస్కరించారు. దానివల్ల కూడా విభేదాలు ముదిరాయి. బిజెపి-అన్నాడిఎంకె కటీఫ్ వల్ల ఉభయపార్టీల నేతలుకూడా సంతోషంగానే ఉన్నట్లు చెబుతున్నారు. నాలుగేళ్లుగా ఎన్డీయె కూటమిలో ఉన్నప్పటికీ, ఎన్నికల్లో అన్నాడిఎంకెకు ఎప్పుడూప్రయోజనం చేకూరలేదనీ, ఆ పొత్తు వల్ల బిజెపికి కూడా ఎలాంటి లాభం చేకూరలేదనీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుంది. జయలలిత కాలంలో 45శాతం ఉన్న ఓటువాటా తర్వాత గణనీయంగా పడిపోయింది. 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి-అన్నాడిఎంకె కూటమి డిఎంకె చేతిలో చిత్తుగా ఓడిపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడిఎంకె 37 సీట్లనుంచి ఒకస్థానానికి, అసెంబ్లీ ఎన్నికల్లో 136నుంచి 75 సీట్లకు దిగజారింది. బిజెపి కనీసం ఉనికినికూడా చాటుకోలేకపోయింది. ఇటువంటి ఎన్నికల రికార్డు ఉన్నప్పటికి, ఇటీవల అమిత్‌షా పళనిసామిని ఢిల్లీ పిలిపించుకొని తమకు కనీసం 50శాతం సీట్లు కావాలని అడిగారనీ, దానికి పళనిసామి అంగీకరించకపోవడం వల్లనే రెండు పార్టీలమధ్య పొత్తుకు విఘాతం కలిగిందని కూడా తెలుస్తోంది. ఎన్డీయె నుంచి అన్నాడిఎంకె బయటకు రావడంతో దక్షిణాది ఐదు రాష్ట్రాలలో బిజెపికి ఒక్క మిత్రపక్షం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కొద్దిరోజుల క్రితం కర్ణాటకకు చెందిన జెడిఎస్ ఎన్డీయె కూటమిలోకి వెళ్తున్నట్లు ప్రకటించింది కానీ, ఆ విషయంలో కూడా విభిన్నమైన ప్రకటనలు వినబడుతున్నాయి. ఎన్నికలు వచ్చేలోగా ఎవరు ఎటు మొగ్గినా, బిజెపికి మాత్రం ఆశాజనకమైన పరిస్థితులు లేవనే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్ణాటకలో అధికారం కోల్పోయిన తర్వాత బిజెపి పరిస్థితి దక్షిణాదిలో అగమ్యగోచరంగానే మారింది. పూనర్వైభవానికి ఆ పార్టీ ఎలాంటి వ్యూహరచిస్తుందో చూడాలి. ●



రెండాకులు

# ఇమ్రాన్‌ను వెంటాడుతున్న 'ఉగ్ర'కేసుల చిట్టా!

పాకిస్థాన్


**గన్ని మోహన్**

దాయాది దేశంలో ప్రతీకార రాజకీయ కుట్రలు పెరుగుతున్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై జీవితకాలం వేటువేసేందుకు సంకీర్ణ కూటమి రాజకీయాలు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వహోదాలో వచ్చిన బహుమతుల కేసు ఆయన్ను వెంటాడుతోంది. అదేవిధంగా గత మేనెల 9వ తేదీ జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసు ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చింది. సుమారుగా దేశద్రోహం, ప్రభుత్వ రహస్యాలు లీక్‌చేయడం వంటి తీవ్రస్థాయి ఆరోపణలున్న కేసులతోసహా మొత్తం 180కిపైగా కేసులు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలో ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఆయన పార్టీ పిటిఐకి చెందిన పలువురు నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఒక కేసు ఇపుడు తెరపైకి తెచ్చారు. అవినీతికి కేసులో ఇప్పటికే ఖాన్ అరెస్టు అయిన తర్వాత పంజాబ్‌ప్రాదేశికంలో జరిగిన హింసాకాండపై దర్యాప్తుచేసేందుకు సంయుక్త విచారణ టీమ్ ఏర్పాటుచేసారు. ఆపరేషన్స్ డిఐజి ఇమ్రాన్ కిశ్వర్ ఆధ్వర్యంలో ఈ విచారణలో వందలాదిమంది కార్మికులపై ఛార్జీషీట్లు కూడా దాఖలుపరిచారు. ఉగ్రవాదనిరోధక చట్టంపరిధిలో వీరందరిపైనా కేసులు నమోదుచేయడంతో ఇపుడు ఒక కేసునుంచి బయటకు వస్తే మరో కేసు ఇమ్రాన్‌ను వెంటాడుతోందని స్పష్టం అవుతోంది. ఇమ్రాన్‌తోపాటు 900 మందికిపైగా ఆయన పిటిఐ పార్టీ నాయకులు ఈ నిరసనర్యాలీలో హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. 400కిపైగా విడియోలును సాక్ష్యంగా చూపిస్తున్నారు. అలాగే ఉద్రేకపూరితంగా పిటిఐ ఛైర్మన్ చేసిన ప్రసంగాలను కూడా ఈ నివేదికలో పొందుపరిచారు. పార్టీ కార్యకర్తలు మిలిటరీ స్థావరాలు, కంటోన్మెంట్ ప్రాంతంలోని రక్షణరంగ స్థావరాలపైనా దాడులకు దిగడం వెనుక వ్యూహాత్మక కుట్ర ఉందని, అందుకు పార్టీ అధినేత ఇమ్రాన్ ప్రధాన సూత్రధారి అని తేల్చారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ నివాసం జిన్నాహౌస్, అస్కరీ టవర్, షాద్‌మాన్ పోలీస్‌స్టేషన్ మరికొన్ని మిలిటరీ స్థావరాలపై దాడులుచేసారు. ఉగ్రవాద నిరోధక చట్టంపరిదిలో మొత్తం 14 కేసులునమోదయ్యాయి. వాటిలో 12 కేసుల్లోనే ఇమ్రాన్ ఆయన పార్టీకీలక నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని తేలింది. ఇమ్రాన్ సన్నిహితులపైనే ఎక్కువ కేసులున్నాయి. వీటన్నింటినీ పరిశీలిస్తే రాజకీయంగా ఇక ఇమ్రాన్ భవిష్యత్తు పూర్తి అంధకారంలోని నెట్టివేయబడుతోందని తెలుస్తోంది. డిజిటల్ సాక్ష్యాలతోపాటు మౌఖిక సందేశాలున్న రికార్డులను ఈ సిట్‌బృందం ఉగ్రవాద కేసుల విచారణ కోర్టుకుఅందచేసింది. కేంద్ర, ప్రాదేశిక, స్థానికనాయకత్వాల అండతో ఇమ్రాన్‌ఖాన్ ఈ హింసనుప్రేరేపించారని, పౌరయుద్ధంవైపు పాకిస్థాన్‌ను తీసుకువెళ్లేవిధంగా ఇమ్రాన్ కుట్రలుచేసారని జెఐటి(జిట్) నివేదికలో వివరించింది. బోగస్, స్వీయసృష్టి చేసిన కథనాలను విస్తృత వ్యాప్తిచేయడంద్వారా ప్రజలను రెచ్చగొట్టిమిలిటరీ స్థావరాలపైదాడులు చేయించారని ఆరోపించారు. పారామిలిటరీ రేంజర్స్ గత మేనెల 9వతేదీ ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంతోనే ఈ భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. దజన్లకొద్దీ మిలిటరీ భవనాలు, ప్రభుత్వ భవనాలు విధ్వంసానికి గురయ్యాయి. రావల్పిండిలోని ఆర్మీకేంద్ర కార్యాలయం కూడా ఈదాడులకు గురైంది. ఫైసలాబాద్‌లోని నిఘా విభాగం కేంద్రక ఆర్యాలయం ఐఎస్ఐభవన్‌కూడా ఉంది. ఈదాడులు, నిరసనలకు సంబంధించి పోలీసులు పదివేలమందికిపైగా కార్యకర్తలను అరెస్టులు చేసారు. వీరిలో వందమందిపై ఆర్మీచట్టంప్రయోగించారు. దాడులకు సూత్రధారి తానే అని జిట్‌అభియోగాలు నమోదుచేయడంపై ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. గతఏడాది ఏప్రిల్‌వరకూ ప్రధాన మంత్రిగా కొనసాగిన ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రస్తుత సంకీర్ణప్రభుత్వం 180కేసుల వరకూ నమోదుచేసింది. వాటిలో ఎక్కువభాగం మే 9వ తేదీ సంఘటనలకు సంబంధించినవే ఉన్నాయి. తోషాఖానా కేసులో ఇస్లా మాబాద్ హైకోర్టు దోషిగా తేలినతర్వాత ఆగస్టునుంచి నిర్బంధంలో ఉన్న ఇమ్రాన్‌ఖాన్‌కు విధించిన జైలుశిక్షను తాత్కాలికంగా నిలిపివేసింది. దీనితో ఆయనకు ఉపశమనం లభించినా సైఫర్‌కేసుకు సంబంధించి ఖాన్ ప్రస్తుతం అదియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మొత్తంకేసులన్నీ విచారణకువస్తే ఇమ్రాన్ జీవితకాలంమొత్తం కోర్టుకేసులతోనే నడిచిపోతుంది. పైగా ఎక్కువశాతం అవినీతికి సంబంధించిన కేసులే ఉన్నాయి. దీనితో ఇమ్రాన్‌రాజకీయ భవిష్యత్తు మొత్తం పూర్తిగా విచ్ఛిన్నంచేసినట్లవుతుంది. ప్రస్తుత సంకీర్ణంలోని ప్రధాన పార్టీలు ఇమ్రాన్ రాజకీయ ప్రతిబంధకాలుగా ఉన్నవికూడా రెండేరెండు అని చెప్పాలి. ఒక మాజీప్రధాని నవాజ్‌షరీఫ్ పార్టీ అయితే మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో స్థాపించిన పీపుల్స్ పార్టీ కూడా మరోటి. ఈ రెండింటినుంచే ఎప్పుడూ ఇమ్రాన్ రాజకీయప్రతికూలతలు, సవాళ్లను ఎదుర్కొన్నారు. ఎందుకంటే ఆరెండు పార్టీలనేతలను కూడా ప్రస్తుతం ఇమ్రాన్‌పై నమోదుచేసిన తరహాలోనే కేసులు నమోదై ఎన్నికల్లో పోటీకిఅనర్హత వేటుతోపాటు జీవితకాల శిక్షలు వంటివి వేసేంతవరకూ రాజకీయవ్యూహాలునడిపించారన్నది నిర్వివాదాంశం. గతప్రభు త్వాధినేతలపై మిలిటరీ వత్తాసుతో నడిపించిన వేధిం పులే ఇపుడు ఇమ్రాన్‌కు ప్రతిబంధకంగా మారాయి. నవాజ్‌షరీఫ్ సోదరుడు ప్రస్తుతప్రధాని షెహబాజ్‌షరీఫ్ తన సోదరుడినిఇప్పటికే లండన్‌నుంచి పాక్‌కురప్పించేవ్యూహాలు అమలుచేస్తున్నారు. అంతకంటే ముఖ్యంగా రాజకీయంగా తనకు ఎదురేలేదని నిరూ పించుకునేదిశగా ఈరెండు పార్టీలుఉమ్మడి కార్యాచరణను అమలుచేస్తున్నాయనడానికి ప్రస్తుతం ఇమ్రాన్‌ను వెంటాడుతున్న కేసులే నిదర్శనం అనిచెప్పాల్సిందే. ఈ కేసులవిచారణ పూర్తయితేనేకానీ ఇమ్రాన్ భవిష్యత్తుపై కమ్ముకున్న నీలినీడలు తొలగిపోవన్నది జగమెరిగిన సత్యం. ●



ఇమ్రాన్‌ఖాన్

# జీవితానుభవాలసారం వృద్ధతరం



సుంకవల్లి సత్తిరాజు

నడుస్తున్న చరిత్రలో వృద్ధాప్యానిది ఒక విషాద గేయం. ఒకప్పుడు వృద్ధాప్యానికి ఒక గౌరవం ఉండేది. ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. వృద్ధాప్యం అంటే నెరసిన జుట్టు, ముడతలుపడిన శరీరంకాదు. వృద్ధాప్యమంటే ఒక సుదీర్ఘ అనుభవాల సౌధం. అలాంటి అనుభవాల సౌధాన్ని కడదాకా పదిలంగా కాపాడుకోవడం కనీస మానవత్వం. ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో కని పెంచి, పెద్ద చేసిన పెద్దరికం నేటి ఆధునికంలో అగచాట్లు పడుతున్నది. నడక నేర్పిన నాటితరం నడత చెడిన నేటితరం చేతిలో వంచనకు గురై అలమటిస్తున్నది. తపించిన మనసు, శ్రమించిన కాయం కొరగానిదై కాలగర్భంలో కలిసే జీవన సంధ్యా సమయంలో ప్రశాంతతకు నోచుకోక, మనశ్శాంతికరవై ఆవేదనతో కృంగి, అరణ్యరోదనతో అస్తమించడం అత్యంత ఘోరం. బాధల బరువులను మోసి, కష్టాల సంద్రాన్ని కన్నీళ్లతో ఎదురీది, బాధ్యతలతో నిండిన జీవన వేదంలో తుది దశ దుర్భరంగా సాగడం, నిరాశా నిస్పృహలతో అంతిమశ్వాస వదిలే ఆఖరి ఘడియల్లో సైతం అక్కరకు రాని వారికోసం ఎదురు చూపులు చూసి, హృదయం చెమర్చి, అనాథల్లా అస్తమించడం నేటి మన సమాజంలో చోటు చేసుకుంటున్న వికృత పరిణామాలకు అద్దంపడుతున్నది. స్వేదంతో తనువంతా తడిసి, రక్తమాంసాలనే మూలధనంగా వెచ్చించి, ఎముకల గూడైనా చలించక తపించి, కూటికోసం, గూటి కోసం, బిడ్డల అవసరాల కోసం అహరహం శ్రమించిన త్యాగమూర్తులను ఆదుకునే దిక్కులేక వృద్ధాప్యంలో అస్థిపంజరాల్లా, జీవచ్ఛవల్లా కొట్టుమిట్టాడుతున్నారు. గుక్కెడు గంజికోసం పోరాడుతున్నారు. కొంత మంది గత్యంతరం లేని పరిస్థితుల్లో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. పిడికిలంత గుండెకు చిటికెడంత ఆత్మీయస్పర్శ కోసం అలమటిస్తున్నారు. అయినా అది నిరాశగానే మిగిలిపోతున్నది. కలలో సైతం దొరకని అప్యాయత కోసం ఇలలోపడే తాపత్రయం వర్ణనాతీతంగా ఉంటున్నది. బతుకుబండిని లాగి, అలసి సొలసి తనకంటూ ఏమీ మిగుల్చుకోక, ఉన్నదంతా ఊడ్చిపెట్టి, అయోమయంగా దిక్కులు చూస్తే జాలిపడే వారెవ్వరు? ఆదుకునే వారెవ్వరు? నిరాదరణతో పగిలిన అద్దం లాంటి హృదయంలో గతకాలపు జ్ఞాపకాల ప్రతిబింబాలు గుండెను పిండేస్తుంటే ఇది మానవత్వానికే మాయనిమచ్చ. దయా దాక్షిణ్యాలు కరవైన వర్త మానంలో వృద్ధుల కన్నీటి గాథలు చరిత్రకు బరవైన అధ్యాయాలుగా మిగిలిపోతున్నాయి. శిథిలమైన శరీరంతో జవసత్వాలుడిగి, కర్రబోటుతో వృద్ధాప్యపు బోటు నీడ్చే జన్మప్రదాతలకు జానెడు నెలవే కరవైపోతున్నది. వృద్ధాప్యమే బరువైపోతున్నది. తుదిదశ లో గుండె నిబ్బరమే కోల్పోయి. గుండె ఆగిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. గుండెల్లో పెట్టుకుని పెంచిన బిడ్డలు పెరిగి పెద్దవారై, గుండెలపై తన్నుతుంటే వృద్ధాప్యం ఈసురోమని ఏడుస్తున్న నేపథ్యంలో మనసులేని మనుషులలోకం మారాలని ఆశించడం కూడా అత్యాశే కాగలదు. మారుతున్న కాలంలో కరుణ కరవై, కష్టాలే శరణ్యమని శాసిస్తే ఆ శాసనమే వృద్ధులపాలిట శిలా శాసనంలా మారింది. కలలన్నీ కన్నీరై, కనుల వెంట ధారలా ప్రవహిస్తుంటే కనికరం లేని వర్తమానం కళ్లప్పగించి చూస్తుంటే, వయోభారం వెంటాడి, వేధిస్తే గతకాలపు కష్టమంతా గతించిన చరిత్రలా పునరావలోకానికి కాని పట్టెడు మెతుకులకు కొరగాకుండాపోతున్నది. ప్రత్యక్ష నరకంచూపిస్తున్న ఆధునిక నాగరికత్వంలో వృద్ధుల ఆవేదనలు అరణ్యరోదనలా మారుతున్నాయి. జీవితపు చివరి మజిలీ వృద్ధాప్యం. ఎన్నో కష్టాల కడగండ్లను అధిగమించి ఎన్నో బాధ్యతలు నెరవేర్చి, తమ సంతానాన్ని ఉన్నత స్థితికి తెచ్చి, అలసిసొలసి ఆఖరి మజిలీ చేరుకున్న తరుణంలో తమ సంతానానికి బరువై ఆలనా, పాలనా కరవై ఆదరణ పూజ్యమై జీవచ్ఛవల్లా అంతిమశ్వాస కోసంఎదురుచూస్తున్న వృద్ధతరం అంతులేని వెతలు చెప్పనలవి కాదు. ఇది పూర్వజన్మ ఫలమో, ఈ జన్మ కర్మమో అనుకోవడం పొరపాటు. కరెన్సీకట్టలకు దాసోహమై, నైతిక విలువలు విసర్జించి నయవంచన చేసి, వృద్ధులను, అనాధలుగా వదిలేస్తున్న నేటి సమాజంలోని ఘోరకృత్యాలకు



మరో కోణం వంచింపబడుతున్న వృద్ధాప్యం. అకారణ మృత్యువు దాపురించి, అర్ధాంతరంగా తనువు చాలించకపోతే తప్ప జన్మించిన ప్రతి ఒక్కరూ వృద్ధాప్యమనే జీవిత చివరి దశను స్పృశించక తప్పదు. ఉడుకు రక్తంతో మిడిసిపడుతూ, యవ్వనంలో గర్వంతో ఎగిసిపడే వారంతా ఏదో ఒకనాటికి వృద్ధాప్యపు అంచుకు చేరక తప్పదు. గర్వభంగం పొందక తప్పదు. అయితే భావిగతులను ఊహించక ఇదే శాశ్వతమని భ్రమించి, కనిపెంచిన తల్లిదండ్రులను ఈసడించుకుని, వృద్ధాప్యంలో వారిని నడిరోడ్లపై గెంటడం, వృద్ధాశ్రమాలకు అంకితమవ్వడం నడుస్తున్న చరిత్రలోమరో అమానవీయ అధ్యాయానికి శ్రీకారం పలకడమే కాగలదు. పెంపుడు కుక్కలకిచ్చే ప్రాధాన్యత కని పెంచిన తల్లిదండ్రులకు లేకపోవడం అత్యంత దారుణమైన మానసిక దారిద్ర్యం నుంచి పుట్టిన రుగ్మతగా భావించకతప్పదు. ఆకలితో అలమటిస్తున్న వృద్ధులకు ఈసడింపులతో ఎంగిలి మెతుకులు వేస్తూ తిట్ల దండకంతో నిత్య నరకాన్ని చవిచూపిస్తున్న నేటితరం ధోరణి అత్యంత జుగుప్సాకరం. అయితే ఈ విశ్లేషణ కేవలం తల్లిదండ్రులను పట్టించుకోని వారికి మాత్రమే వర్తిస్తుంది. వృద్ధతరాన్ని నిర్లక్ష్యంచేస్తూ, మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తున్న అమానుషత్వం పోవాలి. మానవత్వం వెల్లివిరియాలి. వృద్ధులను గౌరవభావంతో చూడాలి. వృద్ధ అనుభవ సారాంశాన్ని అనుభవ రాహిత్యంతో తృణీకరిస్తున్న వర్తమాన అనాగరిక, అనైతిక పోకడలను అరికట్టాలి. వృద్ధుల సంక్షేమంకోసం వారుపడుతున్న బాధలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి వృద్ధులను గౌరవించే లక్ష్యంతో ప్రతియేటా అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా పాటిస్తున్నది. సంవత్సరంలో ఒక రోజు లాంఛనంగా వృద్ధులను కృత్రిమంగా గౌరవించే సంస్కృతి మారాలి. వృద్ధులను గౌరవించాలనే నిజమైన ఆలోచన హృదయం నుండి పెల్లుబికాలి. వృద్ధులు అనుభవాలకు గుర్తులు. వృద్ధులు రేపటి చరిత్రకు నేటి సజీవ సాక్ష్యాలు. జీవిత సారాంశాన్ని ఒడిసి పట్టుకుని, భావి తరాలకు వారసత్వ సంపదగా మిగిలే వృద్ధుల సుదీర్ఘ జీవిత అనుభవ సారాంశం వెలకట్టలేనిది. ఎలా జీవించాలో, ఎలా జీవిస్తే ఈ సమాజం హర్షిస్తుందో తెలియచెప్పే వృద్ధతరం పెద్దరికానికి ప్రతిరూపం. అలాంటి పెద్దలను అవసాన దశలో వదిలించుకోవడానికి ప్రయత్నించడం అత్యంత అమానుషం. భారతదేశంలో 2021లో జరగవలసిన జనగణన జరగలేదు. కాబట్టి వృద్ధుల గురించిన గణాంకాల్లో స్పష్టత లేదు. అయితే యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్, ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ నివేదిక ప్రకారం భారతదేశంలో 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల సంఖ్య సుమారు 14కోట్లు. వృద్ధులసంఖ్యమొత్తం జనాభాలో 10.5 శాతం. 2050 నాటికి వృద్ధుల జనాభా 34 కోట్లకు చేరుతుందని అంచనా. వృద్ధులనుభారంగా భావించి వదిలేస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో ఇంతమంది వృద్ధుల అవసరాలను వృద్ధాశ్రమాలు ఎలాతీర్చగలవు. ప్రస్తుతం భారతదేశంలో ఆరువేలకుపైగా వృద్ధాశ్రమాలున్నాయి. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వృద్ధులు పడుతున్న కష్టాలు బాధాకరంగా ఉంటున్నాయి. మనదేశంలో గతంలో పెద్దలను గౌరవించి, అవసానదశలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే సంస్కృతి ఉండేది. అయితే ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు భారతదేశాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ పిల్లలను ఇంటి వాతావరణానికి దూరంగా పెంచుతున్నారు. అప్యాయతలకు దూరంగా పెరిగిన పిల్లలకు తల్లిదండ్రులు పరాయివారుగా అగుపిస్తున్నారు. చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలపేరుతో ఎక్కడో స్థిరపడిపోయి, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదు. పెళ్లిళ్లయ్యాక ప్రైవసీ పేరుతో వేరుకాపురాలు పెట్టి, అవసాన దశలో అగచాట్లుపడుతున్న పెద్దల ఆలనాపాలనా గాలికి వదిలేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? తప్పెవరిది? శిక్ష ఎవరికి? దీనిపై క్లుప్తమైన విశ్లేషణ జరగాలి. గతంలో భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మనుగడలో ఉండేది. కుటుంబంలో ఎలాంటి సమస్యఎదురైనా ఆ కుటుంబంలోని పెద్దలు ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించేవారు. నాటి పెద్దలమాటనుగౌరవించడంవలన ఎలాంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణం నెలకొని ఉండేది. రానురాను నేటిసమాజంలో వేగవంతమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. వృద్ధులను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలి. కనిపెంచిన వారిని కడదశలో కష్టాలపాలు చేసే కఠినత్వం విడనాడాలి. చదువులు సంస్కారాన్నినేర్పాలి. వృద్ధాప్యంలో వదిలేసే విలువలు లేని వ్యక్తులను సంస్కరించాలి. ●

# న్యూయార్క్ నగరాన్ని ముంచెత్తిన వరదలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ అతలాకుతలమైంది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలతో పాటు వీధులన్నీ నీటమునిగాయి. అక్కడి డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో నీరు మొత్తం రోడ్లపైకి చేరడంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాల్లో



ఒకటిగానే కాక ఆర్థిక రాజధాని కానీ అక్కడ ఓ మోస్తు వర్షం కురిసినా మహానగరం కాస్త ముణిగిపోవడం తలపిస్తుంది. నిన్నరాత్రి కురిసిన వానకు న్యూయార్క్ పరిస్థితి దాదాపుగా ఇలాగే మారింది. ఒకపక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు మరోపక్క ముంచుకొస్తున్న వరదలు అక్కడి ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఇక అక్కడి రహదారుల్లో దృశ్యాలను చూస్తే ఇది న్యూయార్క్ నగరమేనా అనిపించక మానదు. వరదనీటి మధ్యలో నిలిచిపోయిన కారు నుంచి ప్రయాణికుడిని భుజాన మోసుకుంటూ బయటకు తీసుకొచ్చారు. వరద ప్రభావానికి నగర వీధులు కొలనులు తలపిస్తున్నాయి. వరదనీటిలో ముందుకెళుతున్న బస్సులోకి నీళ్లు ప్రవాహంలా వస్తున్నాయి. విరామం లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరవాసులంతా ఇంటికే పరిమితమయ్యారు. ఎవరైనా బయటకు వెళ్లాలంటే నడుము లోతు వరకు చేరిన నీటిలో ఎదురీదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫైన వాన, కింద వరద. మధ్యలో న్యూయార్క్ నగర పరిస్థితి అద్దం పడుతూ సోషల్ మీడియాలో వీడియోలు తెగ వాల్ చేస్తున్నాయి. స్థానిక వాతావరణ శాఖ కూడా అత్యవసరమైతే తప్ప ఎవరినీ బయటకు రావద్దని హెచ్చరించింది. ఎయిర్‌పోర్టులు, సబ్‌వేలు, రైల్వేస్టేషన్ల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. అడుగువేయడానికి కూడా లేకుండా ఎక్కడికక్కడ నీరు చేరింది. అక్కడి మెట్లపై నీరు ప్రవాహం చూస్తే అవేవో జలపాతాలను చూసిన భావన కలుగుతోందని ఇంతగా అభివృద్ధి చెందిన దేశంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని ఈ వీడియోలను చూసిన నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# రెండువేల కరెన్సీనోట్ల మార్పిడి గడువు పెంపు



## ఆర్బీఐ ప్రాంతీయకార్యాలయాల్లోను అనుమతి
## ఏడవ తేదీ వరకూ మాత్రమే మార్పిడికి వెసులుబాటు

**ముంబయి, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా రెండువేల రూపాయల కరెన్సీనోట్లు మార్పిడి గడువును రిజర్వుబ్యాంకు పొడిగించింది. అక్టోబరు ఏడవ తేదీవరకూ ఈనోట్లను మార్పిడిచేసుకోవడం, లేదా బ్యాంకుఖాతాల్లో డిపాజిట్‌చేసుకోవచ్చని వెల్లడించింది. ఈమేరకు శనివారం మార్గదర్శకాలు జారీచేసింది. ఎక్కువ డినామినేషన్ ఉన్న ఈనోట్లను ఆర్‌బిఐకి చెందిన 19 శాఖల్లోను మార్పిడిచేసుకోవచ్చని, అయితే సమీపంలోని వాణిజ్యబ్యాంకుల్లో మాత్రం నోట్లమార్పిడిని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. నిర్దిష్టమైన గడువు తేదీ ముగుస్తున్నందున మరింతగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. ఈనెల ఏడవ తేదీవరకూ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనే మార్పిడి ఉంటుందని సూచించింది. ఇకపై 2వేల నోట్లు రద్దవుతాయని కూడా స్పష్టంచేసింది. గరిష్టంగా 20వేల రూపాయలవరకూమాత్రమే బ్యాంకుల్లో మార్పిడిచేసుకోవచ్చని తెలిపింది. అయితే డిపాజిట్లకు మాత్రం ఎలాంటి పరిమితులు లేవని, ఎన్ని నోట్లతో అయినా డిపాజిట్‌చేసుకోవచ్చని వివరించింది. వ్యక్తులు, సంస్థలు, కార్యాలయాలు వంటివికూడా రరెండువేల రూపాయల నోట్లను ఇండియా పోస్ట్‌ద్వారా కూడా పంపించుకోవచ్చు. వీటిని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో ఎక్కడయినా మార్చుకోవచ్చు లేదా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాలనుంచి జమ అవుతాయన్నారు. ఇప్పటివరకూ 96శాతం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు జమ అయ్యాయని ఆర్బీఐ తెలిపింది. కోర్టులు, దర్యాప్తు ఏజెన్సీలు, ప్రభుత్వశాఖలు లేదా ఇతర ప్రభుత్వ అథారిటీ, దర్యాప్తు చేస్తున్న విభాగాలు కూడా ఈ మొత్తాలను 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో జమచేయాలని ఎలాంటి పరిమితులు, ఆంక్షలు లేవని వివరించింది. ఇప్పటివరకూ ఆర్బీఐకి 3.56 లక్షలకోట్ల రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు చెలామణిలో ఉంటే ఇప్పటివరకూ 3.42 లక్షలకోట్లు జమ అయ్యాయని, కేవలం 0.14 లక్షలకోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నట్లు తెలిపింది. దీన్నిబట్టిచూస్తే 96శాతం 2వేల రూపాయలనోట్లు తిరిగి బ్యాంకు శాఖల్లో జమ అయినట్లు ఆర్బీఐ వివరించింది. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రం తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ బ్యాంకునోట్ల మార్పిడి ఉంటుందని ఈ సౌకర్యం అమలులో ఉంటుందని వివరించింది. నోట్ల ప్రకాశనలో భాగంగా ఆర్బీఐ రెండువేల రూపాయలను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మేనెల 19వ తేదీ ప్రకటించింది. సెప్టెంబరు 30వరకూ గడువునుప్రకటించి తర్వాత అందుతున్న విజ్ఞప్తులమేరకు ఏడవ తేదీవరకూ పాక్షికంగా పొడిగించింది. ఈ ఎక్కువ డినామినేషన్ కలిగిన నోట్లు లావాదేవీల్లో ఉపయోగించడంలేదని, అందువల్ల వీటి ఉత్పత్తి వ్యయంకంటే చెలామణి తక్కువ ఉన్నందున వాటిని రద్దుచేసేందుకు నిర్ణయించింది. ఇతర డినామినేషన్ల నోట్లు అన్నీ చెలామణిలోనే ఉంటాయని వివరించింది. 2016 నోట్ల రద్దు తర్వాత కరెన్సీ కొరతను అధిగమించేందుకుగాను రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణిలోకి తెచ్చిందని ఆనాడు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. కరెన్సీ పర్యవేక్షణ చర్యల్లో భాగంగా వీటిని అమలుచేస్తున్నట్లు తెలిపారు.

## ముగిసిన పంజాబ్ రైతుల మూడు రోజుల రైల్‌రోకో ఆందోళన

**ఛండీఘర్, సెప్టెంబరు 30:** పంజాబ్ రైతులు మూడురోజులపాటు నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రైల్‌రోకో ఆందోళనను శనివారం ముగించారు. ఈ మూడురోజుల ఆందోళన కారణంగా పంజాబ్, హర్యానాల్లో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. తద్వారా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కేంద్రానికి వ్యతిరేకంగా రైతు సంఘాల నాయకులు తమ డిమాండ్లు పరిష్కరించాలని పట్టుబడుతూ ఆందోళనకు దిగారు. వీటిలో



గిట్టుబాటుధరకు చట్టబద్ధత కల్పించాలని, అలాగే ఢిల్లీ సరిహద్దుల్లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత హామీని అమలుచేయాలని, వరదలకు నష్టపోయిన రైతులకు రుణాలు మాఫీచేయాలని కోరారు. గురువారంప్రారంభం అయిన ఈ ఆందోళన రైల్వేరాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. కొన్ని రైళ్లను రద్దుచేసి, మరికొన్నింటిని రూటు మార్చారు. మరికొన్నింటిని పాక్షికంగా మాత్రమే నడిపారు. మొత్తం 581 ప్యాసింజర్‌రైళ్లు, 17 గూడ్స్‌రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. మొత్తం 376 రైళ్లు రద్దయ్యాయి. 89 రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి. 46 రైళ్లు కొద్దిదూరం మాత్రమే నడిపారు. 70 రైళ్లను పాక్షికంగా రూట్లు మార్చేసారు. ఫరీద్‌కోట్, సామ్రాలా,మోగా, హోషియార్ పూరన, గురుదాసపూర్, జలంధర్, తరన్‌తరన్, సంగ్రూర్, పాటియాలా, ఫిరోజ్‌పూర్, భటిండా, అమృత్‌సర్ ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లలో ఈ ఆందోళనలు జరిగాయి. అంబాలా, ఫిరోజ్‌పూర్ రైల్వే డివిజన్లలో ఈ రైళ్ల రద్దు ఆందోళన తీవ్ర ఆటంకాలు, నష్టాలను కలిగించింది.

# 3 నెలల్లో 4 విజయాలు మోడీ భాయ్‌తోనే సాధ్యం

## ప్రధానిపై హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

**గాంధీనగర్, సెప్టెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పొగడ్తల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల వ్యవధిలో పార్లమెంట్ నూతన భవనం, చంద్రయాన్ 3, జి20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు నాలుగు



విజయాలు నమోదు చేశారని కొనియాడారు. ఇంకెవరికైనా అయితే 50 ఏళ్లు పట్టేదని అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్‌లో శనివారం నిర్వహించిన సభలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రధాని మోడీ పునరుజ్జీవనం పోశారని, శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని అమిత్‌షా అన్నారు. జి20 సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందేశాన్ని పంపారని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడుగుపెట్టడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర లిఃంచారన్నారు. ఇవన్నీ కేవలం 3 నెలల వ్యవధిలో పూర్తి చేశారని, ఇంకెవరికైనా ఇందులో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుందన్నారు.

# స్వామినాథన్‌కు కన్నీటి వీడ్కోలు

## చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**చెన్నై, సెప్టెంబరు 30:** హరిత విప్లవ పితా మహుడు, వ్యవ సాయ శాస్త్రవేత్త పరి శోధకులు ఎంఎస్ స్వామి నాథన్‌కు ఘనంగా తమిళ నాడు ప్రభుత్వం అంతిమ వీడ్కోలు పలికింది. శనివారం ప్రభుత్వ లాంఛ నాలతో ఆయన అంత్య క్రియలు నిర్వహించారు. రిజర్వు పోలీస్ దళం ఆయన మృతికి సంతాపసూచకంగా స్వామినాథన్ చితివద్ద గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనంచేసింది. బీసెంట్‌నగర్ విద్యుత్ స్మశాన వాటికలో ఆయన కుటుంబసభ్యుల పర్యవేక్షణలో స్వామినాథన్ అంత్యక్రియలు ముగిసాయి. 98ఏళ్ల వయసులో వృద్ధాప్యసమస్యలతో స్వామినాథన్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 1927 ఆగస్టు 7వ తేదీ జన్మించిన ఈ వ్యవసాయ పితామహుడు 98వ ఏట ఈనెల 28వ తేదీ చెన్నైలోని ఆయన నివాసంలోనే కన్నుమూసారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి శనివారం స్వామినాథన్ భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ముందురోజే అధికారిక లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళ కృషిచేసిన ఆయన యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరి అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు.

# వాగ్నార్ చీఫ్‌గా ట్రోషెవ్ నియామకం

**మాస్కో, సెప్టెంబరు 30:** కాంట్రాక్టుయుద్ధసైన్యం విభాగం వాగ్నార్‌గ్రూపు అధిపతి ప్రిగోజిన్ అనుమానాస్పద మృతి తర్వాత ఆ కిరాయి సైనిక దళ బాధ్యతలను అదే సేనలో కీలక విభాగం దళపతి అయిన ఆండ్రి ట్రెషెవ్‌కు అప్పగించారు. రష్యా అధినేత పుతిన్ ఈమేరకు ప్రకటించారు. రష్యా సైన్యంలో గతంలో అధికారిగా ఉన్న ట్రోషెవ్ 2014నుంచి వాగ్నర్‌గ్రూపులో ప్రధాన పాత్రలో ఉన్నాడు. వాగ్నర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో సిరియాలో పోరాట కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఆయనపై ఐరోపా సమాఖ్య ఆంక్షలుసైతం విధించిందివ. ఇకనుంచి ఉక్రెయిన్‌లో పోరా టంకొన సాగించే వాగ్నర్‌గ్రూపుదళాలకు నాయకత్వం వహించాలని ట్రోషెవ్‌ను పుతిన్ ఆదేశించినట్లు తేలింది.

తెలంగాణ ప్రభుత్వం
కోస్గి మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, నారాయణపేట జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr. E1/నిట్ నం. 97/కోస్గి మునిసిపాలిటీ/2023-24 తేది: 30.09.2023
పైన పేర్కొన్న నిట్ నం. ప్రకారం, కోస్గి మునిసిపల్ కమిషనర్ వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద PP 15వ FC 2023-24 (01 నం.) రూ.12.00 లక్షలతో టెండర్లు కోరుతున్నారు. వివరాలు ఈ క్రింది విధంగా. 1) మొత్తం పనుల సంఖ్య: 01 నం. యొక్క పని. (రీకాల్ టెండర్) 2) పనుల మొత్తం విలువ: రూ.12.00 లక్షలు. 3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 03.10.2023 ఉ.10.30గం. వద్ద 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 06.10.2023 ఉ.10.30గం. వద్ద 5) బిడ్ తెరుచు తేదీ: 06.10.2023 మ.12.30గం. వద్ద. 6) అధికారి పేరు, చిరునామా: కార్యాలయంలో సంప్రదించుటకు: మునిసిపల్ కమిషనర్, కోస్గి మునిసిపాలిటీ, కోస్గి. ఫోన్ నెం. 9701788528. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోస్గి: ఫోన్: 9866036562.
DIPR.No.7494-PP/CL/Advt/1/2023-24 తేది: 30.09.2023 సం/-. మునిసిపల్ కమిషనర్, కోస్గి మునిసిపాలిటీ.

# బిజెపి అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం

## మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎన్నికల హామీలు

**భోపాల్, సెప్టెంబరు 30:** రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఈ సారి తమ ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుందని హామీలు కుమ్మరించారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో చౌహాన్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్న కాంగ్రెస్ విమర్శలకు ధీటుగా శివరాజ్‌సింగ్ ఈ హామీలనుప్రకటించారు. రాష్ట్రప్రజల జీవన సమస్యలను తక్షణమే తొలగిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, దీనివల్ల నిరుద్యోగ సమస్య కట్టడిచేయగలుగుతామన్నారు. అలాగే వలసలను కూడా నివారించగలుగు తామన్నారు. స్వయం సహాయక బృందాలు, ఉదయమ్ క్రాంతియోజన లేదా ప్రభుత్వ ఉద్యోగం వీటిపరిధిలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం తప్పనిసరిగా అందుతుందన్నారు. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న ఆలిరాజ్‌పూర్‌జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు సేవ చేసేందుకు, మధ్యప్రదేశ్ పుడమితల్లికి మరిన్ని సేవలందించేందుకు ముఖ్యమంత్రిగా మళ్లీ తిరిగి వస్తామని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రచారప్రతినిది కెకెమిశ్రా మాత్రం ఇలాంటివన్నీ ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాయని ప్రచారంకోసం మాత్రమేనని ఎద్దేవా చేసారు. శివరాజ్‌సింగ్‌ప్రభుత్వం నిరుద్యోగసమస్యలను పెంచిందని, గడచిన 18 ఏళ్లలో నియామక ప్రక్రియలు లేవని ఆరోపించారు. ఇపుడు మరోసారి నిరుద్యోగ యువతను మోసంచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మధ్య ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబరులో నిర్వహించాల్సి ఉంది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) సమయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PV97GOL5125200, 5134356, 5141872, 5162364, 5159120, 5158673, 5242795, 5245316, 5253576, 5308423, 5304769. ఆర్మూర్ జీఎల్; PB56GOL5126067, 5133467, 5135770, 5219535, 5231642, 5232066, 5233183, 5256675, 5285771. బాన్స్‌వాడ కామరెడ్డీ జీఎల్; P55MGOL5132705, 5236302, 5297467. భద్రాచలం ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73GOL5152789, 5179276, 5200579, 5220764, 5255300. భోధన్ నాందేడ్ మైన్ రోడ్ జీఎల్; P90HGOL5126302, 5141742, 5161402, 5192637, 5202582, 5208089, 5220419, 5219760, 5244004, 5243009, 5247178, 5255880, 5252455, 5261943, 5271514, 5272728, 5286919, 5284924. భోంగీర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; P93HGOL5256774, 5284175. భూపాలపల్లి జయశంకర్ స్టాచ్యూ జీఎల్; PZ34GOL5135524, 5190452, 5194104, 5202994, 5241742. (14-10-23) గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; P4J7GOL5168571, 5255656, 5271852, 5284681. గజ్వేల్ పీడ్బేడ్ జీఎల్; P99CGOL5132302, 5275042. గోదావరిఖని కళ్యాణ్ నగర్ జీఎల్; P6W4GOL5192259, 5235909, 5251933, 5288990, 5306111. హాలియా; P96UGOL5126893, 5201403, 5262388, 5262677. హుస్నాబాద్ అక్కన్నపెట్ చౌరాస్తా జీఎల్; P59MGOL5191709. జగిత్యాల ధర్మపురి రోడ్ జీఎల్; PU61GOL5182270, 5286757. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PZ29GOL5188495, 5203176. కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; P71MGOL5121982, 5172223, 5172570, 5184196, 5189359, 5199638, 5202823, 5243121, 5242943, 5242676. (16-10-23) కామరెడ్డి జీఎల్; P86QGOL5121636, 5127653, 5135993, 5137809, 5136300, 5134704, 5136954, 5143808, 5145389, 5151448, 5151106, 5182612, 5189385, 5188451, 5219454, 5235664, 5245669, 5243934, 5246898, 5244766, 5246284, 5257248, 5263366, 5266981, 5287319, 5289979, 5304315, 5308747, 5308335. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; P565GOL5180235, 5191968, 5189836. ఖమ్మం జీఎల్; PB54GOL5170245, 5210840, 5217446, 5217507, 5264728, 5265107, 5306285, 5306156. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; P546GOL5121161, 5126084, 5168355, 5189258, 5189332, 5200108, 5232816, 5252776, 5271530, 5284634, 5296133, 5296873. కోరుట్ల; PV44GOL5287469, 5297706, 5304750. కొత్తగూడెం మధుర బస్తి జీఎల్; P7B6GOL5168495, 5238098, 5306704. మహబూబాబాద్ టీఎల్; P89HGOL5195099. (17-10-23) మంచిర్యాల; P544GOL5163370, 5162716, 5172976, 5199966, 5274800, 5306238. మణుగూరు అశోక్ నగర్ జీఎల్; P21QGOL5170686, 5181866, 5189811, 5262092, 5262634, 5284921. మెదక్ టీఎల్ బ్రాహ్మణ్ స్ట్రీట్ టిఎల్; P92HGOL5169444, 5221071, 5232771, 5263327, 5285070, 5294438. మిర్యాలగూడ; P7B7GOL5120789, 5126392, 5133605, 5153277, 5194902, 5208782, 5218858. నాగర్‌కర్నూల్; P21DGOL5159348, 5189427, 5188973, 5193835, 5200572. నల్గొండ; P558GOL5180754, 5232822, 5274212. నర్సంపేట జయ శ్రీ థియేటర్ జీఎల్; P23DGOL5142818. నిర్మల్ గంగా కాంప్లెక్ జీఎల్; PU60GOL5150240, 5170801, 5179627, 5190520, 5307045. నిజామాబాద్ జీఎల్; PB94GOL5122556, 5122467, 5145550, 5163472, 5221937, 5234407, 5257803, 5274225. నిజామాబాద్ వినాయక్ నగర్ జీఎల్; P561GOL5120603, 5140722, 5151405, 5159189, 5192918, 5203503, 5242148. (18-10-23): పటాన్‌చెరు; PY29GOL5232178. పెద్దపల్లె సుభాష్ నగర్ కామన్ రోడ్ జీఎల్; PZ33GOL5168389, 5181786, 5179923, 5192746, 5193413, 5204840. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; P91HGOL5149897, 5233683. సహదనగర్ వెంకటేశ్వర కాలోనీ జీఎల్; P22DGOL5195741, 5199897. సంగారెడ్డి; P4D3GOL5135420, 5162300, 5173590, 5172096, 5194159, 5194489, 5194576, 5194370, 5233794, 5286714, 5305144. సతుపల్లి సూపర్ మార్కెట్ జీఎల్; P94HGOL5132507, 5143795, 5172023, 5168211, 5169243, 5182310, 5188943, 5218183, 5246145, 5241689, 5286620, 5305664. శంషాబాద్; PY30GOL5120215, 5133157, 5190379, 5252607, 5273476. సిద్దిపేట్ మెదక్ రోడ్ జీఎల్; PU57GOL5124278, 5144880, 5243072, 5263040, 5271712, 5285353, 5284713. (20-10-23) వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PU55GOL5170031, 5263493. వరంగల్ జీఎల్; P04IGOL5121577, 5244131, 5251764, 5308522. వరంగల్ జీఎల్ రెండు; PB55GOL5189273, 5296570. వరంగల్ కేయూ క్రాస్ రోడ్ జీఎల్; P592GOL5135915, 5169069, 5190913, 5252687, 5305863. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; P20QGOL5171566, 5195475, 5200696, 5209224, 5217088, 5257830.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సైఫర్‌కేసులో ఇమ్రాన్, ఖురేషిలపై ఎఫ్ఐఎ ఛార్జిషీట్

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU వనపర్తి
టెండర్ ప్రకటన
నిట్ నం.12/2023-24, తేది: 29.09.2023.
పనుల సంఖ్య: (01). వనపర్తి జిల్లాలో 2 BHK పని యొక్క రిపేరు. మొత్తం ECV: 10.08 లక్షలు. టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tenders.telangana.gov.in పై 29.09.2023 నుండి 07.10.2023 వరకు అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలు కార్యాలయం నుండి పొందవచ్చును.
సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, PIU వనపర్తి
DIPR.No.1894-DP/CL/Advt/1/2023-24, తేది: 30.09.2023

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిలు సైఫర్‌కేసులో నిందితులుగా చేర్చినట్లు దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఎ వెల్లడించింది. అధికారిక రహస్యాలను బయటికి లీక్‌చేసారని అప్పట్లో ఇరువురిపైనా కేసులునమోదయ్యాయి. ఈకేసును సైఫర్ కేసుగా దర్యాప్తు సంస్థలు పేరుపెట్టాయి. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన ఛార్జిషీట్‌ను దాఖలుచేసింది. ప్రస్తుతం మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌తోపాటు ఆయన డిప్యూటి ఖురేషిని జైలులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచారు. ఇరువురిప్రమేయంపై విచారణచేసేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒక ప్రత్యేక అధికారిక రహస్యాల కేసుల విచారణకోర్టు ఏర్పాటుచేసింది. 70 ఏళ్ల ఇమ్రాన్ గతనెలలోనే అరెస్టు అయ్యారు. అధికారిక రహస్యాలను ఉద్దేశ్యపూర్వకంగానే లీక్‌చేసారని ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. గత ఏడాది మార్చినెలలో వాషింగ్టన్‌లో ఉన్న పాక్ దౌత్యకార్యాలయంనుంచి వీటిని లీక్‌చేసిందని అభియోగపత్రంలో నమోదుచేసింది. ఎఫ్ఐఎ విచారణకోర్టుకు పిటిషన్ దాఖలుచేస్తూ చట్టపరంగా ఇద్దరిపైనా చర్యలు తీసుకోవాలని వాదనలు వినిపించింది. పిటిఐ మాజీ ప్రధాన కార్యదర్శి అసద్ ఉమర్‌ను ఈ నిందితుల జాబితాలో చేర్చలేదు. మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి అజమ్‌ఖాన్‌ను మాత్రం సాక్షిగా ఎఫ్ఐఎ నమోదుచేసింది.

తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం (భూసేకరణ) యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా
(Declaration) డిక్లరేషన్ ప్రకటన
ప్రకటన నెం. G2/1525/22 తేది: 01.09.2023.
మెట్టు: 0.16 గుం.
సం/- డిప్యూటీ కలెక్టర్ (FAC), యూనిట్-1, నాగర్‌కర్నూల్ జిల్లా; సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్; సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్
DIPR.RO.NO: 677/LA/PP/Advt/Pub/2023-24


# విపత్తు బాధితులకు రూ.4500 కోట్ల ప్యాకేజి

## హిమాచల్ సిఎం సుఖ్వీందర్‌సుఖు

**సిమ్లా, సెప్టెంబరు 30:** రాష్ట్రంలో ఇటీవలికాలంలో వర్షాలవల్ల సంభవించిన విపత్తులకు నష్టపోయినన ప్రజలను ఆదుకునేందుకు వెయ్యికోట్లతో ఎంఎన్‌రేగా పథకంతోసహా 4500 కోట్లప్రత్యేక ప్యాకేజిని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తంప్యాకేజిలో 3500 కోట్లు విపత్తు బాధిత ప్రజలకు పంపిణీచేస్తారు. మరో వెయ్యికోట్ల రూపాయలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం కింద ప్రహరీ గోడల నిర్మాణానికి వినియోగించాలని ఆయన తెలిపారు. ఇళ్లు, వ్యవసాయం లేదా ఇతర రకాల భూమిలేదా పంటలు దెబ్బతిన్న బాధిత ప్రజలందరికీ ఆదాయపరిమితితో సంబంధం లేకుండాప్రత్యేక ప్యాకేజినుంచి సాయం అందుతుందన్నారు. 3500 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, 123 వేలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, సర్వీసుల తాత్కాలిక పునరుద్ధరణకోసం తమ ప్రభుత్వం ఇప్పటివరకూ 1850 కోట్లు తన సొంతనిధులనుంచి వెచ్చించిందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు తెలిపారు. మరో 1051 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. కేంద్రం విడుదలచేసిన 200 కోట్లు ఏమూలకు సరిపోదన్నారు. ఇళ్లుపూర్తిగా ధ్వంసం అయిన వారికి రాష్ట్రప్రభుత్వం కచ్చా, పక్కా ఇళ్లు అనే తేడాలేకుండా ఏడులక్షలకు పెంచిందని, సిమెంట్‌తోపాటు ఉచిత విద్యుత్ నీటి కనెక్షన్లుకూడా అందిస్తున్నట్లు తెలిపారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు నాలుగువేలనుంచి లక్షవరకూ, దుకాణాలు, దాబాలకు 6500 నుంచి లక్షవరకూ పరిహారం అందుతుంది. గోశాలలకు మూడువేలనుంచి 50వేలవరకూ సాయం అందించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇక వ్యవసాయం ఉద్యానవన పంటల నష్టా నికి హెక్టారుకు 3615 కోట్ల రూపాయలు 12.5 బిఘానుంచి బీగాకు పదివేలకు పరిహారం పెంచామన్నారు.

# మణిపూర్ హింసకు మైన్మార్, బంగ్లాదేశ్ లింకులు విదేశీ ఉగ్రసంస్థ సానుభూతిపరుడి అరెస్టు

**ఇంపాల్, సెప్టెంబరు 30:** మణిపూర్‌లోని కొండప్రాంత జిల్లా చురచాంద్‌పూర్‌లో ఒక ఉగ్ర అనుమానితుడిని అరెస్టుచేయడంతో రెండుదేశాలతో కలిసి ఈ ఉగ్రవాది కుట్రలు పన్నినట్లు జాతీయ దర్యాప్తుసంస్థ గుర్తించింది. నిందితుడికిమైన్మార్, బంగ్లాదేశ్‌లలో కూడా నెట్‌వర్క్ ఉందని మణిపూర్ సంక్షోభాన్ని సొమ్ముచేసుకునేందుకు ప్రత్యేకకుట్రలు పన్నుతున్నట్లు ఎన్ఐఎ అనుమానించింది. నిందితుడు సీమినిన్‌లున్ గాంగ్టే మైన్మార్, బంగ్లాదేశ్‌లలో పనిచేస్తున్న ఉగ్రసంస్థల్లో కార్యకర్తగా ఉన్నాడని, భారత్‌పై యుద్ధం ప్రకటించాలని, ఇలా మణిపూర్‌లో రేకెత్తిన అశాంతి ఉన్న ప్రాంతాల్లో మరింత హింసకు ఆజ్యం పోస్తూ ప్రజలకు నూరిపోస్తున్నట్లు తేలింది. గాంగ్టే గతజూన్ 22వ తేదీ



మణిపూర్‌లోని క్వాక్తాలో జరిగిన కారుబాంబు పేలుడు కేసులో ప్రధాన నిందితుడు. చిన్నపాటి వంతెనవద్ద పార్కుచేసి ఉంచిన స్కార్పియో ఎస్‌యువీ హఠాత్తుగా పేలిపోవడంతో హింస మరింతగా ప్రజ్వరిల్లింది. ఇలాంటి దుశ్చర్యలు కేవలం శిక్షణపొందిన ఉగ్రవాదులు మాత్రమే చేస్తారని భావించిన ఎన్ఐఎ ఆదిశగా దర్యాప్తుచేసి ఉగ్రవాదిని పట్టుకుంది.



ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను తీసుకుంటున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

## ఐఎస్ఓ గుర్తింపు దక్కించుకున్న ఉస్మానియా వర్సిటీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ ధృవీకరణ గుర్తింపు దక్కించుకుంది. ఆయా విభాగాల్లో అత్యున్నతమైన విధానాలు, కార్యకలాపాలు, మౌలిక వసతులకు ఐఎస్ఓ గుర్తింపు లభించింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాలుగు రోజుల పాటు రెండు దశల్లో గుర్తింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. హైవైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య నేతృత్వంలోని అనుభవజ్ఞులైన బృందాలు, 53 విభాగాలు, వివిధ పరిశోధనా కేంద్రాలు కార్యాలయాలు, 'సెల్'లలో విస్తృతంగా పర్యటించి ఆడిట్ నిర్వహించారు. 4రోజుల ఆడిట్ అనంతరం ఓ.యూ వివిధ విభాగాల్లో ఐఎస్ఓ గుర్తింపు సాధించింది. విద్య, పరిపాలన, పర్యావరణ సుస్థిరత, నాణ్యతా ప్రమాణాలలో శ్రేష్ఠతను కనబరిచి అంతర్జాతీయ గుర్తింపు దక్కించుకుంది. ఎనర్జీ, పచ్చదనం, పర్యావరణ ఆడిట్,నాణ్యతా ప్రమాణాలు, అకడమిక్ అండ్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్ విభాగాల్లో లభించిన ఎఐఒ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని ఓ.యూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మీనారాయణ అందుకున్నారు. ఆడిటింగ్ విజయవంతంగా నిర్వహించిన డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను సిబ్బందిని వైస్ ఛాన్స్‌లర్ అభినందించారు. ఓ.యూకు మరిన్ని గుర్తింపులు సాధించేలా కలసికట్టుగా కృషి చేయాలని సూచించారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్

## రేవంత్‌రెడ్డిని కలిసిన బద్రినాథ్‌యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బద్రినాథ్‌యాదవ్ బిఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఆయనతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సంప్రదింపులు జరిపారు. ఆయనకు సికింద్రాబాద్, కంటోన్మెంట్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. శనివారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని బద్రినాథ్‌యాదవ్ కలిశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్‌కుమార్‌యాదవ్, తోటకూర జంగయ్యయాదవ్‌లతో కలిసి రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లిన బద్రినాథ్‌యాదవ్, సనత్‌నగర్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. టికెట్ల కేటాయింపుపై అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, సర్వేల ఆధారంగా ఎంపిక ఉంటుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాగా, రెండు,మూడు రోజుల్లో బద్రినాథ్‌యాదవ్ కాంగ్రెస్‌లో చేరే అవకాశముంది. అనంతరం సనత్‌నగర్ నియోజకవర్గంలో బహిరంగసభ నిర్వహించాలని ఆయన భావిస్తున్నారు.

## తెలంగాణకు కర్ణాటక డబ్బు: మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కర్ణాటక నిధులను తీసుకుని వచ్చి తెలంగాణాలో ఎంత వెదజల్లినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరని, అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడే అవినీతికి తెరలేపిందని మంత్రి కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో నిధుల సమీకరణ కోసం బెంగుళూరు బిల్డర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్ను విధిస్తున్నదని విమర్శించారు. ప్రతి చదరపు అడుగకు రూ.500 చొప్పున రాజకీయ ఎన్నికల పన్ను విధించడం ప్రారంభించిందని ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, స్కాంల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు స్కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

## దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్ల స్కాంలీ'

### లిక్కర్ అమ్మితే తప్ప పాలన నడవడంలేదని కాగ్ కడిగేసింది

### హైదరాబాద్‌లో మాఫియా సామ్రాజ్యం నడిపిస్తున్న బిఆర్ఎస్

### 'ఎక్స్' వేదికపై టిపిసిసి ఛీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** కెటిఆర్ పక్క రాష్ట్రంపై నీ గాలి మాటలను కాసేపు పక్కన బెట్టి తెలంగాణలో దళితబంధులో 30శాతం కమీషన్ దండుకుంటున్న 'కల్వకుంట్లస్కాంలీ' గురించి చెప్పు అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ 'ఎక్స్' వేదికపై చేశారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలను చూసి తండ్రికి చలి జ్వరం పట్టుకుంటే కొడుకేమో పూర్తిగా మతి తప్పినట్టుగా మాట్లాడుతున్నాడు. నిండా అవినీతిలో మునిగి నిద్రలో కూడా కమీషన్ల గురించే కలవరించే కెసిఆర్,కెటిఆర్‌లు కాంగ్రెస్ గురించి మాట్లాడేది? అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో మీ చెల్లి రూ.300 కోట్లు వెనుకేసిందని దేశం అంతా చెప్పుకుంటున్నారని ఆ మాటలు కూడా ఎక్స్ వేదికపై కెటిఆర్ ట్వీట్ చేయాలని హితవు చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం నీవల్లకాదు నీ అయ్య వల్లకాదు. అధికారంలోకి వచ్చాకా తెలంగాణలో ఎన్ని భూములు అమ్ముకున్నారో, ఎన్ని ఎకరాలు రియల్ ఎస్టేట్‌కు కట్టబెట్టింద్రో ఎంత మంది బినామీ బిల్డర్లతో హైదరాబాద్‌లో మాఫియా సామ్రాజ్యాన్ని బిఆర్ఎస్ నడిపిస్తుందో ఎన్ని లక్షల చదరపు అడుగుల స్థలాలు మీ మాఫియా కబంధ హస్తంలో చిక్కుకున్నాయో అన్ని లెక్కలతో సహా తేలుస్తాం అని ఆయన హెచ్చరించారు.

**బిఆర్ఎస్ నుంచి చేరికలు:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల్ సజ్జాకానిపేట గ్రామం, దౌల్తాబాద్ మండలం గోకపసల్వాయి గ్రామానికి చెందిన వందలాది మంది గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరినారు. రేవంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## వోకల్ ఫర్ లోకల్ పేరుతో స్వదేశీ ప్రాముఖ్యతపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రాంత స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోనీ తెలిపారు. మాదాపూర్‌లోని సిసిఆర్‌టిలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారన్నారు. అక్టోబరు 1, 2 తేదీలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సెమినార్‌లో స్వావలంబి భారత్ అభియాన్, స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణ, వోకల్ ఫర్ లోకల్ పేరుతో దేశ వ్యాప్తంగా స్వదేశీ ప్రాముఖ్యత, చిరుధాన్యాల వినియోగం, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహం లాంటి విషయాల పట్ల ప్రజల్లో మారుతున్న అభిప్రాయాలు, సైద్దాంతిక అంశాల పట్ల సవివరణమైన చర్చలతో పాటు ఇతర అనేక అంశాల పట్ల ప్రస్తావన ఉంటుందన్నారు.

# భూ విలువలపై చంద్రబాబు మంచిమాట అన్నారు..

### అయిల్‌ఫాం సాగు చేయడానికి రైతులు పెద్ద సంఖ్యలో ముందుకు రావాలి, మూడు గంటల కరెంటు కావాలో..మూడు పంటలకు 24 గంటల కరెంటు కావాలో రైతులే అలోచించుకోవాలి: మంత్రి హారీష్‌రావు



శనివారం నర్మెటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హారీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**ఎపి మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడిని అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెటలో అయిల్‌ఫెడ్ అధ్వర్యంలో రూ.300 కోట్లతో నిర్మించ తలపెట్టి అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు ఐటి అనే చంద్రబాబు ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిపై మంచి మాటలు చెప్పారని తెలిపారు. తెలంగాణలో ఒక ఎకరం భూమి అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాల భూమి కొనుగోలు చేయవచ్చునని బాబు ఒక మంచి మాట అన్నారని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రాంతంలో అయిల్‌ఫామ్ కర్మాగారం ఏర్పాటు చేసుకోవడం రైతులకు శుభ దినమని అర్థిక బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వరి, పత్తి పంటలు పండిస్తే ఎకరాకు రూ. 20 వేల లాభం వస్తుందని అదే అయిల్‌ఫామ్ సాగు చేస్తే ఎకరాకు 1.50 లక్షల కనీస అదాయం వస్తుందన్నారు. అయిల్‌ఫామ్ సాగు మొండి పంట అని ఎలాంటి తెగుళ్ల సోకవన్నారు. రెండు నుంచి మూడు యేండ్లు పంటను కాపాడితే ప్రతి నెల మంచి అదాయం వస్తుందని సర్కారు నౌకరిలా ఉంటుందన్నారు. గత పాలకుల ముందు చూపు, దూరదృష్టి లేక దేశం దౌర్భాగ్య దుస్థితికి చేరుకుందన్నారు. వచ్చే 5 యేండ్లలో 20 లక్షల ఎకరాలలో అయిల్‌ఫామ్ సాగు చేయించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇతర దేశాల నుంచి లక్ష 56 వేల కోట్ల నూనె ఇతర దేశాల నుంచి ఎగుమది చేసుకుంటున్నామని 40 శాతం నూనె మాత్రమే మన దేశంలో ఉత్పత్తి అవుతుందన్నారు. ఇతర దేశాల నుంచి నూనె వస్తేనే మనం వంట చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అయిల్‌ఫామ్ సాగుపై అధికరులు, శాస్త్ర వేత్తలు అవగాహన కల్పించాలన్నారు. అనాడు పాలకులు జై జవాన్..జై కిసాన్ అన్నారే తప్ప నిజం చేయలేదని నేడు సిఎం కెసిఆర్ నిజం చేస్తున్నారని తెలిపారు. గాలిలో దీపంలాగా అనాటి పాలకులు కరెంటు ఇస్తే నేడు సిఎం కెసిఆర్ సరిపడా 24 గంటలు కరెంటు ఇస్తున్నారని వివరించారు.

60 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు రైతుల సంక్షేమం కోసం అలోచిం చలేదన్నారు. కరెంటు విషయంలో వారికి మాట్లాడే కనీస నైతిక హక్కులేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మన రాష్ట్రం లాంటి పథకాలు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంటు చాలు అంటున్నారు..మూడు గంటల కరెంటు కావాల మూడు పంటలు పండించే కరెంటు కావాలో రైతులు అలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, అయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఉద్యానవనశాఖ కమిషనర్ హన్మంతరావు, అయిల్‌ఫెడ్ ఎం.డి. సుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడి, తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల నివారణకు ఇ మైనింగ్ మొబైల్ యాప్: మంత్రి మహేందర్‌రెడ్డి



శనివారం సచివాలయంలో ఇమొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్ రెడ్డి. చిత్రంలో సిఎస్ శాంతకుమారి, గనులశాఖ డిఎం కాత్యాయని దేవి

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గనులు, భూగర్భ వనరుల శాఖలో మరింత పారదర్శకతను పెంచుతూ అక్రమాలకు అడ్డు కట్టవేసేందుకు ఇమైనింగ్ యాప్ దోహదం చేస్తుందని గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలో సిఎస్ శాంతికుమారి, గనులు శాఖ డిఎం జిపి కాత్యాయని దేవితో కలిసి ఇ మైనింగ్ మొబైల్‌యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గనులు, భూగర్భ వనరుల శాఖ, హైదరాబాద్‌లోని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా మొబైల్‌యాప్‌ను అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. ఇమైనింగ్ యాప్‌తో గనులు, ఇటుక, ఇసుక రవాణా జరిగినప్పుడు రవాణ వాహనాలను తనిఖీ చేసి ట్రాన్సిస్ట్ ఫాం, ట్రాన్సిస్టర్ అనుమతులు ఉన్నాయా? లేవా అన్న అంశాలను ఆన్‌లైన్‌లో వెంటనే సిబ్బంది తెలుసుకోవచ్చునన్నారు. అక్రమ రవాణా, అనుమతులు లేకుండా కానీ అనుమతులు ఉన్నప్పటికి నిబంధనలకు విరుద్దంగా అధిక మోతాదులో రవాణాకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుని, జరిమానా విధించి ఆ సమాచారాన్ని వాహన యజమానికి ఆన్‌లైన్ పద్ధతిలో లింక్ పంపించి వెంటనే జరిమాన వసూలు చేసేందుకు సిబ్బందికి, అదేవిధంగా చెల్లించేందుకు వాహన యజమానికి వెసులుబాటు ఉంటుందన్నారు. డీలర్లు, లీజు హోల్డర్లు ఖనిజ రవాణాలో ఆన్‌లైన్ ద్వారా తమ రవాణా చేసుకునేందుకు శాఖ పరమైన అనుమతుల నిర్ధారణ సైతం తెలుసుకోవచ్చునన్నారు. అదేవిధంగా తనిఖీలు నిర్వహించే గనుల శాఖ ఏడీలు, అసిస్టెంట్ జువాలజిస్టులు, టెక్నీషియన్లు, రాయల్టీ ఇన్స్‌స్పెక్టర్లకు వాహనాల తనిఖీ చాలా సులభం అవుతుందన్నారు. ఇ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుందన్నారు. ఇసుకతో పాటు ఇటుక, ఖనిజాల అక్రమాల రవాణాలో పారదర్శకతకు ఎంతో తోడ్పడుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పరిచే దశలో ఉందని మంత్రి వెల్లడించారు.

## సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి

### 838 మందికి పదోన్నతి కల్పించేందుకు డీపీసీ ఆమోదం

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సీనియర్ సహాయకులకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి లభించింది. 838 కి పదోన్నతి కల్పించడానికి డీపీసీ ఆమోదం తెలిపింది. ఈమేరకు శనివారం తెలంగాణ సచివాలయంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌లతో కూడిన ప్రతినిధి బృందం కలిసి సీనియర్ అసిస్టెంట్ నుండి నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతులకు సంబంధించి డీపీసీ నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పదోన్నతి పొందిన నాయబ్ తహసీల్దార్లు ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాల్లోనే అవకాశం కల్పించాలని కోరారు. అలాగే, జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు అలాగే, ఆఫీస్ సబార్డినేట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని కోరగా వెంటనే ప్రమోషన్‌కు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులను నవీన్ మిత్తల్ ఆదేశించడం జరిగింది. అలాగే, కంప్యూటర్ ఆపరేటర్లు, హ్యాండ్ హోల్డింగ్ పర్సన్స్ వేతన బిల్లులు, రెన్యూవల్ గురించి చర్చించడం జరిగింది. అన్నింటికీ మిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, నవీన్ మిత్తల్‌కు ట్రెసా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్‌తో పాటు ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు నజీమ్ ఖాన్, వాణిరెడ్డి హైదరాబాద్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు రామకృష్ణ, రమన్ రెడ్డి, వకీల్ పాల్గొన్నారు.

# మేడారం జాతరకు రూ.75 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.

భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల శాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

## రూ.37.34 కోట్ల సిజిఎఫ్ నిధులతో కొత్తగా 130 ఆలయాల నిర్మాణం

### సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గుడి లేని ఊరు ఉండకూడదని ప్రజల్లో భక్తి భావాలు పెంపొందించేందుకు ప్రతీ ఊరిలో గుడి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సిజిఎఫ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిజిఎఫ్ నిధులతో ఆలయాల పునర్మిర్మాణం, అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో 2378 దేవాలయాల నిర్మాణానికి సుమారు రూ.598 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.225 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. వీటికి అదనంగా రూ.37.34 కోట్ల వ్యయంతో మరో 130 ఆలయాలు నిర్మించేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సిజిఎఫ్ నిధులతో చేపట్టిన ఆలయాల పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, మల్లికార్జున రెడ్డి, ఇతర అధికారులు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐసెట్‌లో సీటు పొందిన వారు 6 వరకు కాలేజీల్లో చేరవచ్చు

### తుది విడతలో 25,733 సీట్ల కేటాయింపు

### 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన తుది విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 26న చేశారు. తుది విడతలో సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి అక్టోబర్ 6 వరకు గడువును పొడిగించారు. వాస్తవంగా సీటు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉండగా.. దానిని కాస్త అక్టోబర్ 6 వరకు పెంచారు. ఐసెట్ కౌన్సెలింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 23,994 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యే సరికి 25,733 సీట్ల కేటాయింపు చేశారు. 27,803 సీట్లకు గానూ 25,773 సీట్ల కేటాయింపు జరగగా మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐసెట్-2023లో 61,092 మంది అర్హత సాధించగా వారిలో 34,985 మంది సర్టిఫికెట్లన వెరిఫికేషన్‌కు హాజరయ్యారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారిలో తుది విడతలో 19,831 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 258 కాలేజీల్లో మొత్తం ఎంబీఏ, కోర్సుల్లో 24,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 22,422 సీట్లు కేటాయించగా మరో 2065 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 52 కాలేజీల్లో 3316 ఎంసీఏ సీట్లు ఉండగా వాటిలో 3311 సీట్లను కేటాయించారు. మరో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లు 27,803 సీట్లలో 25,733 సీట్లను కేటాయించారు. మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయించారు.

# స్కూల్ అసిస్టెంట్ల బదలీలకు నేడు ఎడిట్ ఆప్షన్

### అర్ధరాత్రితో ముగిసిన వెబ ఆప్షన్ల ప్రక్రియ: పాఠశాల విద్యాశాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ శనివారం అర్ధరాత్రితో ముగిసింది. నేడు వారికి ఎడిట్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. వాస్తవంగా ఎస్ఏల బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి సెప్టెంబర్ 28, 29 తేదిల్లో అకాశం కల్పించినప్పటికీ.. 28వ తేదిన ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సాంకేతిక కారణాలతో ప్రారంభం కాకపోవడంతో.. సెప్టెంబర్ 29 మధ్యాహ్నం నుంచి ప్రారంభించారు. సెప్టెంబర్ 30 అర్ధరాత్రి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. నేడు(అక్టోబర్ 1, ఆదివారం) బదలీలకు సంబంధించి ఎస్ఏలు ఇచ్చిన వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్‌కు అవకాశమిచ్చినట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు... అలాగే మల్టీజోన్-1లోని 19 జిల్లాల్లోని లోకల్‌బాడీ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు బదలీలకు అర్హులని అధికారులు ప్రకటించారు. ఎడిట్ ఆప్షన్ ఇచ్చిన తరువాత వారికి బదలీ ఉత్తర్వులను ఇవ్వనున్నారు.

## నేటి నుంచి సందర్శనకు లేక్ ఫ్రంట్ పార్కు

### ఉదయం వాకర్స్, ఆ తరువాత ఇతరులకు అనుమతి

### సాగర్ సరసన రూ.26.65కోట్లతో తీర్చిదిద్దిన హెచ్ఎండిఎ

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** చారిత్రాత్మక జలాశయం హుస్సేన్‌సాగర్ సరసన హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తీర్చిదిద్దిన లేక్ ఫ్రంట్ పార్కు ఆదివారం నుంచి సందర్శలకు అందుబాటులోకి రానుంది. రూ.26.65కోట్ల వ్యయంతో రూపుదిద్దుకున్న లేక్ ఫ్రంట్ పార్కును గత మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పార్కు నేటి నుంచి సందర్శనకు అనుమతి ఇవ్వనున్నారు. ఉదయం 5గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అందుబాటులో ఉండనుంది. ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు వాకర్స్ టైమింగ్‌గా నిర్ణయించారు. నెలకు రూ.100లు చెల్లించాల్సి ఉంటుంది. లేక్ ఫ్రెండ్ పార్కులో రూ.11000 చెల్లించి ప్రత్యేకంగా బర్త్‌డే ఫంక్షన్స్, గెట్ టూ గెదర్ ఫంక్షన్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వంద మందికి మించకుండా చేసుకునే సదుపాయాన్ని కూడా హెచ్ఎండిఏ ఈ పార్కులో కల్పిస్తుంది. లేక్ ఫ్రంట్ పార్కులో కరాచీ బేకరీ అవుట్ లెట్‌తో పాటు మరికొన్ని అవుట్ లెట్స్ సందర్శకుల కోసం ఉదయం 9గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## ఫ్యామిలీ ఫస్ట్..ప్రజలు లాస్ట్, ఇదీ కెటిఆర్ అజెండా

## రూ.1000 కోట్లు కె టాక్స్ వసూలు చేసిన కెటిఆర్

### కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ఫ్యామిలీ ఫస్ట్ ప్రజలు లాస్ట్ ఇదీ తెలంగాణ ఐటి శాఖ మంత్రి కెటిఆర్ ఎజెండా అని భువనగిరి ఎంపి, కాంగ్రెస్ స్టార్ కంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ కర్నాటకలో ఎన్నికల టాక్స్ చదరపు అడుగు రూ.500 వసూలు చేస్తున్నారని కెటిఆర్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూ"బిఆర్ఎస్ లూట్, సూట్ సర్కార్" అంటూ వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్' కె' టాక్స్ వసూలుకు అలవాటు పడిందని ఆరోపించారు.బిఆర్ఎస్' కె' టాక్స్ రూ.1000 వసూలు చేశారని ఆరోపించారు. తొమ్మిదేళ్ళుగా ఫేక్ యువరాజు కార్పొరేట్ సంస్థలను దోచుకుంటున్నారని నిందించారు. మోసగాడైన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను వంచిస్తూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ.900 కోట్లు వున్నాయని ఆయన తెలిపారు. మరోవైపు వారి బినామి అకౌంట్స్‌లలో 90వేలకోట్లు జమ చేయబడ్డాయి అని ఆయన వివరించారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అవినీతి పరులను జైలుకు పంపడం ఖాయమని కొమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## సికిందరాబాద్ స్టేషన్‌లో ఐదేళ్ల బాలుడు కిడ్నాప్

### కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఐదేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురైన సంఘటన సికింద్రాబాద్ జి.ఆర్.పి.ఎఫ్. రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపురం గ్రామానికి చెందిన మంగలి దుర్గేశ్, తన 5 యేండ్ల కుమారుడు శివసాయి (చెవిటి,ముగ) తిరుపతికి వెళ్లి ఈ నెల 28న తిరుగు ప్రయాణమై 29న ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అలసిపోయి ఉండడంతో రైల్వే స్టేషన్‌లోనే ఉండిపోయాడు. సాయంత్రం ప్లాట్ ఫారం నెం 1 వద్ద తన వెంటతెచ్చుకున్న బ్యాగ్‌తో పాటు కుమారుడిని అక్కడ ఉంచి వాష్ రూమ్‌కు వెళ్ళాడు. కొంత సేపటికి వచ్చి చూడగా బాలుడు కనిపించలేదు. వెంటనే జి.ఆర్.పి.ఎఫ్.పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా గుర్తుతెలియని దంపతులు తీసుకెళ్లి నట్లు అనుమానించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన వ్యక్తి మహా రాష్ట్రకు చెందిన విక్రమ్, విజయవాడకు చెందిన రెహనాలు సహజీవనం చేస్తున్నారు. వీరు శివసాయిని మాదాపూర్ తీసుకెళ్లి చెత్త పొదల్లో దాచారు. అయితే దుర్గేశ్ బ్యాగ్‌లో అతని సెల్‌ఫోన్ ఉండడం వల్ల సైబర్ టవర్స్ ఆధారంతో మాదాపూర్‌లో ఉన్నట్లు గుర్తించారు. దుర్గేశ్ బ్యాగ్‌లోఉన్న సెల్‌ను ఓ ఆటోడ్రైవర్‌కు విక్రయించడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి ఆటో డ్రైవర్ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మాదాపూర్ బ్రిడ్జి వద్ద 5 యేండ్ల బాలుడు స్పృహతప్పిపోయి బ్రిడ్జికింద పడి ఉన్న బాలుడిని పోలీసులు పట్టుకొని గాంధీ ఆసు పత్రిలో చేర్పించారు. ఐదు యేండ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన విక్రమ్ రెహానాలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కిడ్నాప్‌కు గురైన బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.



ప్రసంగిస్తున్న బహుజన ముక్తి పార్టీ (బిఎంపి) జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్ సింగ్

## ఇవిఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను రద్దు చేయాలి: ప్రవేంద్ర ప్రతాప్ సింగ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దేశంలో ఈవీఎంల ద్వారాఎన్నికలు నిర్వహించే సంప్రదాయాన్ని రద్దు చేయాలని బహుజన ముక్తి పార్టీ (బిఎంపి) జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్ సింగ్ డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ఆందోళన చేయబోతున్నామని, ఇందులో భాగంగా నవంబరు 26న ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహించడం శ్రామిక కులాల ప్రజల ఓటు హక్కును నిర్వీర్యం చేయడమేనని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆంసోల్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రవేంద్ర ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి మహిళా బిల్లు కేవలం అగ్రవర్ణాల ప్రయోజనాల కోసమే ప్రవేశపెట్టారే తప్ప ఇది బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల ప్రమోజనాల కోసం మాత్రం కాదన్నారు. ఆంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, భారత ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వలిగి ప్రభాకర్, రాష్ట్రీయ మూలనివాసి సంఘ్ రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది వి.మాధవకృష్ణారెడ్డి,నరేంద్ర పవార్ తదితరులు పాల్గొన్నారు.



మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొ న్న సిటీ కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ఎస్‌బి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ కూడా వున్నారు.

## మిలాద్ ఉన్‌నబీ ర్యాలీ సవ్యంగా సాగేలా చూడాలి

### పోలీసు అధికారులకు కొత్వాల్ ఆనంద్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 30: ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా నిర్వహించే మిలాద్ ఉన్‌నబీ ర్యాలీ ఆదివారం జరగనుంది. ఈ ర్యాలీ జంట నగరాలలో భారీగా వుండనుంది. ఈ ర్యాలీ పురస్కరించుకుని సిటీ కొత్వాల్ ఆనంద్ శనివారం సిటీ పోలీసు అధికారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో సుధీర్ఘంగా సాగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఐ అంతకు పై స్థాయి అధికారులు తమ తమ పోలీసు స్టేషన్లు, కార్యాలయాల నుంచి పా ల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకు ండా చూడాలని ఆదేశించారు. ప్రధాన ర్యాలీ పాతబస్తీలోని గుల్జార్ హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా చౌరస్తా, చత్తబజార్, పురానీ హవేలీ, మిరాలం మండి, ఇతేబార్ చౌక్, కోట్ల అలీజా మీదుగా మొగల్‌పురా వరకు జరగనుందని ఆయన తెలిపారు. దీంతో పాటు ఆయా ప్రాంతాలలో ఇంకొందరు ర్యాలీలకు అనుమతి తీసుకున్నందున ఇవి ముందుగా నిర్ణయించుకున్న మార్గాలలోనే సాగేలా చూడాలని ఆయన కోరారు. ముఖ్యంగా దక్షిణ మండలం, తూర్పు దక్షిణ మండలం, తూర్పు పశ్చిమ మండల పరి ధుల్లో ర్యాలీల సంఖ్య ఎక్కువగా వుండే వీలుందని ఆయన తెలిపారు. ర్యాలీలు సాఫీగా సాగేలా ఆయా పోలీసు స్టేషన్ల అధికారులు మొదలుకొని సెక్టార్ల ఎస్‌ఐల వరకు సమన్వయంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ర్యాలీలలో కొందరు యువకులు వేగంగా వెళ్లడం వంటివి జరుగుతాయని, ఈ సందర్భంగా ప్రమాదాలు జరగకుం డా చూడాలని ఆయన కోరారు. కొన్నిచోట్ల ర్యాలీలు హైదరాబాద్‌ను దాటి వెళ్లడం వంటివి జరుగుతాయని ఇటువంటి ప్రాంతాలలో మరింత నిఘా వుంచాలని, ఎక్కడా చిన్నపాటి ఘటనలు జరగకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జోన్ల డిసిపిలు తమ తమ పరిధుల్లో సాగనున్న ర్యాలీల గురించి వివరించి భద్రతా ఏర్పాట్లపై తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ఎస్‌బి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది హోంగార్డులపై వేటు?

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** గోషామహల్‌లో ఇటీవల ఓ హోం గార్డు ఆత్మహత్య చేసుకున్న ఉదం తంలో నిరసన వ్యక్తం చేసినందుకు నగరంలో పనిచేసే 15 మంది హోంగార్డులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలిసింది. హోంగార్డు ఆత్మహత్య ఘటన కలకలం రేపగా దీనిపై రాజకీయ పార్టీలు సర్కారుపై విమర్శలు కురిపించడం తెలిసిందే. చనిపోయిన హోంగార్డు అంత్యక్రియల సందర్భంగా కొందరు హోంగార్డులు నిరసన వ్యక్తం చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఉన్నతాధికారులు వారిపై వేటు వేసిందని సమాచారం. అయితే దీనిపై హోంగార్డుల విభాగం కమాండంట్ భాస్కర్ వివరణ ఇస్తూ హోంగార్డులు ఎవరినీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. ఇదంతా అవాస్తవమని ఆయన వివరించారు.

## మత్స్యకారుల సంక్షేమానికి సహకరించండి

### కేంద్రానికి తెలంగాణ మత్స్యకారుల సమాఖ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమానికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సహకార సమాఖ్య విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాలాకు సమాఖ్య చైర్మన్ రవీందర్ వినతిపత్రం సమర్పించారు. సంప్రదాయ మత్స్యకారుల సంక్షేమానికి నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు పర్యవేక్షిస్తున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద (పీఎంఎస్‌వై)లో కనీసం 50 శాతం కేటాయించాలని కోరారు. పిఎంఎస్‌వై లబ్దిదారులను ఎంపిక చేయడంలో, దరఖాస్తుల ప్రక్రియలో రాష్ట్ర స్థాయి మత్స్యకారుల సమాఖ్యలు ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన మత్స్యకార సహకార సంఘాలకు, అందులోని సభ్యులకు 60 శాతం సబ్సిడీ అందించాలన్నారు. అలాగే తెలంగాణలో చేపల వినియోగాన్ని పెంచేందుకు 100 శాతం సబ్సిడీ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా రిటైల్ చేపల మార్కెట్లను నిర్మించాలని చెప్పారు. తెలంగాణలోని రిజర్వాయర్లలో మత్స్యకారుల కోసం సంప్రదాయ తెప్పలు, పుట్టీల స్థానంలో సౌరశక్తితో నడిచే మోటార్ బోట్‌లను సమకూర్చేందుకు కేంద్రం ఆర్థిక సాయం అందించాలన్నారు. సమగ్ర మత్స్య అభివృద్ధిని ప్రోత్సహిస్తూ దేశ వ్యాప్తంగా నీటి వనరుల్లో పనిచేసే వారిని రక్షించేందుకు ప్రత్యేకచట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు.

## సబ్సిడీపై రాష్ట్రాలకు కేంద్ర శనగపప్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వన్ నేషన్ వన్ ప్రైస్ విధానంలో పప్పు ధాన్యాలకు ప్రత్యమ్నాయంగా శనగపప్పును రాష్ట్రాలకు సబ్సిడీపై కేంద్రం అందించనుంది. కేంద్రం వద్ద ఉన్న శనగపప్పున నిల్వల్లో 20 శాతం మేర రిటైల్ సరఫరాగా మార్చి సబ్సిడీ ధరలకు వినియోగదారులకు అందించనుంది. భారత్ దాల్ బ్రాండ్ పేరుతో శనగపప్పు ప్యాకెట్లను అందుబాటులోకి తెస్తోంది. కేజీ శనగపప్పు ప్యాకెట్ 60 రూపాయలుగా నిర్ణయించింది. రాష్ట్ర నియంత్రణలో ఉన్న సహకార సంస్థలకు కేంద్రం 2 లక్షల టన్నుల శనగపప్పును కేటాయించింది. కాగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ హైదరాబాద్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా)కు 50 వేల టన్నుల శనగపప్పును కేంద్రం కేటాయించింది. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో భారత్ దాల్ బ్రాండ్ శనగపప్పు పంపిణీ బాధ్యతలను హాకు కేంద్రం అప్పగించింది. సుమారు 5 వేల వాహనాల్లో ఈ శనగపప్పును వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. ఈ అక్టోబరు 1వ తేదీ నుంచి హైదరాబాద్‌లో హాకా ఈ శనగపప్పు పంపిణీని ప్రారంభించనుందని అధికారులు వెల్లడించారు.

## 3న ఎన్టీపీసీని జాతికి అంకితం చేయనున్న ప్రధాని

### తొలి దశలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** విభజన చట్టం ప్రకారం రాష్ట్ర అవసరాల కోసం తెలంగాణకు కేటాయించిన రామగుండంలోని నేషనల్ థర్మల్ పవర్ ప్లాంట్ (ఎన్టీపీసీ)ని అక్టోబరు 3వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండంలోని ఈ ప్లాంటు నిర్మాణంలో భాగంగా తొలి దశలో 800 మెగావాట్ల విద్యుత్ యూనిట్ల ప్లాంటును ప్రధాని వర్చువల్‌గా ప్రారంభిస్తారు. అక్టోబరు 3వ తేదీన నిజామాబాద్ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి మోదీ అక్కడ నుంచి మొదటి యూనిట్‌ను జాతికి అంకితం చేయనున్నారు. కాగా ఈ నెల 28వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుండి 800 మెగావాట్ల యూనిట్లను పూర్తి స్థాయి వాణిజ్య ఉత్పత్తికి ప్రవేశపెట్టిన అధికారులు రాష్ట్ర పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. ఈ పవర్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 85 శాతం రాష్ట్రానికి సరఫరా కానుంది.

## ఇంటర్ స్టోర్స్ మీట్‌లో ఆర్టీసీకి రెండు సిల్వర్ పతకాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఇంటర్‌స్టేట్ స్పోర్ట్స్ మీట్‌లో ఆర్టీసీకి చెందిన ఇద్దరు ఉద్యోగులకు రెండు సిల్వర్ పతకాలు లభించాయి. గుజరాత్‌లోని బరోడాలో ఇటీవల జరిగిన 2వ ఇంటర్ స్టేట్ పబ్లిక్ స్టేట్ (ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (స్టేట్) స్పోర్ట్స్) మీట్‌లో ఈ పతకాలు లభించాయి. బాడ్మింటన్ విమెన్స్ డబుల్ కేటగిరిలో రన్నర్ అప్‌గా ఆర్టీసీకి చెందిన బ్రూడి మెకొనెల్, ఛాయాదేవి నిలిచి సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. దీన్ని పురస్కరించుకుని ఆర్టీసీ ఎండి సజ్జనార్ శనివారం ఇరువురిని అభినందించారు. నిరంతర కృషి, సాధనతో క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్న ఉద్యోగులను సంస్థ ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐడి కృష్ణకాంత్, స్పోర్ట్స్ అధికారి వి నారాయణ, కోచ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## విల్లాల పేరుతో అమాయకులకు రూ.84.25 లక్షల టోకరా

### నలుగురు నేరగాళ్లకు కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** విల్లాల నిర్మాణం పేరుతో అమాయకులను నిండా ముంచిన నలుగు రు నేరగాళ్లలో ఇద్దరికి నాలుగేళ్లు, మరో ఇద్దరికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష పడ్డ ఉదంతమిది. జైలు శిక్షతో పా టు జరినామాకు కూడా వీరు గురయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శిల్పవల్లి శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. చిలకలగూడకు చెందిన సదాశివుని లలిత (29) అనే మహిళ ఎల్‌ఐసిలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తోంది. ఈమె భర్త సదాశివుని సాయి రామకృష్ణ శ్రీవాత్సవ్ (34) ఓ ప్రైవేటు ఉద్యోగి. వీరికి మిత్రులైన రంగారెడ్డి జిల్లాకు చెందిన తల్లా రాకేష్ కుమార్ (25), బర్కత్‌పురాకు చెందిన ఎల్‌ఐసి ఉద్యోగి కదికర్ శ్రీనివాస్ (36)లతో పాటు మరో ఇద్దరు కలిసి 2016లో రియల్ ఎస్టేట్ మోసానికి తెరలేపారు. ఇందులో సదాశివుని లలిత, కదికర్ శ్రీనివాస్‌లు తెలివిగా వ్యవహరించి రాకేష్ కుమార్, సునీల్ (ఇతను పరారీలో వున్నాడు)లు మేడ్చల్‌లో పెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు చేబడుతున్నట్లు, విల్లాలు నిర్మిస్తున్నట్లు ఇందుకోసం అత్యవసరంగా రెండు కోట్ల రూపాయలు కావాలని తమకు పరిచయం వున్న పద్మజ, నగిన జైన్ అనే మహిళల ను సంప్రదించారు. వీరితో పాటు మరికొందరిని నమ్మించి వారి నుంచి 84.25 లక్షల రూపాయలు తీసుకు న్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మీ డబ్బులతో పాటు పది శాతం అదనంగా ఇస్తామని నమ్మించారు. అయితే డబ్బులు తీసుకున్న తరువాత లలితతో పాటు కదికర్ శ్రీనివాస్‌లు పత్తా లేకుండా పోగా వారు చెప్పిన మిగతా వారు కూడా కనిపించకుండా పోయారు. దీంతో బాధితులు మొదట చిలకలగూడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ కేసులో బాధితుల సంఖ్య ఎక్కువగా వుండడంతో కేసును సిసిఎస్‌కు బదిలీ చేశారు. ఈ కేసును విచారించిన నాటి ఇన్‌స్పెక్టర్



ఛీటింగ్ కేసులో జైలు శిక్షకు గురైన నలుగురు నిందితులు

ఎన్‌ఎల్‌ఎన్ రాజు (ప్రస్తుతం స్పెషల్ బ్రాంచిలో ఎసిపిగా పనిచేస్తున్నారు) ఆయన బృందం మొత్తం గోల్‌మాల్‌ను వెలికితీసి నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపడంతో పాటు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసు విచారణ దాదాపు ఏడేళ్ల పాటు సాగింది. దీనిపై నాంపల్లి 12వ ఎసిఎంఎం జడ్జి వి.ఈశ్వరయ్య శనివారం నాడు తీర్పు చెబుతూ ఎ1గా వున్న లలిత ఎ2గా వున్న ఆమె భర్త రామకృష్ణశ్రీవాత్సవ్‌లకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 15 వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో వీరు మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష గడపాల్సి వుంటుంది. ఇదే కేసులో ఎ3గా వున్న రాకేష్ కుమార్, ఎ6గా వున్న కదికర్ శ్రీనివాస్‌లకు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదేసి వేల రూపాయల మరిమానా విధించారు. ఈ కేసులో ఎపిపిగా కృష్ణయ్య వాదనలు వినిపించారు. విచారణాధికారిగా ఎన్‌ఎల్‌ఎన్ రాజు వ్యవహరించారు. సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం ఎసిపి అశోక్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ కేసును విచారిస్తోంది. ఇదే కేసులో పరారీలో వున్న సునీల్, చైతన్యల కోసం గాలిస్తున్నారు.

## వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను ప్రారంభించిన ఎస్‌బిఐ




**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను ప్రారంభించింది. సికింద్రాబాద్‌లో శనివారం వెల్త్ హబ్‌ను హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో వెల్త్ బిజినెస్‌ని పరిచయం చేయడం అనేది వ్యూహాత్మకమైన వాటిలో ఒకటన్నారు. బ్యాంకింగ్ అవసరాలు ఎక్కువగా 102 ప్రధాన కేంద్రాల్లో 232 వెల్త్ హబ్‌ల నెట్‌వర్క్‌తో ఎస్‌బిఐ పనిచేస్తోందన్నారు. వీటి పరిధిలో ప్రస్తుతం 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్‌తో 3,75,000 మంది క్లయింట్‌లకు సేవలను అందిస్తోందని చెప్పారు. మార్చి 2024 నాటికి 4 లక్షల కోట్ల రూపాయలతో 4,50,000 మందికి పెంచాలన్నారు. బ్యాంకింగ్ అవసరాలు కలిగిన ఎక్కువమంది వ్యాపార ప్రాధాన్యతలు, వారికి ప్రత్యేక సేవలు అందించబడతాయని వివరించారు. ఇంటర్నెట్ వంటి డిజిటల్ మార్గాల ద్వారా పెట్టుబడి పెట్టడానికి, లావాదేవీలు చేయడానికి సౌలభ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ సుఖ్వీందర్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీకి పరిమితం చేయడం తగదు

### ముస్లింలకు ఆరు టికెట్లు ఇవ్వాలని డిమాండ్

### స్క్రీనింగ్ కమిటీ ముందు చిక్కుముడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీలను రాజకీయ ఎదుగుదల కేవలం పాత బస్తీకి పరిమితం చేయడం తగదని ఇతర ప్రాంతాల్లో కూడా గెలుపు గుర్రాలు వున్నారని కొత్తగా బిసి వాదంకు ధీటుగా ముస్లింలు గళం విప్పారు. కాంగ్రెస్ పార్టీ కర్నాటక విధానం తెలంగాణలో ఆచరిస్తే తెలంగాణలో మంచి ఫలితాలు సాధిస్తామని వారు ఘంటాపథంగా చెబు తున్నారు. ఆదిలాబాద్, కోరుట్ల, జగిత్యాల, పెద్దపల్లి, నాగార్జునసాగర్ ,నిజామాబాద్, బోధన్, కరీంనగర్ నల్లగొండ వంటి నియోజక వర్గాల్లో ముస్లింలకు సీట్లు ఇస్తే అధికార పార్టీకి చుక్కలు చూపెట్టడంతో పాటు విజదుంధిబి మ్రోగిస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి 53 మంది ముస్లిం నేతలు దరఖాస్తుచేసుకున్నారు. పాతబస్తీతో సహా ఇతర ప్రాంతాల్లో బలమైన అభ్యర్థులను బరిలో దింపితే మా సత్తా చూపిస్తామని సమరోత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణ్యంగా పార్లమెంట్‌కు రెండు అసెంబ్లీ స్థానాల చొప్పున 34 సీట్లు కేటాయించాలని బిసిలు పట్టుబడుతున్నారు. బిసి సమాజిక సమతుల్యత సాధించడం కాంగ్రెస్ హైకామాండ్‌కు ఒక పెద్ద సమస్యగా మారింది. స్క్రీనింగ్ కమిటి, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి బిసి నినాదంతో తలలు పట్టుకొంటున్నారు. దీనికి తోడు ప్యారాచూట్‌తో ల్యాండింగ్ అయిన వారికి టికెట్లు సర్దుబాటు చేయడంలో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానంకు ముస్లింల గొంతెమ్మ కోర్కె గొంతులో పచ్చి వెలక్కాయ పడేలా చేసింది. కామారెడ్డి నుంచి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై షబ్బీర్ అలీ పోటీ చేసే అవకాశం వుంది. పాతబస్తీలోని నాంపెల్లి సెగ్మంట్ నుంచి ఫిరోజుఖాన్ బరిలో దిగబోతున్నారని ఆయన అనుచరులు ప్రచారం చేస్తున్నారు. జుబ్లీ హిల్స్ నుంచి మహ్మద్ అజారుద్దీన్, వరంగల్ ఈస్ట్ నుంచి అజ్మత ుల్లాహుస్సేనీ, నిజామాబాద్ అర్బన్ నుంచి తాహెర్ బిన్ హుందాన్ కరీంనగర్ నుంచి రహమత్ హుస్సేన్ సమద్‌నవాబ్ కరీంనగపోటీకి నిలిపితే గెలుస్తామని తొడలు కొడుతున్నారు. మహబూబ్‌నగర్ నుంచి ఒబే దుల్లా కొత్వాల్ ఆదిలాబాద్ నుంచి సాజిద్‌ఖాన్ ఖమ్మం నుంచి జావీద్ టికెట్ల కోసం ప్రయత్ని స్తున్నారు. కోరుట్లలో గఫూర్‌కు టికెట్టు ప్రకటిస్తే బిఆర్‌ఎస్ ధీటుగా వుంటారని అక్కడి జనం భావిస్తున్నారు. గతంలో కోరుట్ల మునిసిపల్ చైర్మన్‌గా ఆయన పనిచేశారు. బి డికార్మికులు కుల మతాలకు పట్టింపులేకుండా ఆయనతో సఖ్యతో వుంటారు. మునిసిపల్ కౌన్సిల్‌లో అనేక మంది ముస్లిం హిందు కౌన్సిలర్‌లను గెలిపించుకున్నారు. ఖమ్మంలో జావీద్ టికెట్ల కోసం ప్రయత్నం చేస్తున్నారు. కర్నాటకలో 15 స్థానాలు ముస్లింలకు కేటాయిస్తే 9 స్థానాలు గెలిచారు. ఎంఐఎం దెబ్బకొట్టడానికి ఇది చాలా మంచి ప్రయత్నం అని స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు బాబా జైరుద్దీన్ సిద్ధిఖీ కూడా ఇక్కడి సామాజిక పరిస్థితులు చూశాక ముస్లిం ఓట్ల శాతం మరియు హిందుసామాజిక వర్గాలతో వారికి వున్న సఖ్యతను చూశాక ఇది మంచి ఫలితాలు ఇస్తుం దని భావిస్తున్నారు. ముస్లింలు కూడా సీట్ల కేటాయిం పులో న్యాయమైన వాటా కావాలని కోరుతుం డటంతో ఇప్ప టికే బిసి గళంతో ఆలస్యమవుతున్న జాబితా ప్రకటన మ రింత అభ్యర్థుల ఎంపిక జరిలం అయ్యే అవకావం వుంది.

## చంద్రబాబుకు మద్దతుగా తెలంగాణలో 'మోత మోగింది'

### హైదరాబాద్‌లో డ్రమ్స్ మోగించిన నారా భువనేశ్వరి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్30:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా టిడిపి చేపట్టిన 'మోత మోగిద్దాం' కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు,శ్రేణులు,అభిమానులు,ప్రజలు వివిధ రకాలుగా శబ్దాలు చేసి చంద్రబాబుకు మద్దతు ప్రకటించారు. శనివారం రాత్రి 7 గంటల నుంచి రాత్రి 7.05 గంటల వరకు ఐదు నిమిషాల పాటు మోత మోగించారు. బేగంపేటలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన నివాసం వద్ద డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. మియపూర్‌లోని ఎస్ఆర్ ఎస్టేట్స్‌లో చంద్రబాబు అభిమానులు మోత మోగించారు. తెలంగాణ కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున చంద్రబాబు అభిమానులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా శబ్దాలు చేశారు. ప్రతి ఒక్కరూ నడుస్తూ విజిల్స్ వేస్తూ,కొందరు బైకులపై హారన్ కొడుతూ మద్దతు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మోతీనగర్,రాజీవ్‌నగర్,కల్యాణ్‌నగర్ కాలనీవాసులు డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. శాంతి యుతంగా సుమారు 1000 మందికి పైగా మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కూకట్‌పల్లిలోని సర్దార్ పటేల్‌నగర్, రమ్యా గ్రౌండ్,హెచ్ఎంటీ హిల్స్‌లోనూ మోత మోగించారు. చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిర్వహించిన మోత మోగిద్దాం కార్యక్రమంలో నారా భువనేశ్వరి కూడా పాల్గొన్నారు, హైదరాబాద్‌లోని తమ నివాసంలో ఆమె తీన్‌మార్ డ్రమ్స్ మోగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు తాము చేస్తున్న ఈ శబ్దం ప్రజలందరికీ చేరుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు నీతి నిజాయతీ కలిగిన నేత అని స్పష్టం చేశారు. ఈ పోరాటంతో చెడు నుంచి రాష్ట్రం బయట పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సత్యమేవ జయతే అంటూ నినదించారు.'బాబుతో నేను' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

## హెచ్‌సీఎ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,సెప్టెంబరు 30:** హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలకు శనివారంనోటిఫికేషన్ విడుదల చేసారు. అక్టోబరు 20వ తేదీ ఎన్నికలునిర్వహించేందుకు నిర్ణయించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, ఇసి సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో 173 మందితోకూడిన ఓటర్ల జాబితాను కూడా విడుదల చేసారు. వచ్చేనెల నాలుగునుంచి ఏడవ తేదీవరకూ ఎన్నికల అధికారి వి సంపత్‌కుమార్ నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబరు 14న నామినేషన్లపరిశీలనచేస్తారు. ఇక నామినేషన్ల ఉపసంహరణకు 16వ తేదీని చివరిరోజుగా నిర్ణయించారు. అదేనెల 20న ఎన్నికలు నిర్వహించడంతోపాటు అదేరోజు ఫలితాలు కూడాప్రకటిస్తారు. వివాదాల నేపథ్యంలో హెచ్‌సిఎ అధ్యక్షునిగా మహ్మద్ అజారుద్దీన్ పదవీకాలం పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టుమాజీ జస్టిస్ లావునాగేశ్వర్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీ ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో ఇప్పటివరకూ హెచ్‌ఎసిఎ బాధ్యతలను జస్టిస్ లావు నాగేశ్వరరావు పర్యవేక్షించారు. ఇందులోభాగంగానే ఎన్నికల నగారా మోగింది.

## అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ ఎన్‌పిఎస్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ కేంద్రం తీసుకొచ్చిన పెన్షన్ కమ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ అయిన నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్)ను మరింత విస్తరించాలని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డి) నిర్ణయించింది. ఇందుకుగాను దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకు బ్రాంచ్‌లు, పోస్టాఫీసుల ద్వారా ఈ పథకాన్ని విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు కూడా ఎన్‌పిఎస్ ప్రయోజనాలు అందించడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేంద్ర గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు కూడా ఎన్‌పిఎస్ ప్రయోజనాలు అందించడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేంద్ర ఆర్థిక శాఖ అధికారవర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కాగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం 2004లో కేంద్రం పెన్షన్ కమ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ నేషనల్ పెన్షన్ సిస్టమ్ పథకాన్ని ప్రారంభించింది. అయితే ఈ పథకాన్ని వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు చేరువ చేసేందుకు 2009లో ఇతర రంగాలకు విస్తరించింది. తదుపరి దేశంలోని పౌరులందరికీ ఆర్థిక భద్రత పొందే అవకాశం కల్పించేందుకు ఈ ఎన్‌పిఎస్‌ను మరింత విస్తృం చేసింది. ఈ నేపథ్యంలోనే పోస్టాఫీసు, బ్యాంకుల్లో అందుబాటులోకి తీసుకొచ్చింది.

## అసెంబ్లీని సందర్శించిన కేరళ రాష్ట్ర స్పోర్ట్స్ మంత్రి అహ్మద్ దేవర కోవిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్30:** కేరళ రాష్ట్ర పోర్ట్స్, మ్యూజియమ్స్, ఆర్కియాలజీ శాఖల మంత్రి అహ్మద్ దేవర కోవిల్ శనివారంనాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ,శాసనమండలిని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి,చార్మినార్ మెమోంటోతో సత్కరించారు. కేరళ మంత్రికి శాసనసభ, శాసనమండలి సమావేశ మందిరాలను చూపించి తెలంగాణ రాష్ట్రంలో సమావేశాలు జరిగే తీరు,నియమ,నిబంధనలు అన్నింటినీ చైర్మన్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి కూడా కేరళ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేరళ మంత్రి దేవరకోవిల్ స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి పథంలో నడుస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, శాసనమండలి సచివాలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామినాథన్‌కు భారత రత్న ఇవ్వాలి

### చెన్నైకి వెళ్లి నివాళులు అర్పించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** స్వామినాథన్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని, తద్వారా శాస్త్రవేత్తలు, రైతాంగం, వ్యవసాయాన్ని గౌరవించి నట్లవుతుందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఒక ప్రకటనలో పరిశోధకునిగా తిండిగింజలను అందించి ఆకలిని రూపమాపిన శాస్త్రీయ యోధుడని ప్రశంసించారు. శనివారం మంత్రి చెన్నైకి వెళ్లి తారామణిలో స్వామినాథన్ భౌతిక ఖాయానికి నివాళులు అర్పించారు. తర్వాత స్వామినాథన్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు,సీడ్స్ ఎండీ కేశవులు ఉన్నారు.

## ఫోటో జర్నలిస్టు భరత్ భూషణ్ కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్30:** సాహిత్యం,చిత్రకళ,ఫోటోగ్రఫీ తదితర సాంస్కృతిక, సృజనాత్మక రంగాల ద్వారా తెలంగాణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ తమ జీవిత కాలం కృషి చేసిన నాటి తెలంగాణ కళాకారుల కుటుంబాలను ఆదుకుంటూ మానవీయ పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆ దిశగా మరో నిర్ణయం తీసుకున్నది. ప్రఖ్యాత ఫోటో జర్నలిస్టు,చిత్రకారుడు,దివంగత భరత్ భూషణ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. భరత్ భూషణ్ కుటుంబానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జియాగూడలోని డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించి ఆదుకున్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబానికి తానున్నాంటూ రాష్ట్ర ప్రభుత్వం భరోసానిచ్చింది. గతంలో భరత్ భూషణ్ తీవ్ర ఆనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య నిధి నుంచి ప్రభుత్వం చేయూతనందించింది. కాగా... తమను కష్టకాలంలో ఆదుకుంటూ, ఇప్పుడు తమకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటా యించి మరోసారి అండగా నిలిచినందుకు భరత్ భూషణ్ భార్య సుభద్రమ్మ వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. భరత్ భూషణ్ విలక్షణమైన శైలికలిగిన తెలంగాణ ఫోటోగ్రాఫర్,ఫోటోగ్రఫీని పెయింటింగ్ లాగా భావించేవారు. నాలుగు దశాబ్దాల పాటు వినూత్న శైలితో ఫోటోగ్రఫీలో విశేష సేవలందించిన భరత్ భూషణ్ 1953లో వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలం గాణ సంస్కృతి,గ్రామీణ జీవన స్థితిగతులపై అనేక ఫోటో ప్రదర్శనలిచ్చి జాతీయ,అంతర్జాతీయ గుర్తింపును భరత్ భూషణ్ పొందారు. గొప్ప గొప్ప ఫోటోలు తీసి భద్ర పరిచారు. తెలంగాణ సంస్కృతిపై మక్కువతో వందలాది ఫోటోలు తీసిన గొప్ప వ్యక్తిగా భరత్ భూషణ్ కీర్తి గడించారు. సినిమా రంగంలో కూడా ఆయన సేవలందించారు. 1980 ప్రాంతంలో వచ్చిన భూమి' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా,స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా కూడా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ఆవిర్భావ దినోత్స వేడుకల సందర్భంగా' ది బెస్ట్ ఫోటో జర్నలిస్టు అవార్డు' అందుకున్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ రెండింతలు పెంపు

**కమిషన్ టన్నుకు రూ.700 నుంచి రూ.1400 పెంపు**

**17వేల మందికిపైగా డీలర్ల కుటుంబాలకు లబ్ది**

**ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కెసిఆర్ ప్రభుత్వం**

**జిఓను జేఏసి ప్రతినిధులకు అందించిన గంగుల కమలాకర్**

హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

రేషన్ డీలర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. గతంలో హామినిచ్చిన విధంగా డీలర్ల కమిషన్‌ను రెండింతలు పెంచి టన్నుకు రూ.700 రూపాలయ నుంచి రూ.1400 రూపాయలకు పెంచింది. ఈ పెంపు తక్షణమే అమలులోకి రానుంది. దీని ద్వారా యేటా డీలర్ల కమిషన్ రూ.303కోట్లకు చేనుంది. ఇందులో రూ.245కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా భరించి రేషన్ డీలర్ల సంక్షేమాన్ని చూస్తుంది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ తన నివాసరంలో రేషన్ డీలర్ల జేఏసి ప్రతినిధులకు ప్రభుత్వం జిఓ ప్రతిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డీలర్ల సంక్షేమాన్ని సిఎం కెసిఆర్ జరుపుతున్నారన్నారు. ఏకకాలంలో కమిషన్ని రెండింతలు దేశ చరిత్రలో ఎక్కడా పెంచలేదని, కరోనా వంటి సంక్షోభ సమయంలో వారి సేవలను గౌరవించి ముఖ్యమంత్రి వారికి గుర్తింపు నిచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి కేంద్రం అందించే దానికి కంటే రెండింతల పైబడి రూ.950 రూపాయల కమిషన్‌ని అందించడమే కాకుండా, కేంద్రం కేటాయించని దాదాపు 90లక్షల మంది పేదలకు పూర్తిరేషన్ని అదనంగా అందజేస్తూ అందరికి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసే ఐదు కిలోలకు ఒక కిలోకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఆరు కిలోల్ని ప్రతి కార్డుదారులకు అందజేస్తుందన్నారు. ఇందుకోసం యేటా మూడువేల కోట్లను పేద ప్రజలకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తుందన్నారు. ప్రజలందరికి ఇబ్బందులు లేకుండా సేవలన్ని అందించాలని మంత్రి డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల ప్రతినిధులు మంత్రి ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర వాటాకు మించి కమిషన్ని అందించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇందుకు కృషి చేసిన మంత్రులు హరీష్‌రావు గంగుల కమలాకర్లకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి ప్రతినిధులు నాయికోటి రాజు, దొమ్మాటి రవీందర్, గడ్డం మల్లిఖార్జున్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, తిరపుతి, లక్ష్మణ్‌తో పాటు 33 జిల్లాల ప్రతినిధులు ఉన్నారు.

## పాకిస్థాన్‌పై గెలిచిన భారత్ హాకీజట్టు


### 10-02 స్కోరుతో చిత్తుగా ఓడిన పాకిస్థాన్

**హ్యాంగ్జౌ:, సెప్టెంబరు 30:** చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో శనివారం హాకీ విభాగంలో భారత్ పాకిస్థాన్‌ను చిత్తుచేసింది. భారత పురుషుల హాకీ జట్టు 10-2 తేడాతో చిత్తుగా ఓడించింది. చైనాలో హ్యాంగ్జౌ వేదికగా జరుగుతున్న క్రీడల్లో పూల్ ఎ విభాగంలోజరిగిన మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ ఆద్యంతం భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శిం చింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ చెలరేగిపోయాడు. పాక్ డిఫెన్స్‌ను దాటి నాలుగు గోల్స్ చేసాడు. భారత్ తరపున మందీప్ మ్యాచ్‌ప్రారంభం అయిన ఎనిమిదవ నిమిషానికే గోల్‌చేసి ఖాతా తెరిచాడు. కెప్టెన్ 11,17 నిమిషాలవద్ద గోల్‌చేయగా సుమిత్ 30 నిమిషాలవద్ద మరోగ ఓల్‌చేసాడు. తర్వాత 33,34వ నిమిషాలవద్ద కెప్టెన్ మరో రెండు గోల్స్‌చేసాడు. దీనితో భారత్ 6-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. పాకిస్థాన్ తరపున ఎంఎస్‌ఖాన్ 38వ నిమిషానికి తొలిగోల్‌చేసాడు. వెంటనే వరుణ్‌గోల్‌కొట్టి ఆధిక్యాన్ని మరింతపెంచాడు. 45వ నిమిషం వద్ద పాకిస్థాన్ మరోగోల్‌చేసింది.అదే జట్టుకు ఈమ్యాచ్‌లో చివరిగోల్.తర్వాత సంశీర్ 46వ నిమిషంలోను, ఉపాధ్యాయ్ 49వ నిమిషం వరుణ్54వ నిమిషం వద్ద గోల్‌చేసాడు. దీనితో భారత్ ఆట ముగిసేసమయానికి 10-2తో విజయం సాధించింది.




ఈ విజయంతో భారత్ సెమిఫైనల్స్‌కు దూసుకువెళ్లింది. నాలుగోతేదీ సెమిఫైనల్స్ జరుగుతుంది. అంతకుముందు పూల్ ఏలో అక్టోబరు రెండున బంగ్లాదేశ్‌తో తలపడాల్సి ఉంది.

# రామ్‌చరణ్ సరసన బాలీవుడ్ యంగ్ బ్యూటీ!



మెగాస్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ మూవీ చేస్తున్నారు. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ మూవీ లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండా, వచ్చే ఏడాది ఆడియెన్స్ ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.. ఈ మూవీ అనంతరం బుచ్చిబాబు సానతో తన తదుపరి చిత్రాన్ని రామ్ చేయబోతున్నారు. ఆయన కెరీర్‌లో 16వ మూవీగా ఈచిత్రం రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి వృద్ధి సినిమాస్ ప్రొడక్షన్ నెం1గా వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మించనున్నారు. ఈచిత్రం భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలిసింది. ఈ మూవీలో హీరోయిన్‌గా యువనటి రాష తడానిని తీసుకోనున్నారు అదేది తాజాగా టాలీవుడ్ టాక్‌గా ఉంది.. రాషపై ఫొటో షూట్ కూడ నిర్వహించారని తెలిసింది.. అయితే ఈమూవీలో నటిస్తుందా లేదా అనేది మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు..రాష తడాని బాలీవుడ్ సీనియర్ నటి రవీనాటండాన్ కుమార్తె.. త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న ఈమూవీకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందించబోతున్నారు.

# మంచు విష్ణు 'కన్నప్ప'లో మోహన్‌లాల్

డైనమిక్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప తెలిసిందే.. ఈసినిమా గురించి వస్తున్న అప్‌డేట్స్ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి.. రోజురోజుకీ ఈసినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి. పాన్‌ఇండియా సినిమాగా కన్నప్పను మంచు విష్ణు తీర్చిదిద్దుతున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.. మంచు విష్ణు ఈసినిమాను భారీస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది.. ఈమూవీలో ప్రభాస్ కూడ ఓ ముఖ్యపాత్రను పోషించబోతున్న సంగతి తెలిసిందే.. తాజాగా మరో



స్టార్ హీరో ఈసినిమాలోకి వచ్చారు. మాలీవుడ్ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సైతం కన్నప్పలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు.. ఈమేరకు మంచు విష్ణు రీసెంట్‌గా మోహన్‌లాల్‌ను కలిశారు.. ఈమేరకు వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి... ప్రస్తుతం కన్నప్ప టీం న్యూజిలాండ్‌లో ఉంది.. పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, తోటపల్లి సాయినాథ్, తోట ప్రసాద్, నాగేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఇలా అందరూ కలిసి ఈస్క్రిప్టును అద్భుతంగా మలిచినట్టు మంచు విష్ణు తెలిపారు. మున్ముందు మరిన్ని అప్‌డేట్స్‌తో కన్నప్ప మీద అంచనాలు పెంచబోతున్నారు.

# 'రాక్షస కావ్యం' రిలీజ్ డేట్

అక్టోబర్ 6న రిలీజ్ కావాల్సిన రాక్షస కావ్యం సినిమా మరో వారం పాటు ఆలస్యంగా అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రేక్షకులకు సిల్వర్‌స్క్రీన్‌మీద సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు పోస్ట్‌ప్రొడక్షన్‌లో మరింత క్వాలిటీ కోసం వారం రోజులు రాక్షస కావ్యం మూవీ రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని మేకర్స్ తెలిపారు. అభయ్ నవీన్, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణీ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీవ్యాలీ మూవీస్ బ్యానర్లలో



దామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్‌రెడ్డి, వసుంధరదేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. రాక్షస కావ్యం చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. రా అండ్ రస్టిక్ మూవీగా ఇది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ తెచ్చుకుంది.. ఈసినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట విలన్స్ అంథెమ్ పాటలు ఇన్‌స్టెంట్ హిట్ అయ్యాయి.. ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈసినిమా ఇవాల్టి ట్రెండ్కుఉ కావాల్సిన సినిమా అంటూ అభినందనలు తెలిపారు. ఈ అంచనాలన్నీ అక్టోబర్ 13న థియేటర్లలో రీచ్ అవుతాయని మూవీ టీమ్ నమ్మకంతో చెబుతున్నారు.



న్యూ ఫొటో షూట్ అనన్య నాగళ్ల

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, యాక్టర్ ఫిల్మ్‌మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మామ మశ్చీంద్ర.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఈచిత్రం టీజర్, ట్రైలర్‌తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారందగ్, సృష్టిసమర్పిస్తున్నారు. అక్టోబర్ 6న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన ఈషారెబ్బా మీడియాతో మాట్లాడారు.

# సర్‌ప్రైజ్ చేస్తుంది



**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

హర్షవర్ధన్ గారి అమృతం షో నాకు చాలా ఇష్టం.. అలాగే గుండెజారి గల్లంతయ్యింది.. మనం చిత్రాల్లో ఆయన రైటింగ్ నాకుచాలా నచ్చుతుంది.. ఈచిత్రం కోసం ప్రొడక్షన్ టీం నుంచి సంప్రదించారు. హర్షవర్ధన్ గారు డైరెక్టర్‌గా చేస్తున్నారని తెలిసి చాలా ఆనందంగా అన్పించింది.. అయితే ఇందులో విశాలాక్షి పాత్రకే నేను అయితే బావుంటుందని సుధీర్‌బాబుగారు నాపేరు సజెస్ట్‌చేశారని తెలిసి చాలా ఆనందం అన్పించింది

**ఈ కథ విన్నపుడు ఏం అన్పించింది?**

హర్షవర్ధన్‌గారు కథ చెప్పిన పుడు చాలా ఎక్సయిటెడ్‌గా అన్పించింది. చాలా మలు పులు, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న కథ ఇది.. అవుట్‌పుట్ చూసిన తర్వాత ఎక్సయిట్‌మెంట్ ఇంకా పెరిగింది.. ఆయన చెపిపంది చాలా క్లియర్‌గా క్లారిటీతో తీశారు.కామెడీ, ఎమోషన్స్ ఫన్.. అన్నీ ప్రేక్షకులు కచ్చితగా ఎంజాయ్ చేస్తారు.

**రైటర్ డైరెక్టర్ కావటం వలన పాత్రలను ఇంకా వివరంగా రాసుకునే అవకాశం ఉందా?**

ఉంటుంది.. ఇందులో ప్రతిపాత్రకు ఒక ప్రాముఖ్యత ఉంటుంది. ఒక బ్యాక్ స్టోరీ ఉంటుంది. ప్రతి పాత్రకు లేయర్స్ ఉన్నాయి. సుధీర్‌బాబుగారు ట్రిపుల్ రోల్ చేస్తున్నారు. ఆయన లుక్స్‌తోపాటు డైలాగులు కూడ డిఫరెంట్‌గా ఉంటాయి.

**ఇందులో సర్‌ప్రైజ్ చేసే ఎలిమెంట్స్ ఏముంటాయి?**

ఇందులో ప్రతి పది నిముషాలకు ఒక సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుంది.. చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర వైరల్ విశాలక్షి తను టిక్‌టాక్ వీడియోలు చేస్తుంది.. ఇలాంటి పాత్ర చేయటం నాకు కొత్తగా ఉంటుంది.. ఇందులో కొన్ని వైలర్‌గా ఉండే వీడియోస్ చేశాను.. నా పాత్ర చాలా హైపర్‌గా ఉంటుంది..

**ఇందులో సుధీర్‌బాబు ఒక గెటప్‌లో బాయ్‌ఫ్రెండ్‌గా, మరో గెటప్‌లోఫాదర్‌గా కన్పించటం ఎలా అన్పించింది?**

సుధీర్‌బాబుగారు ఇందులో చాలా కొత్తగా కన్పిస్తారు. దుర్గా గెటప్ సెట్స్‌లోకి వచ్చినపుడు అసలు గుర్తుపట్టలేకపోయాను.. ఆయన సుధీర్‌బాబు అని తెలిసి ఆశ్చర్యపోయాను.. సినిమా చూస్తున్నపుడు కూడ ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఉంటుంది.. సుధీర్‌బాబుగారు చాలా అద్భుతంగా నటించారు.

**హర్షవర్ధన్ డైరెక్షన్‌లో చేయటం ఎలా అన్పించింది?**

డైరెక్టర్‌గారు సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. ఏదైనా సీన్ బావొచ్చిందంటే చాలా ఎక్సయిట్ అవుతారు.. బావుందని చెబుతారు.. తనకి ఇలాంటి ఎక్స్‌ప్రెషన్ కావాలని చాలా కూల్‌గా వివరిస్తారు.. ఈ కథని చాలా క్లారిటీగా అద్భుతంగా తీశారు.

**మీ కెరీర్ పట్ల సంతృప్తిగా ఉన్నారా?**

ఈ జర్నీలో కొన్ని మంచి పాత్రలు సినిమాలు చేశాను.. అరవింద సమేత చాలా పేరు తెచ్చింది. అలాగే దయ వెబ్‌సిరీస్‌లోకూడ మంచి రోల్ చేశాను.. దీనికి చాలా మంచి స్పందన వచ్చింది.. మరిన్ని మంచి పాత్రలు చేయాలని ఉంది.. కరోనా తర్వాత ఆరు సినిమాలు , ఇటు వెబ్‌సిరీస్‌లు రెండూ చేసుకునే ఆప్షన్ ఓపెన్ అయ్యింది..

**తదుపరి ప్రాజెక్టుల గురించి?**

తమిళంలో విక్రమ్ ప్రభుతో ఓ ప్రాజెక్టులో చేస్తున్నాను. తెలుగులో మరో మూవీ స్టార్ట్ అవుతుంది.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'అన్వేషి'

విజయ్ చరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్నచిత్రం అన్వేషి.. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీని ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 10న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడారు. నిర్మాతగా అన్వేషి తనకు తొలిచిత్రమన్నారు. మా డైరెక్టర్ మంచి కథ,స్క్రీన్‌ప్లేతో మంచి సినిమా చేశారన్నారు. షూటింగ్ పూర్తయిందని తెలిపారు. నవంబర్ 10న విడుదల చేస్తున్నామని వివరించార. హీరో విజయ్, హీరోయ్ స్రిమాన్ అద్భుతంగా నటించారని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు విజె ఖన్నా మాట్లాడుతూ, మా అన్వేషి సినిమా కథపై పూర్తి నమ్మకంతో ఉన్నామని, ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతగారికి థాంక్స్ అన్నారు. అలాగే సహనిర్మాతలు అందరూ తనకెంతో సపోర్ట్‌గా నిలిచారన్నారు. హీరో విజయ్, సిమ్రాన్ గుప్తా చక్కగా నటించారని చెప్పారు. అనన్య నాగళ్ల



ఈసినిమాలో కీ పాత్రలో నటించారని, ఆమె చుట్టూనే కథ ఉంటుందన్నారు. నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని, అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఇంటెన్స్ షూటింగ్ కంప్లీట్


పవన్‌కళ్యాణ్, హరీష్‌శంకర్ క్రేజీ కాంబినేషన్‌లో పవర్ ప్యాక్డ్ మాసీవ్ యాక్షనర్ ఉస్తాద్ భగత్‌సింగ్.. పవర్‌స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. రానున్న రోజుల్లో ఎక్సయిటింగ్ అప్‌డేట్స్‌తో వస్తామని మేకర్స్ తెలిపారు. వర్క్ జరుగుతున్న తీరుతో యూనిట్ ఆనందం వ్యక్తంచేస్తోంది. గబ్బర్‌సింగ్ లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత పవన్



కల్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది.. ఈసినిమా గ్లింప్స్‌కు అన్నివైపుల నుంచి మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ మళ్లీ పోలీసుగా అలరించబోతున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్న ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# 'మేడమ్ చీఫ్ మినిస్టర్' ప్రారంభం

ఎస్ఆర్‌పి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తొలి చిత్రంగా రూపొందుతున్న చిత్రం మేడమ్ చీఫ్‌మినిస్టర్. శనివారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో మొదలైంది.. డాక్టర్ సూర్య రేవతి మెట్టకూరు కథానాయికగా నటిస్తూ స్వీయ దర్శకనిర్మాణంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి రేవతి క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రేవతిగారి మాటల్ని పట్టి చూస్తే సొసైటీకి సంబంధించిన చిత్రంగా అన్పించిందన్నారు. 5 భాషల్లో రూపొందుతున్న ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. నటి, దర్శక, నిర్మాత రేవతి మాట్లాడుతూ, బాగా చదువుకోవాలనే తపనలో అమెరికా వెళ్లి.. సక్సెస్‌ఫుల్‌గా చదువు పూర్తిచేశానని అన్నారు. ఎగ్జిక్యూటివ్



ఎంబిఎ చేశానని తెలిపారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ చేశానని పరిచయంచేసుకున్నారు. దేశం కోసం ఏంచేయాలని అనుకుంటున్న తరుణంలో చాలా ఆలోచలునాన్నయని, ఓ గ్రామాన్ని దత్తత తీసుకున్నానని అన్నారు. అక్కడ ప్రభుత్వం పాఠశాలను కార్పొరేట్‌తో సమానంగా అభివృద్ధి చేశానని తెలిపారు. ఇప్పటికి 5 గ్రామాలను దత్తత తీసుకున్నట్టు తెలిపారు. ఏడేళ్లుగా నా సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి నుంచి అవార్డు వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితులను చూసి ఓ సినిమా ద్వారా ఆ పరిస్థితులను చెప్పాలనిపించి సినిమా చేయటం జరిగిందన్నారు.. అందుకే మేడమ్ చీఫ్‌మినిస్టర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రం ఉంటుందన్నారు. యువతకు బాగా కనెక్ట్ అవుతుందనానరు. ఇది పొలిటికల్ డ్రామా కాదని, పబ్లిక్ మూవీ అన్నారు. ప్రపంచలో ఇండియా గొప్పదని చెప్పాలి.. అదే నా గోల్ అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు. సుహాస్‌మీరా, ఎస్‌బిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధానపాత్రల్లో నటిస్తున్న మంత్ ఆఫ్ మధు.. విమర్శకుల ప్రశంసలు పొందిన భానుమతి అండ్ రామకృష్ణ చిత్రానిన అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్ పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సుమంత్ దామ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రఘువర్మ పేరూరిఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ మంచి స్పందన రాబట్టాయి. ఈచిత్రం అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత యశ్వంత్ మీడియాతో ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..**

# 'మంత్ ఆఫ్ మధు' గొప్ప అనుభూతిని అందిస్తుంది...

మంత్ ఆఫ్ మధు ఒక లైఫ్ డ్రామా. ప్రతి ఒక్కరి లైఫ్‌లో హనీమూన్ పీరియడ్ ఉంటుంది.. ఆది బ్యూటిఫుల్‌గా ఉంటుంది.. అయితేఅది లైఫ్‌లాంగ్ ఉండాలని లేదు.. దీంతోపాటు ఎత్తుపల్లాలు ఉంటాయనేది వాస్తవం.. ఈ వాస్తవాన్ని చూపించే ప్రయత్నం చేసిన చిత్రమిది..థియేటర్ గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా.. దాదాపు అన్ని లైవ్ లొకేషన్స్‌తోపాటు సింక్ సౌండ్‌తో షూట్ చేశాం.. ఆలా ఎఫర్ట్ పెట్టాం. అచ్చు రాజమణి అద్భుతమైన సంగీతం అందించారు. ఆడియెన్స్‌కు మంచి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ముఖ్యంగా ఈసినిమా స్క్రీన్‌ప్లే చాలా కీలకంగా ఉంటుంది.. రవికాంత్‌గారు అద్భుతంగా చేశారు. దర్శకుడు శ్రీకాంత్, హర్ష ఇలా మా టీం అంతా దాదాపు రెగ్యులర్‌గా కలిసే క్లోజ్ ఫ్రెండ్స్.. నవీన్‌గారికి ఈ కథ చెప్పినపుడు ఆయనకు చలా నచ్చింది.. ఈ కథకి సరిపోయే మంచి పెర్ఫార్మర్ తను.. తర్వాత స్వాతిగారు ప్రాజెక్టులోకి వచ్చారు. ఇద్దరుబెస్ట్ పెర్ఫామెన్స్ చేరిన తర్వాత ప్రాజెక్టు మరింత ఎక్సయిటెడ్‌గా అన్పించింది.. మంచి కంటెంట్ ఇవ్వటంపై మా దృష్టి ఉంటుంది.. కథ నుంచి ప్రతి విషయంపై జాగ్రత్త తీసుకుంటాం.. సినిమాకు సంబంధించిన ప్రతి ప్రాసెస్‌ను ఎంజాయ్ చేస్తాను.. సినిమాను త్వరగా చేసేయటం కంటే మంచి కంటెంట్ ప్రొడ్యూస్ చేసే జర్నీని చాలా ఆస్వాదిస్తాను.



మధు పాత్రను శ్రియాని తీసుకోవటం అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి కావాలి.. అదే సమయంలో నటన వచ్చిఉండాలి.. అలా శ్రేయాని తీసుకోవటం జరిగింది.. ఈ పాత్రను తను చాలా అద్భుతంగా చేసింది.. అక్టోబర్ 6న సినిమాలు ఎక్కువ ఉన్నప్పటికీ థియేటర్స్ సమస్య లేదు. సినిమాలు నాలుగున్నా మన ఆడియెన్స్ ఎవరు అనేది ఎంపిక చేసుకోవటం చాలా ముఖ్యం. మా ఆడియెన్స్‌ని ఎంపిక చేసుకున్నాం.. మా జోనర్ చాలా డిఫరెంట్. ట్రైలర్ విడుదలైన తర్వాత మరింత బజ్ పెరగటం ఆనందంగా ఉంది. బిజినెస్ పరంగా చాలా హ్యాపీగా ఉన్నాం. తర్వాతి ప్రాజెక్టుల విషయానికొస్తే కొన్ని ఆలోచనలు ఉన్నాయి. .అయితే మాదృష్టి 'మంత్ ఆఫ్ మధు'పైనే ఉంది.



# అందానికి కొబ్బరి పాలు

నోరూరించే వంటకాల తయారీలోనే కాదు.. సౌందర్య సంరక్షణలో కూడా కొబ్బరిపాలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. అదెలా అనుకుంటున్నారా? అయితే కొబ్బరి పాలను ఎలా ఉపయోగిస్తే సౌందర్యపరమైన ప్రయోజనాలు సొంతమవుతాయో తెలుసుకుందాం ..

కొబ్బరిపాలలో విటమిన్ ఎ,సి, క్యాల్షియం, ఐరన్, **సహజ ప్రొటీన్స్..** ఇలా ఎన్నో పోషకాలు ఉండటం వల్ల వీటిని సౌందర్య సంరక్షణకు నిస్సందేహంగా ఉపయోగించవచ్చు.

**స్క్రబ్‌లా..!** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడానికి మన స్క్రబ్‌ను ఉపయోగిస్తాం. కొబ్బరిపాలను ఉపయోగించి కూడా చాలా చక్కని స్క్రబ్‌ను తయారుచేసుకోవచ్చు. దీనికోసం మనం చేయాల్సిందల్లా కొద్దిగా కొబ్బరిపాలు తీసుకుని అందులో తగినన్ని ఓట్స్ వేసి 10 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని మెత్తగా చేసుకుని స్క్రబ్‌లా ఉపయోగించుకోవచ్చు.



దీన్ని శరీరానికి, ముఖానికి కూడా అప్లై చేసుకోవచ్చు. మృతకణాలను తొలగించడమే కాకుండా చర్మం ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది.

**సహజ మాయిశ్చరైజర్‌గా..** పొడిచర్మం సమస్యతో బాధపడుతున్న వారికి కొబ్బరిపాలు చాలా చక్కని పరిష్కారం. వీటిని నేరుగా చర్మానికి అప్లై చేసి గుండ్రంగా మసాజ్ చేస్తూ 30 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసేసుకుంటే సరి. మృదువైన, మెత్తని చర్మం మీ సొంతం అవుతుంది.

**స్నానానికి కూడా..** స్నానానికి ఉపయోగించే గోరువెచ్చని నీటిలో ఒక కప్పు కొబ్బరిపాలు, కప్పు గులాబీపూల రేకలు, అరకప్పు రోజ్‌వాటర్ కలపాలి. 15 నిమిషాల తర్వాత ఆ నీటితో స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి తేమ అంది పొడిబారిన చర్మం సమస్య నుంచి క్రమంగా బయటపడచ్చు.

**చర్మం ప్రకాశవంతంగా మారడానికి...** కొబ్బరిపాలలో కొద్దిగా తేనె, కొన్ని కుంకుమపువ్వు రేకలు, చందనం పౌడర్ కలపాలి. ఇవన్నీ బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మానికి అవసరమయ్యే పోషణ, తేమ అంది మరింత ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ❑

# రైల్వే బోర్డుకు తొలి మహిళా సిఇఒ

మన దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. దేశంలో ఏ మూల నుంచి ఏ మూలకు ప్రయాణించాలన్నా ఎక్కువ మంది ప్రయాణికులు ఎంచుకునేది రైళ్లనే! సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ వ్యవస్థ బోర్డును 1905లో ఏర్పాటు చేశారు. ఇలా సుమారు 118 ఏళ్ల క్రితం నెలకొల్పిన ఈ బోర్డుకు ఇన్నాళ్లూ పురుషులే నేతృత్వం వహిస్తూ వచ్చారు. కానీ తొలిసారి ఈ బాధ్యతల్ని ఓ మహిళ చేతిలో పెట్టి రైల్వే శాఖ. 1988 బ్యాచ్‌కు చెందిన ఐఆర్‌టిఎస్ ఆఫీసర్ అయిన జయా వర్మ సిన్హా భారతీయ రైల్వే బోర్డుకు సిఇఒ, చైర్‌పర్సన్‌గా తాజాగా విధుల్లో చేరారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారామె. సుమారు ఏడాది పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఆమె. తన మూడు దశాబ్దాల రైల్వే కెరీర్‌లో భాగంగా రైల్వే శాఖ తీసుకున్న పలు నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు. మరి, లక్షల మంది ఉద్యోగులున్న ఈ అతి పెద్ద వ్యవస్థకు తొలి మహిళా బాస్‌గా బాధ్యతలందుకున్న జయ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బ్రిటిష్ పరిపాలన కాలంలోనే (1853) మన దేశంలో రైళ్లకు అంకురార్పణ జరిగింది. 1905లోరైల్వే బోర్డు ఏర్పాటైన దగ్గర్నుంచి ఈ బోర్డు సిఇఒ బాధ్యతల్ని పురుషులే నిర్వర్తిస్తూ వచ్చారు. కానీ తాజాగా ఈ పదవిలో జయా వర్మను నియమించింది రైల్వే శాఖ. తద్వారా 118 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ బోర్డు సిఇఒ. చైర్‌పర్సన్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్రకెక్కారామె.

**35 ఏళ్ల సర్వీసులో....**

అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తిచేసిన జయ.. 1988లో భారతీయ రైల్వే శాఖలో చేరారు. తొలి పోస్టింగ్‌లో భాగంగా 'ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్'లో చేరిన ఆమె. తన 35 ఏళ్ల సుదీర్ఘ సర్వీస్‌లో ఉత్తర, ఆగ్నేయ, తూర్పు రైల్వే జోన్లలో పనిచేశారు. ఈ క్రమంలో ఆపరేషన్స్, కమర్షియల్, ఐటి, విజిలెన్స్ వంటి వివిధ శాఖల్లో విధులు నిర్వర్తించారు. ఆగ్నేయ రైల్వే జోన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా బాధ్యతలందుకున్న తొలి మహిళగా ఘనత సాధించారు. ఆపై ఉత్తర రైల్వే జోన్‌లోనూ ఇదే హోదాలో పనిచేసిన జయ.. తూర్పు రైల్వే జోన్‌కు డివిజనల్ రైల్వే మేనేజర్‌గానూ వ్యవహరించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని భారత హైకమిషన్‌లోరైల్వే సలహాదారుగా నాలుగేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ఆమె.. ఈ క్రమంలోనే కోల్‌కతా-ఢాకాను కలుపుతూ అంతర్జాతీయ ప్యాసింజర్ రైలు 'మైత్రి ఎక్స్‌ప్రెస్'ను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.



**లక్షల మంది ఉద్యోగులకు బాస్!**

ప్రస్తుతం రైల్వే బోర్డు ఆపరేషన్స్-బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగం సభ్యురాలిగా ఉన్న జయ ఇటీవలే 'బాలాసోర్ రైలు ప్రమాదం' జరిగిన సమయంలో మరోసారి వార్తల్లోకెక్కారు. 'కాంప్లెక్స్ సిగ్నలింగ్ వ్యవస్థ'లో లోపం కారణంగానే ఈ పెనుప్రమాదం జరిగినట్లు, దాని గురించి సునిశితంగా వివరించారామె. ఇలా తన మూడున్నర దశాబ్దాల రైల్వే కెరీర్‌లో అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో విస్తృత అనుభవం గడించిన జయ.. వార్షిక సరుకు రవాణాలో భారతీయ రైల్వే 1.5 బిలియన్ల మార్కును దాటడంలో ముఖ్య భూమిక పోషించారు. ఇక తాజాగా ఆమెను ఈ బోర్డు సిఇఒ, చైర్‌పర్సన్‌గా నియమించింది రైల్వే శాఖ. ఇప్పటిదాకా ఈ పదవిలో ఉన్న అనిల్‌కుమార్ లహోటీ ఆగస్టు 31తో పదవీ విరమణ చేయడంతో.. సెప్టెంబరు 1 నుంచే ఈ పగ్గాలు అందుకున్నారామె. తద్వారా సుమారు 13.8 లక్షల మంది ఉద్యోగులున్న ఈ అతిపెద్ద సంస్థను ముందుండి నడిపించనున్నారు. 2024 ఆగస్టు 31 వరకు ఈ పదవిలో కొనసాగనున్న జయ. ఈ క్రమంలో రైల్వే ప్రయాణ సేవలు, సరుకు రవాణా సేవల్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారు. నిజానికి ఈ ఏడాది సెప్టెంబరు 30తోనే ఆమె పదవీ కాలంల ముగియనుంది. కాగా, అక్టోబరు 1న తిరిగి ఉద్యోగంలో చేరి.. తన తాజా పదవిలో కొనసాగనున్నారీ మహిళా బాస్. ❑



# 'అతి' మంచిది కాదు !

'కంగారు' మనలో చాలా మందికి మామూలే. చిన్న చిన్న విషయాలకీ నాలుగైదు సార్లు ఆలోచించి కానీ నిర్ణయం తీసుకోం. రేపు ఇంటర్వ్యూ ఉంది! ఏం ప్రశ్నలు అడుగుతారో అని కంగారు. దీంతో తెగ చదివేస్తున్నారనుకోండి ఫర్లేదు. అలాకాక 'కచ్చితంగా రాదు' అని ముందే ఒత్తిడి, ఆందోళనలకు గురవుతున్నానుకోండి. అది మాత్రం ఇబ్బందే! ఇదే కాదు ప్రతి దానిలోనూ ఆలోచన శ్రుతి మించుతోంటే ప్రమాదమంటున్నారు నిపుణులు.

- రేపు ఏమవుతుందోనన్న ఆలోచన సహజంగా ఎక్కువయ్యేది రాత్రుళ్లే. రాత్రి సమయంలో మెదడులో తార్కికంగా పనిచేసే భాగం విశ్రాంతిలోకి వెళుతుంది. దీంతో భావోద్వేగాలు మన ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. కాబట్టి, భవిష్యత్ గురించి ఆలోచించడానికి అది సరైన సమయం కాదు. రేపు ఏమవుతుందోనన్న ఆలోచనను ఆ సమయంలో దరి చేరనివ్వ కండి. తొందరపడి నిర్ణయాలనూ తీసుకోకండి. ఉదయానికి వాటిని వాయిదా వేయడం మంచిది.
- మీకంటే చిన్నపిల్లలు రేపు పరీక్ష ఉందనో, పాఠం సరిగా చదవలేదనో కంగారు పడుతున్నారనుకోండి. ఏం చేస్తారు? ఫలానా విధంగా చదవమనో, మరోటో సలహానిచ్చి సర్ది చెబుతారు. అవునా! మీరేదైనా విషయంలో భయపడుతోంటే మీకు మీరూ అలాగే చెప్పుకోవాలి. ముందు ఎవరు ఏమనుకుంటారోనన్న భావనను పక్కన పెట్టండి, మీరెంత వరకూ కృషి చేశారన్న దానిపైనే దృష్టిపెట్టండి.

**గత వైఫల్యాలు..** ప్రతిదాన్నీ ప్రతికూల కోణంలో చూసేలా చేస్తాయి. నిజమే ఒకదాని తర్వాత ఒకటి వైఫల్యం ఎదురవుతోంటే మనసు గాయపడటం మామూలే కానీ ఎప్పుడైనా ఆలోచించారా? ఈ భయమే మిమ్మల్ని అటు వైపు నెడుతోందేమోనని! ఈసారి తప్పిదాలను తలచుకోక.. భవిష్యత్‌లో ఎలా చేస్తే విజయం సాధించవచ్చు అన్న దిశగా ఆలోచించండి. ఇవి మీలో సానుకూలతను నింపడంలో సాయం చేస్తాయి.

**కొంచెం తోడ్పాటు సానుభూతి..**

ఇవి నిరాశ నిస్పృహలు, ఒత్తిడి నుంచి బయటపడేసే మార్గాలు. అందుకే వాటిని అందించే వ్యక్తుల కోసం చూడండి. సమస్యను పూర్తిగా వినేవాళ్లు దొరికినా మనసులో భారం తగ్గుతుంది. వాళ్ల నుంచి సలహాలు అందడమే కాదు. మనసూ కొత్త దిశగా ఆలోచిస్తుంది. ❑

## చెలి చిట్కా

- ఎండు మిరపకాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా కోయాల్సి వచ్చినప్పుడు ముందుగా చేతులకు కొద్దిగా నూనె రాసుకుంటే చేతులు మండవు.
- పుదీనా, కొత్తమీర చట్నీ చేసేటప్పుడు అందులో కొద్దిగా పెరుగు వేస్తే రుచిగా ఉంటుంది. ❑

# పండ్ల పచ్చళ్ల రుచులు

దోర వెలక్కాయకి కాసింత జీలకర్ర, ఇన్ని పచ్చి మిరపకాయలు చేర్చి రోట్లో దంచితే.. నోరూరకుండా ఉంటుందా? పైనాపిల్‌ని ముక్కలుగా కోసి ఎవరైనా తింటారు. అదే ఎండుమిర్చి వేసి పచ్చడి చేసి చూడండి. ఇన్ని రోజులూ ఇలా ఎందుకు తినలేదా అనిపిస్తుంది. ఇవే కాదు పండ్లతో చేసే పచ్చళ్లు ఇంకా బోలెడు ఉన్నాయి. అందులో ఇవి కొన్ని..

మెదడు చురుగ్గా ఉండటానికీ, కిడ్నీలో ఏర్పడిన రాళ్ల నుంచి ఉపశమన పొందడానికీ దానిమ్మ గింజలు సాయపడతాయి. పచ్చి బొప్పాయి నెలసరి సమయంలో ఎదురయ్యే నొప్పిని తగ్గిస్తుంది. గొంతు ఇన్‌ఫెక్షన్ రాకుండా చూస్తుంది. పైనాపిల్ ఆర్థరైటిస్ సమస్య ఉన్న వారికి ఉపశమనం కలిగిస్తుంది.

## వెలక్కాయ పచ్చడి

**కావాల్సినవి :** పచ్చి వెలక్కాయ-ఒకటి, జీలకర్ర-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతి గింజలు-నాలుగు, పచ్చిమిర్చి-రెండు, ఎండు మిరపకాయలు-నాలుగు, ఇంగువ-పావుచెంచా, ఉప్పు-తగినత, బెల్లం-కొద్దిగా, పసుపు-పావుచెంచా, నూనకె-రెండు చెంచాలు, కరివేపాకు-రెబ్బ.

**తయారీ :** వెలక్కాయ గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో నూనె పోసి అందులో ఎండు మిర్చి మెంతి గింజలు, ఇంగువ, జీలకర్ర, పచ్చిమిర్చి, మినపప్పు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. నూనె తప్పించి తక్కిన తిరగమోత గింజలని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ మిగిలిన నూనెలో వెలక్కాయ గుజ్జువేసి మూతపెట్టి మగపెట్టుకోవాలి. పచ్చిగా ఉంటే కొద్దిగా నీళ్లు, ఉప్పు వేస్తే త్వరగా మగ్గిపోతుంది. మిక్సీ లేదా రోట్లో ముందుగా తిరగమోత గింజలని దంచి ఆ తర్వాత వెలక్కాయ గుజ్జు వేసి రుబ్బుకోవాలి. నెయ్యి వేసుకుని తింటే అన్నంలోకి చాలా బాగుంటుంది.



## పచ్చి బొప్పాయితో..

**కావాల్సినవి :** పచ్చి బొప్పాయి-ఒకటి, నిమ్మరసం- అరకప్పు, కారం-అరకప్పు, ఉప్పు-పావుకప్పు, ఆవపిండి-పావుకప్పు, తాలింపుకోసం, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లిరెబ్బలు-ఐదారు, కరివేపాకు-రెబ్బ, నూనె-అరకప్పు, మెంతులు-చెంచా.

**తయారీ :** పచ్చి బొప్పాయిని చెక్కుతీసి తడిలేకుండా తుడిచి చిన్నముక్కలుగా కోసి ఎండోల పదినిమిషాలపాటు పెట్టుకోవాలి. తర్వాత స్టౌ వెలిగించి కడాయిలో మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించి మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక



పాత్రలో తరిగిన బొప్పాయి ముక్కలు, నిమ్మరసం, కారం, ఆవపిండి, ఉప్పు వేసికల పాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి కడాయి పెట్టి, మొత్తం నూనె వేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు, పసుపు వేసి వేగనివ్వాలి. ఇందులోనే.. వెల్లుల్లి రెబ్బల్ని కచ్చానపచ్చాగా దంచి వాటిని కూడా ఇదే నూనెలో వేసి బాగా వేగనివ్వాలి. ఆ తర్వాత స్టౌ కట్టేసి పోపుని చల్లారనివ్వాలి. దీన్ని మనం ముందుగా కలిపి పెట్టుకున్న మిశ్రమంలో వేసుకుని బాగా కలపాలి. ఇది వెంటనే కన్నా.. రెండు రోజులు ఊరితే బాగుంటుంది.

## జామకాయతో....



**కావాల్సినవి :** దోర జామకాయలు-మూడు, పచ్చిమిర్చి-ఆరు, చింతపండు గుజ్జు-చెంచాన్నర, ఎండు మిరపకాయలు-నాలుగు, ఉప్పు-తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఇంగువ పావుచెంచా చొప్పున, నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లిరెబ్బలు-నాలుగు.

**తయారీ :** ముందుగా జామకాయల్ని శుభ్రం చేసి సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక అంఉలో నిలువుగా చీల్చిన పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. ఇందులోనే జీలకర్ర, మినపప్పు, ధనియాలు కూడా వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో రెండు చెంచాల నూనె వేసి అదులో జామ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఇందులోనే చింతపండు గుజ్జు కూడా వేసి మగ్గనివ్వాలి. ఇప్పుడు రోట్లో ముందుగా వేయించి పెట్టుకున్న జీలకర్ర, పచ్చిమిర్చి, ధనియాలు, మినపప్పు మిశ్రమాన్ని రుబ్బుకోవాలి. అవి నలిగాక మగ్గిన జామకాయ ముక్కల్ని వేసి రుబ్బుకోవాలి. అప్పుడు స్టౌపైన కడాయి పెట్టి అందులో ఎండుమిర్చి, ఆవాలు, ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు వేసి తాలింపు పెట్టుకుంటే సరిపోతుంది. అన్నలోకి బాగుంటుంది.

## దానిమ్మ ఊరగాయ..



**కావాల్సినవి :** దానిమ్మ గింజలు - కప్పు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, జీలకర్ర-అరచెంచా, కారం- అరచెంచా, నూనె-రెండు చెంచాలు, ఆవాలు-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా కడాయిలో జీలకర్రని పొడిగా వేయించుకోవాలి. రోట్లో లేదా మిక్సీలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్రని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో దానిమ్మ గింజలు, జీలకర్ర-వెల్లుల్లిపొడి, ఉప్పు, కారం వేసి కలపాలి. స్టౌ వెలిగించి. ఒక పాన్‌లో నూనెపోసి వేడయ్యాక ఆవాలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తాలింపు చల్లారాక సిద్ధం చేసుకున్న దానిమ్మ గింజలపై వేసుకుంటే పచ్చడి సిద్ధం. దోసెల్లోకి బాగుంటుంది.

## పైనాపిల్‌తో..

**కావాల్సినవి :** పైనాపిల్-ఒకటి, ఉప్పు,కారం, మిరియాలపొడి-తగినంత, వేయించిన చిల్లీఫ్లేక్స్-చెంచా, కాల్చిన వెల్లుల్లి రెబ్బలు-ఐదు, ఆవనూనె-చెంచా, కొత్తమీర తరుగు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమర్చి-రెండు చెంచాలు, పంచదార-చెంచా (పైనాపిల్ మరీ పుల్లగా ఉంటే అవసరం అవుతుంది), చాట్‌మసాలా-చెంచా, దానిమ్మ గింజలు-చెంచా.



**తయారీ :** పైనాపిల్ పచ్చగా ఉంటే ఒకటిరెండు రోజుల ఎండలో పెడితే పండిపోతుంది. దాని చెక్కుతీసి ముక్కలుగా కోసం పక్కన పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై నుండే పొట్టు తీసేసి గ్యాస్‌పొయ్యమీదకాని గ్రిల్‌మీద కాల్చుకోవాల. దీనివల్ల పచ్చడికి చక్కని స్మోకీ రుచి అబ్బుతుంది. ఇప్పుడొక పాత్రలో అనాస ముక్కలు, ఉప్పు, మిరియాలపొడి, కారం, చిల్లీఫ్లేక్స్, సన్నగా తరిగిన పచ్చిమర్చి, కొత్తిమీర, చల్లార్చిన వెల్లుల్లి రెబ్బలు, చాట్‌మసాలా, దానిమ్మ గింజలు, చివరిగా ఆవనూనె వేసికలపాలి. వీటిన్నింటినీ చెంచాతోకానీ, చేత్తోకానీ మెదిపి ఓ పదినిమిషాల తర్వాత తింటే అద్భుతంగా ఉంటుంది. ❑

## పులియబెట్టే మూతలు..



కొంతమంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్టడానికి మూత అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి.

## అంతర్వాణి

# అందరి గురించి ప్రార్థిద్దాం

'నేను ఏకాకిని, బాధపడువాడను నా వైపు తిరిగి నన్ను కరుణింపుము, నా హృదయవేదనలు అతివిస్తారములు ఇక్కట్టులో నుండి నన్ను విడిపింపుము...నా బాధను నా వేదనలు అతివిస్తారములు' (కీర్తన 25:16,17,18). దావీదు తన బాధలను, కష్టాలను, వేదనలు దేవుడికే చెప్పుకున్నాడు. దావీదు యుద్ధాల్లో నేర్పరి. ఎన్నో యుద్ధాలు చేసి, చాలామందిని హతమార్చాడు. అయినా కూడా తన శత్రువుల విషయంలో దావీదు పగతీర్చుకోలేదు కానీ, వారిని శిక్షించమని దేవుడికి విన్నవించుకున్నాడు. నిజమే దేవుడిపై అపారమైన విశ్వాసం ఉన్నవారు తమను ద్వేషించేవారిపట్ల దయ చూపిస్తారు. క్షమిస్తారు. వారివిషయంలో దేవుడే తమకు న్యాయం చేయాలని ఆశిస్తారు. మన అనుదినజీవితంలో ఎంతోమంది మనల్ని ద్వేషిస్తుంటారు. ఎందుకంటే మన భక్తి, విశ్వాసం చాలావిషయాల్లో రాజీపడకుండా నమ్మకంగా జీవించాలని ప్రేరేపిస్తుంటుంది. తద్వారా మనకు తెలియకుండానే శత్రువులు పెరిగిపోతుంటారు. అయితే ఇది అన్నివేళలో ఒకేలా ఉండదు. కొన్నిసార్లు మన ప్రవర్తన కూడా సరిగ్గా ఉండని కారణంతో కూడా శత్రువులు పోగైపోతుంటారు. ఎందుకంటే 'ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వానికి మిత్రులుగా చేయును' (సామె 16:7). మన ప్రవర్తన దేవునిపట్ల యదార్థంగా ఉన్నప్పుడు తప్పకుండా మన శత్రువులను మనకు మిత్రులుగా చేస్తాడు. అలాగని మనం ఎవరినీ ద్వేషించకూడదు. మనల్ని శత్రువులుగా భావించేవారు రక్షించబడాలని బహుశా వారిగురించి ప్రార్థించాల్సిన అవసరం ఉందేమో! అందుకే వారిని మనకు వ్యతిరేకంగా చేస్తుంటాడు. అయితే దావీదులా మనం కూడా ప్రతివిషయంలో దేవుడికే విన్నవించుకోవడం అన్నింటికంటే శ్రేష్ఠమైనది.



దావీదు ప్రాణాలను తీసేందుకు శత్రువులు తరుముతున్నా కూడా వారిపై ఎలాంటి ప్రతీకారానికి పూనుకోలేదు. 'దేవా! నీవే వారిని శిక్షించు' అని వేడుకున్నాడు. మన ప్రాణాలను తీసేంత శత్రువులు మనకు లేరు. కొన్ని అపార్థాల వల్ల మనల్ని ద్వేషించవచ్చు, మనకు దూరం కావచ్చు. మనకు హానితలపెట్టవచ్చు కూడా. అయితేనేం మన యుద్ధ వీరుడు యేసుప్రభువే ఉన్నాడు. ఆయనే మననిమిత్తం యుద్ధాలు చేస్తాడు, పోరాడుతాడు. కాబట్టి అందరూ మారుమనసు పొందాలని మనవంతు కర్తవ్యంగా ప్రార్థిద్దాం.

-పి.వాణిపుష్ప



## మరోసారి తండ్రి కాబోతున్న కోహ్లీ

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరోసారి తండ్రికాబోతున్నట్లు తెలుస్తోంది. ఆతని సతీమణి బాలివుడ్ హీరోయిన్ అనుష్కశర్మ రెండోసారి గర్భం దాల్చినట్లుప్రచారంజరుగుతోంది. తమ రెండో బిడ్డకు సంబంధించి కోహ్లీ అనుష్కశర్మలు త్వరలోనే అధికారిప్రకటన చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. ముంబయిలోని ఒక గైనకాలజీ క్లినిక్‌కు వచ్చినట్లు ఒక జాతీయ ఛానెల్ వెల్లడించింది. ఫోటోలు తీయవద్దని, త్వరలోనే అధికారిక ప్రకటనచేస్తామని జర్నలిస్టును కోహ్లీప్రత్యేకించి కోరినట్లు సమాచారం. గర్భం దాల్చడంవల్లనే అనుష్క కోహ్లీతోకలిసి క్రికెట్‌పర్యటనలకు వెళ్లడంలేదని మీడియాకుసైతం దూరంగా ఉంటున్నదని ప్రచారంజరుగుతోంది. అయితే ఈ వార్తలు రావడం ఇదే తొలిసారికాదు. గతంలోకూడా అనేకసార్లు వచ్చాయి. 2021లో పాప జన్మించింది. ఆమెకు వామికా అని పేరుపెట్టారు. వన్డే ప్రపంచకప్‌పోటీల్లో విరాట్ బిజీ కాగా అనుష్క తన కుమార్తె వామికాతో గడుపుతున్నది. సినిమాలు కూడాకొన్నింటిని వదిలేసిందని వినికిడి.

# ఇదేనా చివరి వన్డేప్రపంచకప్




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌జట్టులోకి అనూహ్యంగా వచ్చిన సీనియర్ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఇదే తనకు చివరి ప్రపంచకప్ అని సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఆలస్యంగా జట్టులోకి పిలుపు వచ్చినందుకు బాధేమీ లేదని స్పష్టంచేసాడు. ఇంగ్లండ్‌తో వార్మప్‌మ్యాచ్‌కోసం గువాహతికి చేరిన అశ్విన్ ఆమట్లాడుతు నిజాయితీగా చెప్పాలంటేనేను వరల్డ్‌కప్ పిలుపు ఆలస్యంగా రావడంపై ఆలోచించనేలేదు. ప్రతిమ్యాచ్‌ను ఆస్వాదించడమే నాకు తెలుసు. మరీముఖ్యంగా గత నాలుగైదేళ్లుగా ఇలాంటి ఆటతీరునే ప్రదర్శించానన్నాడు. కాసేపు నాముందు కెమేరా పెట్టవద్దని మీడియా వ్యక్తికి చెప్పా.అప్పుడు సదరు వ్యక్తి దినేశ్‌కార్తిక్‌మిమ్మల్ని ఇంటర్వ్యూచేస్తున్నాడని, ఆ అవకాశం నేను ఇచ్చాలని చెప్పాడు. వరల్డ్‌కప్ జట్టులో ఉండటం సంతోషంగానే ఉన్నా ఒత్తిడికూడా అదేస్థాయిలో ఉంటుందన్నాడు. ఇపుడు ఈటోర్నీలోకూడా తాను ఆస్వాదిస్తూనే ఆడాలని,అప్పుడే మెరుగయిన ఆటతీరును ప్రదర్శించగలనని ఇదే నా చివరి వరల్డ్‌కప్ కావచ్చని అన్నాడు. అందుకే ప్రతిక్షణం ఆస్వాదించి జట్టును విజేతగా నిలిపేందుకు తన వంతుప్రయత్నంచేస్తానని అందరూ నేనేదో జోక్‌చేసానని అనుకోవచ్చని, కానీ జీవితమంటేనే ఎన్నో ఆశ్చర్యాలు ఉంటాయని, ఈరోజు నేను ఇక్కడ ఉంటానని ఎవరూ అనుకుని ఉండరేమో కూడా. పరిస్థితులు అలా మారిపోతుంటాయని, జట్టుమేనేజ్‌మెంట్ నాపై చూపిననమ్మకం నిరూపించుకోడానికి ప్రయత్నిస్తానని, ఒత్తిడిని అధిగమించి రాణించడమే ఇలాంటి మెగా టోర్నీల్లో కీలకమని అశ్విన్ అన్నాడు.

# షూటింగ్‌లో టీనేజర్ల హవా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ అయినా ఆసియా క్రీడలు అయినాసరే కామన్వెల్త్‌లో పాల్గొన్నా ప్రపంచ ఛాంపియన్‌షిప్ అయినాసరే కొన్నేళ్లుగా భారత్ విరివిగా పతకాలు తెస్తున్న ఏకైక క్రీడ షూటింగ్. అభినవ్ బింద్రా 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో ఈ గేమ్‌లో స్వర్ణం గెలిచి రికార్డు సాధించాడు. అప్పటినుంచి షూటింగ్‌లోభారత్ ఒక్కసారిగాపెరుగుతూ వచ్చింది. ఒకరివెంట ఒకరు ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. తాజాగా ఆసియా క్రీడల్లో భారత షూటర్ల ప్రదర్శన అలాగే ఉంది. ముఖ్యంగా టీనేజర్ల జోరు ఎక్కువ ఉంది. మన షూటర్లు చెలరేగి పోతున్నారు. ప్రపంచ రికార్డుస్థాయి పతకాలను సాధిస్తున్నారు. పోటీల ఆరోరోజునాటికి భారత్ సాధించి పతకాల్లో సగం పతకాలు షూటింగ్ లోనే వచ్చాయి. నెగ్గిన 18 పతకాల్లో ఆరు స్వర్ణం, ఏడు రజతం, ఎనిమిది కాంస్యం ఉన్నాయి.

ఇషాసింగ్, పాలక్, మనుబాకర్, రమితజిందాల్, రుద్రాంక్ష పటేల్, పాలక్ లాంటి షూటర్లు ఈపతకాలుసాధించినవారిలో ఉన్నారు. తెలంగాణ యువతి ఇషాసింగ్ ఈగేమ్‌లో చెలరగిపోతోంది. ఆమె ఏకంగా నాలుగు పతకాలుసాధించింది. 25 మీటర్ల పిస్టల్ టీమ్‌లో స్వర్ణం గెలిచిన ఆమెఒ ఇదే ఈవెంట్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించింది. తర్వాత పది మీటర్ల ఎయిర్‌పిస్టల్‌టీమ్ వ్యక్తిగత విభాగాల్లో రజతం గెలిచింది. గతంలోకూడాప్రపంచకప్‌లో అదరగొట్టేప్రదర్శనచేసింది. ఇక ఒలింపిక్స్ తన లక్ష్యం అని చెపుతోంది.

## స్క్వాష్‌లో పాక్‌పై భారత్ గెలుపు

### భారత్ ఖాతాలో మరో స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో భారత పతకాలజోరు కొనసాగుతోంది. పురుషుల స్క్వాష్ విభాగంలో చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. దీనితో స్క్వాష్‌లో తొలి స్వర్ణం గెలిచింది ఒకానొకదశలో భారత్ రజతానికే పరిమితం అవుతుందనిపించింది. కీలక రౌండ్‌లో భారత ప్లేయర్ అభయ్‌సింగ్ చివరివరకూ పోరాడి గెలిపించాడు. ఐదు గేమ్‌లలో భారత్ పాక్ చెరో రెండేసి విజయాలు సాధించడంతో చివరి రౌండ్ కీలకం అయింద.ఇ చివరిపోరాటంలో పాక్‌ప్లేయర్ నూర్‌జమాన్‌పై అభయ్ 12-10 పాయింట్లతో గెలిచాడు. దీనితో భారత్ 3-2 తేడాతో పాక్‌ను ఓడించి స్వర్ణం సాధించింది. భారత్ చివరిసారిగా స్క్వాష్‌లో 2014 ఆసియాక్రీడల్లో గెలిచింది. మొత్తంగా ఇవాళ టీమ్ ఇండియాకు ఇది రెండో బంగారుపతకం. టెన్నిస్‌లో రోహన్, రుతుజ జోడీమిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణం సాధించారు. ప్రస్తుతం భారత్ ఖాతాలో మొత్తం 36 పతకాలున్నాయి. ఇందులో పది స్వర్ణం, 13 రజతం, 13 కాంస్యపతకాలున్నాయి. దీనితోపతకాల పట్టికలో నాలుగోస్థానంలో కొనసాగుతోంది. భాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాలు మరింతగాపెరిగే అవకాశం ఉంది.

# పాక్‌క్రికెటర్ షాదాబ్ ఇంటవిషాదం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌క్రికెటర్ షాదాబ్‌ఖాన్ ఇంట్లో విషాదంచోటుచేసుకుంది. ఆయన మేనత్త కన్నుమూసింది. ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌వచ్చిన షాదాబ్ తన మేనత్త చనిపోయిందనే సమాచారం తెలిసిందని ఎక్స్ ఖాతాలో తెలిపాడు. ఆమె ఆత్మశాంతికోసం ప్రార్ధనలు చేయాలని అభిమానులను కోరాడు.

ఆమె ఎలా చనిపోయిందన్న వివరాలను షాదాబ్ వెల్లడించలేదు. మీ మేనత్త ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటున్నామనంటూ షాదాబ్ ట్వీట్‌పట్ల ఫ్యాన్స్ విరివిగా స్పందించారు. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌చేరుకుంది. ప్రస్తుతం పాక్ క్రికెటర్లు హైదరాబాద్‌లోనే ఉన్నారు.

నవంబరు 19వరకూ షాదాబ్ భారత్‌లోనే ఉండే అవకాశం ఉంది. కొద్దిగంటల్లోనే హైదరాబాద్‌లోనిర్వహించినన రపపంచకప్ ఈవెంట్‌లో సంజూశాంసన్‌తోకలిసి షాదాబ్‌ఖాన్ పాల్గొన్నాడు.

అలాగే న్యూజిలాండ్ జట్టుతో పాకిస్థాన్ జట్టు పోటీపడిన వార్మప్ మ్యాచ్‌లోకూడా షాదాబ్ పాల్గొన్నాడు. ఈమ్యాచ్‌లో షాదాబ్ ఖాన్ స్పిన్ ఆల్‌రౌండర్ బౌలింగ్‌కు రాలేదు.




## టెన్నిస్‌లో బోపన్న,రుతుజ జోడీకి స్వర్ణం

**హ్యాంగ్జౌ:** ఆసియాక్రీడల్లో టెన్నిస్ విభాగంలో భారత్ తొలి బంగారుపతకం సొంతంచేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్‌ఓ రోహన్ బోపన్న, రుతుజ భోసలే ఫైనల్‌లో తైపీకి చెందిన సంగ్ లియాంగ్ జోడీపై 2-6, 6-3,10-4 తేడాతో విజయం సాధించి గోల్డ్‌మెడల్‌చేజిక్కించుకుంది. మొత్తంగా భారత్ ఖాతాలోకి తొమ్మిదో స్వర్ణం వచ్చిచేరింది. అంతకుముందు షూటింగ్‌లో శరబ్‌జోత్‌సింగ్, దివ్య తడిగోల్‌జోడీ రజతపతకం సాధించింద.ఇ పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో భారత్‌కు పతకం వచ్చింది. ఇప్పటివరకూ షూటింగ్‌లో పతకాల సంఖ్య 19క4 చేరుకోగా అన్నిగేమ్స్ కలిపి మొత్తం టీమిండియా 35 పతకాలను సొంతంచేసుకుంది. ఇక పురుషుల బ్యాడ్మింటన్‌కూడా సెమీఫైనల్‌కు చేరింది. వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనాలు కూడా ఇప్పటికే పతకాలు ఖాంచేసారు. వాటిని స్వర్ణం వైపు నడిపించుకుంటున్నారు. టేబుల్‌టెన్నిస్‌లో మాత్రం భారత్‌కు నిరాశే ఎదురయింది. స్టార్ ప్లేయర్ మనికా భాత్రా సింగిల్స్‌లో ఓటమి పాలయింది. సాయంత్రం పురుషుల హాకీలో పాకిస్థాన్‌తో భారత్ తలపడుతోంది.

# వాణిజ్యం

# కస్టమర్లకు నచ్చిన బ్యాంకు కార్డులు జారీ

**ముంబై, సెప్టెంబరు 30:** అక్టోబరు 1 నుంచి బ్యాంకు కార్డుల ఎంపికలో వినియోగదారులు వారి ఇష్టం ప్రకారం పేమెంట్ నెట్‌వర్క్‌ను ఎంచుకోవచ్చు. డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డుల కోసం వీసా, మాస్టర్ కార్డు, రూపే వంటి నచ్చిన వారిని పేమెంట్ ఆప్షన్‌గా ఎంచుకునే సదుపాయాన్ని ఇచ్చారు. దీనికి సంబంధించిన నిబంధనల గురించి భారతీయ రిజర్వ్ బ్యాంకు గతంలో నోటిఫికేషన్ జారీ చేయగా, తాజాగా ఇది అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. ఇక మీదట వినియోగదారులకు ఇవ్వాల్సిన కార్డులను బ్యాంకులు నిర్ణయించవు. వినియోగదారులు వారు నచ్చిన కార్డులను ఎంపిక చేసుకోవచ్చు. ఇంతకుముందు బ్యాంకులు, కార్డులు జారీ చేసేటప్పుడు ఒకే విధమైన కార్డులను ఇవ్వడానికి కొన్ని ప్రత్యేక ఒప్పందాలను చేసుకున్నట్లు సమాచారం. కస్టమర్‌లకు నచ్చినటువంటి పేమెంట్ కార్డును ఎంచుకునే అవకాశం ఇవ్వాలని పలువురి నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దీంతో ఆర్‌బిఐ ఈ కొత్త రూల్స్‌ను తెచ్చింది. దీని ప్రకారం, బ్యాంకులు ఒకటి కంటే ఎక్కువ కార్డులను జారీ చేయాలి. అందులో నుంచి కస్టమర్లకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోవచ్చు. కార్డు నెట్‌వర్క్ పోర్టబిలిటీ ప్రకారం, బ్యాంకులు తమ వ్యాపార నమూనాలలో మార్పులు చేయాల్సి ఉంటుందనినిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పెద్ద బ్యాంకులు ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ నెట్‌వర్క్‌లలో కార్డులను జారీ చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే దారిలో మిగతా బ్యాంకులు కూడా పయనించనున్నాయి.




# ఇక చౌక ధరకే పచ్చి శనగపప్పు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం దగ్గర బియ్యం, గోధుమలే కాదు, ఇంకా చాలా రకాల ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు స్టాక్ ఉన్నాయి. కొన్నింటిని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తోంది. అయినా ఇంకా చాలా ఉంటున్నాయి. అందుకే కేంద్రం అలాంటి వాటిని ప్రజలకు కాస్త తక్కు ధరలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఆ క్రమంలో స్టాక్ బాగా ఎక్కువగా ఉన్న పచ్చి శనగపప్పును కేంద్రం సబ్సిడీకి ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ బాధ్యతను హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం (హెచ్‌ఎసిసి)కు అప్పగించింది. అక్టోబరు 1 నుంచి హాకా తక్కువ ధరకు పచ్చి శనగపప్పును అమ్మబోతోంది. భారత్‌దాల్ పేరుతో పచ్చిశనగపప్పు అమ్మకాలను హాకా చేపట్టనుంది. కేజీ రూ.60కి అమ్మనుంది. అదే 30 కేజీల బస్తా కొంటే 55కే ఇవ్వబోతోంది. ముందుగా తెలంగాణలో అమ్మనుంది. ముందుగా 20 శాతం సబ్సిడీపై అమ్మేందుకు హాకా రెడీ అయ్యింది. అక్టోబర్ 1న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ సేల్స్ ప్రారంభమవుతుంది. ప్రస్తుతం మార్కెట్లో కేజీ పచ్చి శనగపప్పు ధర రూ.90 దాకా ఉంది. ఈ హాకా తెలంగాణలో మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో సంచార వాహనాల ద్వారా పచ్చి శనగపప్పును అమ్మనుంది. తెలంగాణలో అమ్మేందుకు 200 ట్రాలీ ఆటోలను రెడీ చేసుకుంది. సామాన్య ప్రజలే కాదు, ట్రస్టులు, జైళ్లు, ధార్మిక సంస్థలు, పోలీసులకు కూడా తక్కువ ధరకు అమ్మనుంది. అలాగే ఎన్జీవోలు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, ఆస్పత్రులు, ఇ-కామర్స్ సైట్లు, షాపింగ్ మాల్స్, ప్రైమరీ కోపరేటివ్ సొసైటీలకు, సామూహిక కిచెన్‌లకు 30 కేజీల సంచులు అమ్మబోతోంది. ధర తగ్గుతుంది, కేజీకి రూ.30 దాకా సేవ్ అవుతుంది కాబట్టి దేశంలో ప్రజలు ఇప్పుడు పచ్చి శనగపప్పు వాడకాన్ని పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా శనగల పంటలు వేసే రైతులకు కూడా మేలు జరగనుంది.




# వేదాంత షేర్లకు డీమెర్జర్ ఎఫెక్ట్!

**ముంబై, సెప్టెంబరు 30:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా గ్రూప్ తన అల్యూమినియం, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, స్టీల్, ఫెర్రస్ మెటీరియల్స్, వేదాంత బేస్ మెటల్‌లను ఆరు వ్యాపారాలుగా విడదీసి మార్కెట్లో లిస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇలా డీమెర్జర్‌చేయడం ద్వారా సంస్థ వాల్యూయేషన్‌ను పెంచడం, వేగవంతమైన వృద్ధి, సామర్థ్యాన్ని మరింతపెంచేందుకు వీలవుతుందని చైర్మన్ అనిల్ అగర్వాల్ ఓ ప్రకటనలో చెప్పారు. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని కంపెనీ భావిస్తోంది. అయితే వేదాంత తన కంపెనీలను విడదీయడం వల్ల సెగ్మెంట్-ఆధారిత పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. కంపెనీలను విడదీసినప్పటికీ, దాని వాటి ప్రాథమిక అంశాలు అలాగే ఉంటాయని కూడా వారు తెలిపారు. ప్రాఫిట్‌మార్ట్‌సెక్యూరిటీస్ రీసెర్చ్ హెచ్ అవినాష్ గోరక్షకర్ మాట్లాడుతూ, స్వల్పకాలానికి, స్టాక్‌లో కొంత కదలిక ఉండవచ్చు, కానీ మధ్యస్థం నుంచి దీర్ఘకాలికంగా చూస్తే వేదాంత షేర్లపై ప్రభావం ఉండదని అన్నారు. మార్కెట్ ముగిసిన తర్వాత వేదాంత నుంచి ఈ ప్రకటన రావడం వల్ల దీని ప్రభావం శుక్రవారం నాటి మార్కెట్లో పెద్దగా కనిపించలేదు. అయితే మంగళవారం మాత్రం ఈ నిర్ణయం కంపెనీ షేర్లలో ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ వ్యాపార సంస్థ వేదాంత గ్రూపుకు ప్రముఖ అనంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ గట్టి షాక్ ఇచ్చింది. దాని మాతృ సంస్థ వేదాంత రిసోర్సెస్ సీనియర్ అన్ సెక్యూర్డ్ బాండ్స్‌పై రేటింగ్ డౌన్ గ్రేడ్ చేసింది. రానున్న రోజుల్లో రుణ పునర్నిర్మాణం విషయంలో హై రిస్క్ ఎదుర్కోనుండడమే ఇందుకు కారణమని తెలిపింది. దీంతో షేర్ వాల్యూ తీవ్రత ఒడుదుడుకులకు గురైంది. ప్రస్తుత కమొడిటీ ప్రైసెస్ దృష్ట్యా వేదాంత రిసోర్సెస్ ఆప రేటింగ్ సబ్సిడరీలు క్యాష్ ఫ్లోస్ జనరేట్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేసింది. వేదాంత రిసోర్సెస్ అన్ సెక్యూర్డ్‌బాండ్స్ రేటింగ్‌ను మూడీస్ సిఎఎ3 నుంచి సిఎఎ2కు డౌన్ గ్రేడ్ చేసింది. వ్యవస్థాపకులు అనిల్ అగర్వాల్ కంపెనీ కార్పొరేట్ ఫ్యామిలీ రేటింగ్ కూడా సిఎఎ2 నుంచి సిఎఎ1కెజి తగ్గిస్తూ, నెగిటివ్ అవుట్ లుక్ కలిగి ఉన్నట్లు పేర్కొంది. దీంతో నిఫ్టీ100ఇండెక్స్‌లో వేదాంత టాప్ లూజర్‌గా మిగిలింది. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్లలోనూ వేదాంత స్టాక్ భారీ క్షీణత నమోదు చేసింది. తద్వారా ఫిబ్రవరి తర్వాత ఈ స్థాయిలో వరుసగా ఇన్ని రోజుల పాటు నష్టాలు మూటగట్టుకోవడం ఇదే తొలిసారి.





# ధరలు పెంచిన 'హీరో'

**ముంబై, సెప్టెంబరు 30:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటో కార్ప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ఎక్స్-షోరూం ధరల్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలు అక్టోబరు 30 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే ఎంత శాతం మేర పెరుగుతుందనే అంశంపై పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వెహికల్స్‌ను మార్కెట్లో ఉన్న డిమాండ్, మోడల్స్ ఆధారం గా ఒక శాతం పెరిగే అవకాశం ఉందని సమా చారం. పెరిగిపోతున్న ధరలు, కాంపిటీషన్, ద్రవ్యోల్బణం కారణంగా వాహనాల ధరల్ని పెరుగుదలకు కారణ మని హీరోమోటోకార్ప్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ తెలిపింది. ఇంతకుముందు కొత్తగా ప్రారంభించిన ఫ్లాగ్‌షిప్ కరిజ్మా ఎక్స్‌ఎంఆర్ ప్రమోషనల్ ఆఫర్ ముగిసిందున అక్టోబర్ 1 నుంచి ఎక్స్ షోరూం ధరను రూ.7వేలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హీరో కరిజ్మా ఎక్స్ ఎంఆర్ ప్రస్తుత బుకింగ్ విండక్ష రూ.1,72,900 ప్రారంభ ధరతో అందుబాటులో ఉంది. ఇది సెప్టెంబరు 30తో ముగియనుంది. ఇకపై పెంచిన ధరలతో సేల్స్ నిర్వహిస్తామని హీరో కంపెనీ ప్రతినిధులు తెలిపారు.




# ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% జిఎస్‌టి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** క్యాసినోలు, బెట్టింగ్, గుర్రపు పందాలు, ఆన్‌లైన్ గేమింగ్‌పై 28శాతం పన్ను విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ గతంలో నిర్ణయించిన విషయం విదితమే. దీని అమలు తేదీని అక్టోబర్ 1గా పేర్కొంది. దీనికి సంబంధించి గేమింగ్ కంపెనీలకు నోటీసులు కూడా పంపారు. ఇకమీదట జిఎస్‌టి చట్టానికి అనుగుణంగా ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఇండియాలో రిజిస్ట్రేషన్ తీసుకోవడం, అలాగే 28శాతం పన్ను చెల్లించడం తప్పనిసరి. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందెం, క్యాసినోలపై 28శాతం జిఎస్‌టి విధిస్తున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ జులైలో ప్రకటించింది. కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేసేందుకు కేంద్ర జిఎస్‌టి, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి చట్టాలకు సవరణలను పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. ఈ నిబంధనలను అమలు చేయడానికి అక్టోబరు 1 అపాయింటెడ్ డేట్ అని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఇది అమల్లోకి వచ్చిన 6 నెలల తర్వాత ఫలితాలు ఎలా ఉన్నాయో సమీక్ష చేయనున్నారు. ఇంతకు ముందు ఆన్‌లైన్ గేమింగ్‌పై 18శాతం జిఎస్‌టి ఉండగా, ఇక అది 28శాతానికి చేరింది. భారత్‌లో ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల ఎక్కువ ఆదరణ ఉంది. 2025 నాటికి పరిశ్రమ రూ.41 వేల కోట్లకు చేరుకుంటుందని అంచనా.




# టిసిఎస్ ఉద్యోగులకు షాక్

**ముంబై, సెప్టెంబరు 30:** ఉద్యోగులకు ప్రముఖ దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) భారీ షాక్ ఇచ్చింది. అక్టోబర్ 1, 2023 నుంచి హైబ్రిడ్ వర్క్‌కు స్వస్తి చెబుతున్నట్లు ఆ సంస్థ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్స్ పంపినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. హైబ్రిడ్ వర్క్‌కు గుడ్‌బై చెప్పిన టిసిఎస్ కార్యాలయాలకు వచ్చి పనిచేయాలని కోరింది. ఈ పరిణామంతో దేశీయంగా ఐటి విభాగంలో పనిచేస్తున్న మొత్తం 50 లక్షల మంది వర్క్‌ఫోర్స్ ఆఫీస్ నుంచి వర్క్ చేయాల్సి ఉంటుందని తెలిసింది. అయితే ఈ హైబ్రిడ్ వర్క్‌కు పూర్తి స్థాయిలో ముగింపు పలికే వరకు ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఈ సౌకర్యం కల్పిస్తుంటే పలు విభాగాల్లో మేనేజర్లుగా పనిచేస్తున్న పై స్థాయి సిబ్బంది మాత్రం వారానికి 5 సార్లు ఆఫీస్‌కు రావాల్సిందేనని టిసిఎస్ చెప్పినట్లు వెలుగులోకి వచ్చిన పలు నివేదికలు చెబుతున్నాయి. కంపెనీ ఫ్లెక్సిబిలిటీ/హైబ్రిడ్ పాలసీలను అలాగే కొనసాగించి అవసరమైన చోట మినహాయింపులు ఇస్తుంది. చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఉద్యోగులకు ఇంటర్నల్ మెయిల్ పంపగా, ఆ మెయిల్స్ ఏముందనే అంశంపై స్పష్టత వచ్చింది. యాజమాన్యం ఉద్యోగులకు పెట్టిన మెయిల్స్ అన్నీ విభాగాల ఉద్యోగులు తప్పని సరిగా ఆఫీస్‌కు రావాల్సి ఉంటుంది. సెప్టెంబరు 1 నుంచి ఈ కొత్త నిబంధనల్ని అమలు చేస్తున్నాం' అని పేర్కొన్నారు. అదే టిసిఎస్ సెప్టెంబరు 2022 నుంచి ఉద్యోగులు వారానికి మూడురోజులు కార్యాలయంలో పని చేయాల్సి ఉంటుంది. కాదు కూడదు అంటే సదరు సిబ్బందిపై తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయని టిసిఎస్ హెచ్చరించింది. కాగా హైబ్రిడ్ వర్క్ ముగింపుపై పలు మీడియా సంస్థలు టాటాను సంప్రదించాయి. కానీ ఎలాంటి స్పందన రాలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.